సప్తగిరి రియల్ ఎస్టేట్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 192 | వెల : 4 | ఆదివారం 29 జూన్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12






## 2029లో నియోజకవర్గాల

# పునర్విభజన

● జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పిజెఆర్‌దే ● పిజెఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది ● కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం ● పిజెఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్28:** 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా మిగతావి 2లో



# శుభాంశు శుక్లాతో ప్రధాని మోడీ సంభాషణ

☛రోదసీ యాత్ర నవశకానికి నాంది అని వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 28:** శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణాన్ని.. భారత మానవ సహిత యాత్ర 'గగన్‌యాన్'కు తొలి అడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. శుక్లా చరిత్రాత్మక యాత్ర కేవలం రోదసికే పరిమితం కాలేదని, వికసిత్ భారత్ వైపు మిగతావి 2లో

# మహా టీవీకి బిఆర్ఎస్ లీగల్ నోటీసులు



**హైదరాబాద్,జూన్28:** ఫోన్ టాపింగ్ అంశంలో భారత రాష్ట్ర సమితి అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై దురుద్దేశపూర్వకంగా ఫేక్ వార్తలు ప్రసారం చేసిన మహా టీవీకి బిఆర్ఎస్ లీగల్ మిగతావి 2లో

# నేడు పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభం

● అమిత్ షా చేతలు మీదుగా బోర్డుకు శ్రీకారం
● ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే
● నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్



**నిజామాబాద్,జూన్28:** పసుపు బోర్డు సాధించడం, ఇక్కడే బోర్టు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోను న్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మిగతావి 2లో




# బహుముఖ్ బనారస్ ఓ మంచి పుస్తకం

- ఆవిష్కరించి అభినందించిన వెంకయ్యనాయుడు

**/హైదరాబాద్,జూన్28:** పోలీసు అధికారిగా ఉండి మంచి పుస్తకం రాయడం గొప్ప విషయం అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. కిల్లాడ సత్యనారాయణ రచించిన పుస్తకం 'బహుముఖ బనారస్' ను వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయోధ్య ఆలయ జ్ఞాపికను సత్యనారాయణ మిగతావి 2లో

# జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయరు..?

● నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
● 4న నిరుద్యోగుల చలో సచివాలయానికి బిఆర్ఎస్ మద్దతు
● పోస్టర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ నేత హరీష్ రావు



**హైదరాబాద్,జూన్28:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడంతో నిరుద్యో గులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాల యం సమ్మెకు నిరుద్యోగులు పిలుపునిచ్చారని తెలిపారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. హలో నిరుద్యోగి, ఛలో సెక్రటేరి యట్ సమ్మె పోస్టర్‌ని హరీష్‌రావు మిగతావి 2లో



# మహా న్యూస్‌పై దాడి హేయమైన చర్య

- దాడి ఘటనను తీవ్రంగా ఖండించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,జూన్28:** తెలుగు న్యూస్ టీవీ ఛానల్ 'మహాన్యూస్' హైదరాబాద్ ప్రధాన కార్యాలయంపై దుండగులు శనివారం దాడి చేశారు. కర్రలు, రాళ్లతో ఆఫీస్ మీద దాడి చేసి బిల్డింగ్ అద్దాలు, కార్ల అద్దాలు పగుల గొట్టారు. కర్రలతో ఆఫీస్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనపై సర్వత్రా విమర్శలు మిగతావి 2లో

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

● ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు
● జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్



**గద్వాల,జూన్28:** పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనా లను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... మిగతావి 2లో

# పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి

☛ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్
☛నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు



**హైదరాబాద్,జూన్28:** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహా రావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు.పీవీ నరసింహా రావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహు భాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపిం చడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి మిగతావి 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 2029లో నియోజకవర్గాల పునర్విభజన

(మొదటి పేజీ తరువాయి)

పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరిచారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు ఢిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతాలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# శుభాంశు శుక్లాతో ప్రధాని మోడీ సంభాషణ

(మొదటి పేజీ తరువాయి)

సాగుతున్న ప్రయాణానికి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో ప్రధాని మోదీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా 'భారత్ మాతా కీ జై' నినాదాలతో 'ఐఎస్ఎస్' మార్మోగింది. 'మిషన్‌లో భాగంగా మీరు ప్రస్తుతం భారత్‌కు చాలా దూరంగా ఉన్నప్పటికీ.. దేశవాసుల హృదయానికి దగ్గరగా ఉన్నారు. మీ రోదసి ప్రయాణం నవ శకానికి నాంది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే విద్యార్థుల సంకల్పాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుంది' అని శుభాంశును ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే శుభాంశు స్పందిస్తూ.. ఇదంతా తానొక్కడి ఘనత కాదని, యావత్ దేశం సమష్టి విజయమని చెప్పారు. 'భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉంది. ఇక్కడినుంచి మొదటిసారి మన దేశాన్ని చూసినప్పుడు.. అది మ్యాప్‌లో కంటే చాలా పెద్దదిగా, గొప్పగా కనిపించింది. ఈ భూమి అంతా మన నివాసంగా, మనమంతా దాని సభ్యులుగా అనిపిస్తోంది. సరిహద్దులు, విభజన రేఖలు లేని ఏకత్వ భావన కలుగుతోంది' అని అన్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్ ద్వారా భారత్‌కు చెందిన శుభాంశు శుక్లా సహా పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ -విస్నీవ్‌స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లు అంతరిక్షంలోకి వెళ్లారు. భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి బయలుదేరిన వీరి వ్యోమనౌక.. గురువారం సాయంత్రం 'ఐఎస్ఎస్'కు చేరుకుంది. డాకింగ్ అనంతరం వీరంతా అందులోకి ప్రవేశించారు. ఈ మిషన్‌లో భాగంగా 14 రోజులపాటు అక్కడే గడపనున్నారు.

# మహా టీవీకి బిఆర్ఎస్ లీగల్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

నోటీసులు జారీ చేసింది. బిఆర్ఎస్ నాయకత్వంతో పాటు కెటిఆర్‌పై జర్నలిజం ముసుగులో మహాటీవీ మేనేజ్‌మెంట్ వ్యక్తిగతంగా విషం చిమ్ముతుండడంతో పార్టీ ఈ నోటీసులు ఇచ్చింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొన్ని రోజుల నుంచి తప్పుడు థంబ్ నేయిల్స్‌తో మహాటీవీ వార్తలు ప్రసారం చేస్తున్నదని, ఈ విషయంలో పలుమార్లు పార్టీ విజ్ఞప్తులు చేసినా కూడా మహా టీవీ ఎడిటోరియల్ విధానంలో మార్పు రాలేదని పార్టీ తెలిపింది.బిఆర్ఎస్ పార్టీకి, నాయకులకు చెడ్డపేరు తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా రూపొందించిన అసత్య కథనాలను ప్రసారం చేయడాన్ని మహాటీవీ ఆపలేదని, ఫేక్‌న్యూస్‌లు, అసత్య ఆరోపణలను తమ యూట్యూబ్ ఛానెల్‌తో విస్తృతంగా ప్రచారం చేయడాన్ని కొనసాగించిందని పేర్కొంది.తన యూట్యూబ్ ఛానెల్‌లో తప్పుడు థంబ్‌నెయిల్స్ పెట్టి బిఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత దూషణలు, అవమానకరమైన కథనాలను మహా టీవీ ప్రసారం చేసిందని తెలిపింది. బిఆర్ఎస్ నాయకులపై గతంలో అభ్యంతరమైన వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేతలు, చట్టవ్యతిరేక ప్రసారాలు చేసిన యూట్యూబ్ ఛానెల్స్‌కు పార్టీ నోటీసులు ఇవ్వగా, కొన్నింటిలో కోర్టులు గట్టి హెచ్చరికలు జారీ చేశాయి. మంత్రి కొండా సురేఖ వ్యవహారంలో బిఆర్ఎస్ వేసిన పరువు నష్టం దావా (రూ.100 కోట్లు)తో పాటు క్రిమినల్ డెఫమేషన్ కేసును విచారించిన కోర్టు ఆమెను మందలించిన విషయం తెలిసిందే. అంతేకాక ఎన్నికల సంఘం కూడా ఆమెకు హెచ్చరికలు జారీ చేసింది. తాజాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభుత్వంలోని కొందరు నాయకులతో చేతులు కలిపిన మహాటీవీ, బిఆర్ఎస్ పార్టీ పైన, నేతల పైన అడ్డగోలుగా దుష్ప్రచారం చేయడం పట్ల స్పందిస్తూ శనివారం లీగల్ నోటీసులు పంపినట్లు పార్టీ తెలిపింది. ఇప్పటికైనా మహాటీవీ తమ విధానాన్ని మార్చుకోకపోతే, కొండా సురేఖ కేసులో లాగే, పరువు నష్టం దావా, క్రిమినల్ డెఫమేషన్ చర్యలు తీసుకోవడాన్ని పార్టీ తప్పనిసరిగా భావిస్తోంది. వార్తా సంస్థగా మహా టీవీ బాధ్యతగా వ్యవహరించాలని, జర్నలిజాన్ని వ్యక్తిగత ఎజెండాలకు వేదికగా కాక, సమాజ ప్రయోజనాల కోసం వాడాలని భారత రాష్ట్ర సమితి విజ్ఞప్తి చేసింది.

# నేడు పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించు కున్నామని అన్నారు. 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

# జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయరు..?

(మొదటి పేజీ తరువాయి)

శనివారం తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు. అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకి సీపీఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారని పేర్కొన్నారు హరీష్‌రావు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా మాజీ సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని హరీష్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం లేదని.. నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. ఇది దగా క్యాలెండర్ అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 వేల ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ మనమరాలుగా మాట ఇస్తున్నానని ప్రియాంకాగాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారని హరీష్‌రావు గుర్తుచేశారు. యూత్ డిక్లరేషన్‌లో చెప్పిన ఐదు అంశాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. స్కూటీ అంటే తనకు ఇష్టమని చెప్పిన ప్రియాంకాగాంధీ, మహిళ స్టూడెంట్స్‌కి ఇస్తామన్న స్కూటీ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీ చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న నిరుద్యోగ భృతి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు హామీలు ఇచ్చిన ప్రియాంకాగాంధీ, అధికారం లోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు యూత్ డిక్లరేషన్ అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డిపైన ప్రియాంకాగాంధీ ఎందుకు మొట్టికాయలు వేయడం లేదని హరీష్‌రావు నిలదీశారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి, యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకునూరి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి కూడా ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుందని స్పష్టం చేశారు. నిరుద్యోగులు వారి సమస్యలపై పోరాడాలని.. వారి న్యాయబద్ధమైన పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని మాటిచ్చారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల సాధనకు భారాస అండగా ఉంటుందని తెలిపారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. భారాస పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎన్నో ఆశలు పెట్టుకుందని.. కానీ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని దుయ్యబట్టారు. 'దగా క్యాలెండర్‌తో నిరుద్యోగ యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దని యువత ధర్నాలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు.. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేవరకు కాంగ్రెస్ వెంట పడతాం. కమిషన్లు రావని రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడం లేదా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానం గా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు.

# బహుముఖ్ బనారస్ ఓ మంచి పుస్తకం

(మొదటి పేజీ తరువాయి)

ఆయనకు అందించారు. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ..ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను సృశించిందని అన్నారు. మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది అని చెప్పారు. యువతలో మార్పు రావాలని, సామాజిక, సాంస్కృతిక పునర్ వైభవం సాధించాలని సూచించారు. హిందూ అనేది జీవన విధానం అని సంపద, జనాభా, విజ్ఞానం ఉన్న దేశం మనది అని పేర్కొన్నారు. ఇలాంటి పుస్తకాలు వికసిత భారత్ కు తోడ్పడతాయని ఆశిస్తున్నానని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు.ఒక మంచి పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు చాలా ఆనందంగా ఉందని నాయుడు అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ట్రాఫిక్ అండ్ రోడ్ సేఫ్టీ డీజీ కిల్లాడ సత్యనారాయణ రాసిన 'బహుముఖ బనారస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్పల్లలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను స్పృశించిందని చెప్పారు. కాశీ గురించి చెప్పకుండా భారత సంస్కృతి గురించి మాట్లాడలేమని తెలిపారు. పోలీసు అధికారిగా ఉండి కూడా ఇంత మంచి పుస్తకం రాయడం గొప్ప విషయమని కొనియాడారు. 'మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది. అందుకే దేశంలో నదులన్నీ స్త్రీల పేర్లే. ఈ నేల గొప్పదనం తెలిపే విధంగా నూతన విద్యావిధానం ఉండాలి. ఒక్కో నగరానికి ఒక్కో చరిత్ర ఉంది. అవన్నీ పుస్తకాలుగా రావాల్సిన ఆవశ్యకత ఉంది' అని వెంకయ్యనాయుడు అన్నారు.

# పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి

(మొదటి పేజీ తరువాయి)

సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# మహా న్యూస్‌పై దాడి హేయమైన చర్య

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. మీడియాపై దాడి హేయమైన చర్య అని అన్నారు. మీడియాపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమర్థనీయం కాదని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. మహాన్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ (ఓజీరౌబర ఐబీపజీస ఉనీబీట) అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. పత్రికా విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరమని చెప్పారు. మీడియా ప్రసారాలు, కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని తెలియజేసేందుకు చట్టపరమైన మార్గాలు ఉన్నాయని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం సహించరానిదని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వాస్తవాలను ప్రజలకి వివరిస్తున్న మహాన్యూస్‌పై దాడి చేయడం అప్రజాస్వామికమని అన్నారు. మహాన్యూస్ ఛానల్‌పై జరిగిన ఈ దాడిని ప్రజాస్వామ్యవాద వాదులు అందరూ ఖండించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తులపై ప్రభుత్వం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఆపరేటర్


**సూర్యాపేట,జూన్28:** హుజూర్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో ఎసిబి అధికారులు శనివారం దాడులు చేశారు. ఈ దాడుల్లో భూ భారతి ఆపరేటర్ ఒక రైతు నుంచి రూ.12 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన తోట రాంబాబు అనే రైతుకు 12

# జులై 1న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక



**హైదరాబాద్ :** బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికకు ముహూర్తం కుదిరింది. ఇక కొత్త అధ్యక్షుడు కొలువుదీరనున్నాడు. ఈ క్రమంలో జులై 1న తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఈ నెల 29న ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కానుంది. అధ్యక్ష పదవి కోసం 30న నామినే షన్లు స్వీకరించనున్నారు. ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అంతకుముందు బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారు. ఇప్పుడు కొత్తగా అధ్యక్షపదవిఎవర్నివరిస్తుందోవేచి చూడాల్సిందే.

# పూరీ జగన్నాథుడి రథయాత్రలో 600 మందికి అస్వస్థత



**ఒడిశాలోని** పూరీ జగన్నాథుడి రథయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. జై జగన్నాథుడి నినాదాలతో పూరీ నగర వీధులు మార్మోగాయి. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ రథయాత్రలో అధిక వేడి, రద్దీ కారణంగా పలువురు భక్తులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 600 మందికిపైగా భక్తులు అస్వస్థతో ఆసుపత్రిలో చేరారు.'శుక్రవారం జరిగిన రథయాత్ర సందర్భంగా దాదాపు 625 మంది భక్తులు అస్వస్థతకు గురయ్యారు. ఎండ, ఉక్కపోత, రద్దీ కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వారిని ఆసుపత్రుల్లో చేర్పించాల్సి వచ్చింది. రథాలను లాగేందుకు పోటీపడి పలువురు స్వల్పంగా గాయపడ్డారు' అని అధికారులు తెలిపారు. ప్రాథమిక చికిత్స అనంతరం పలువురు డిశ్చార్జ్ అయినట్లు చెప్పారు. అయితే, అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. మరోవైపు రథయాత్రకు ఒడిశా గవర్నర్ హరిబాబు కంభంపాటి, ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ విచ్చేసి జగన్నాథునితో పాటు దేవీ సుభద్ర, బలభద్రుని రథం లాగారు.

# రాష్ట్రంలో ఐదు కొత్త పీజీ మెడికల్ కాలేజీలు



**హైదరాబాద్, జూన్ 28**

రాష్ట్రంలో ఐదు కొత్త పీజీ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. ఈ ఏడాది నుంచి జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) యూజీ లేకుండా నేరుగా పీజీ మెడికల్ కాలేజీలో ఏర్పాటుకు పచ్చ జెండా ఊపింది. ఈ క్రమంలో రాష్ట్రంలో కింగ్ కోఠి, మిర్యాలగూడ, భద్రాచలం, బాన్సువాడ, పెద్దపల్లిలో ప్రభుత్వ పీజీ మెడికల్ కాలేజీలో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాంతాల్లో 200 పడకలతో ఉన్న దవఖానాలను పీజీ కోర్సుల కోసం బోధన సుపత్రులుగా మార్చనున్నారు. ఎంబిబిఎస్ తర్వాత పిజి చదివితేనే ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాల్లో డిమాండ్ ఉండడంతో యూజీ తర్వాత పీజీ చేసేందుకు వైద్య విద్యార్థులు మొగ్గ చూపుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో 1:4 నిష్పత్తిలో పీజీ వైద్య విద్య సీట్ల కొరత నెలకొంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్ల సంఖ్యను పెంచాలని వైద్య విద్యార్థులు గత కొన్ని రోజులుగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య శాఖ మంత్రి ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన ఎన్ఎంసీ చైర్మన్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లారు. పీజీ సీట్ల పెంపుతో మారు మూల ప్రాంతాల్లో సైతం మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.

## ఆలయాలను అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి : కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



**చర్లపల్లి, జూన్ 28 :** చర్లపల్లి డివిజన్‌లో ఆలయాలను అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు జీహెచ్ఎంసీ స్టాడింగ్ కమిటి సభ్యురాలు, డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు.డివిజన్ పరిధిలోని ఆలయాలను అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించాలని, డివిజన్‌లో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిధులు కేటాయించాలని కోరుతూ సంబంధిత మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మట్లాడుతూ..డివిజన్ పరిధిలోని కుషాయిగూడ వెంకటేశ్వరస్వామి ఆలయం, చర్లపల్లిలో రామాలయం, మహంకాళి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా వెంకటేశ్వరస్వామి ఆలయం ముందు ఉన్న అర ఎకరం స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట : మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్, జూన్ 28 :** ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయానికి, రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని, అందులో భాగంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో రూ.2లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 362కోట్ల రూపాయల రుణమాఫీ అందించినట్లు చెప్పారు.ఇవాళ నియోజకవర్గ కేంద్రమైన మక్తల్పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద మంత్రి రైతులకు ఉచిత కంది విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని రైతులకు అందజేసే ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తల పరిశోధనలో ఉత్పత్తి చేయబడ్డ విత్తనాలను రైతులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. రైతులు పంటలు పండించి ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రతి రైతు విత్తనాలను ఉత్పత్తి చేసే స్థాయికి ఎదగాలన్నారు. రానున్న రోజుల్లో రైతు సంక్షేమానికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. వ్యవసాయ అధికారుల శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటిస్తూ వ్యవసాయంలో మార్పులకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా మంత్రి డా.వాకిటి శ్రీహరి రైతులకు సూచించారు.రైతుబంధు కూడా తొమ్మిది రోజుల్లో 9000కోట్ల రూపాయలు రైతు బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు మంత్రి తెలిపారు. రైతులంతా ఆర్థికంగా బలపడాలన్నదే రైతుబిడ్డగా తన లక్ష్యమన్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికల్లో ప్రతివారం రైతులకు సలహాలు, సూచనలు చేస్తారని, కార్తుల ప్రకారంగా ఎప్పుడు విత్తనాలు కావాలో ఆ విధంగా అందించే ప్రయత్నం చేయాలని మంత్రి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ నగేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి, ఏఈఓలు విజయ్, వీణ, యోగేశ్వరరెడ్డి, చందన, వైష్ణవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ కుమార్ గుప్తా, బోయ రవికుమార్, కావలి ఆంజనేయులు, బోయ వెంకటేష్,చెన్నయ్య గౌడ్, గోవర్ధన్, హేమ సుందర్, పాల్గొన్నారు.

# న్యూస్ యాంకర్ స్వేచ్ఛ బలవన్మరణం - సంతాపం తెలిపిన కెసిఆర్



**హైదరాబాద్ :** ప్రముఖ తెలుగు న్యూస్ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్ (40) ఆత్మహత్య చేసుకున్నారు. శుక్రవారం రాత్రి చిక్కడపల్లిలోని తన నివాసంలో ఆమె బలవన్మరణానికి పాల్పడింది. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ ( వెల్లడించిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌లోని తన ఇంట్లో శుక్రవారం రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో ఆమె బలవన్మరణానికి పాల్పడ్డారు. ఫ్యానుకు లుంగీతో ఉరేసుకుని ఆమె ప్రాణాలు విడిచినట్లు పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారుఐదేళ్ల క్రితం భర్త నుంచి విడాకులు తీసుకున్న స్వేచ్ఛ, తన కుమార్తె లు, పూర్ణచంద్రరావు తో కలిసి ఉంటున్నారు. అయితే, ఆ స్నేహితుడితో ఏర్పడిన వ్యక్తిగత విభేదాల కారణంగానే ఆమె ఈ తీవ్ర నిర్ణయం తీసుకుని ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఆమె మృతికి కచ్చితమైన కారణాలపై ఆరా తీస్తున్నారు.మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. స్వేచ్ఛ తల్లి శ్రీదేవి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్వేచ్ఛ తల్లిదండ్రులు రాంనగర్‌లో నివసిస్తున్నారు. ఆమె తండ్రి శంకర్, ఉమ్మడి ఏపీలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. తల్లి శ్రీదేవి చైతన్య మహిళా సంఘంలో చేస్తున్నారు. ఇటీవలే జరిగిన జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో స్వేచ్ఛ ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) సభ్యురాలిగా ఎన్నికయ్యారు. యాంకర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న స్వేచ్ఛ ఆకస్మిక మరణం పట్ల తోటి జర్నలిస్టులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.స్వేచ్ఛ మరణం విషాదకరం %-% కెసిఆర్‌తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు స్వేచ్ఛ వొటార్కర్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ (సంతాపం ప్రకటించారు. సామాజిక స్పృహ వున్న కవయిత్రిగా, జర్నలిస్టుగా ఎదుగుతున్న స్వేచ్ఛ మరణం విషాదకరమన్నారు. ఆమె ఆకస్మిక మరణం పట్ల కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో స్వేచ్ఛ తల్లిదండ్రులు సహచర శంకర్, శ్రీదేవిలు చురుకుగా పాల్గొన్నారని, బిడ్డను కోల్పోయి శోకతప్త హృదయులైన వారికి కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.స్వేచ్ఛ ప్రతిభ కలిగిన మహిళా మేధావి - కెటిఆర్‌సీనియర్ మహిళా జర్నలిస్ట్, టీవీ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్ అకాల మరణంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. స్వేచ్ఛ ధైర్యంగా ప్రశ్నించే జర్నలిస్ట్, నిబద్ధత గల రచయిత్రి, తెలంగాణ పట్ల అపారమైన ప్రేమ కలిగి తెలంగాణ వాది అని, ఆమె అకాల మరణం విని తీవ్ర ఆవేదనకు లోనయ్యాను అని, మాటలు రావడం లేదన్నారు కేటీఆర్. తెలంగాణ ఒక ప్రతిభ కలిగిన మహిళా మేధావిని కోల్పోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా ఆమె కుమార్తెకు, తల్లికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఇంతటి బరువైన విషాదకర సమయంలో వారి కుటుంబం స్థైర్యాన్ని పొందాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపిన కేటీఆర్, స్వేచ్ఛ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.హరీశ్ రావు సంతాపం ..జర్నలిస్టు, తెలంగాణ వాది స్వేచ్ఛ అకాల మరణం ఎంతో బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. భవిష్యత్తులో ఎంతో ఉన్నతిని సాధించగల మంచి జర్నలిస్టుగా ఎదుగుతున్న ఆమె జీవితం ఇంత అర్థాంతరంగా ముగిసిపోవడం విషాదకరం అని పేర్కొన్నారు. ఈ బాధను తట్టుకునే ధైర్యాన్ని ఆమె కుటుంబానికి దేవుడు ప్రసాదించాలని, స్వేచ్ఛ ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు.స్వేచ్ఛ మరణం కలచి వేసింది %-% కవితతెలంగాణ ఉద్యమ జర్నలిస్ట్, ప్రముఖ న్యూస్ ప్రెజెంటర్ స్వేచ్ఛ అకాల మరణం కలచి వేసిందన్నారు ఎమ్మెల్సీ కవిత . ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న స్వేచ్ఛ ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకోవడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని వేడుకుంటున్న. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..

# వంద రోజుల్లో వంద శాతం అక్షరాస్యత..

## ఒకేసారి అక్షరాస్యులుగా మారిన 3462 మంది నిరక్షరాస్యులు



**మంచిర్యాల** జిల్లాలోని ఏజన్సీ ప్రాంతమైన కాసిపేట మండలంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రవేశ పెట్టిన వంద రోజుల్లో వంద శాతం అక్షరాస్యత కార్యక్రమం సక్సెస్ అయ్యింది. శనివారం ఒక్క రోజే కాసిపేట మండలంలో 3462 మంది నిరక్షరాస్యులకు పరీక్ష నిర్వహించి, మూల్యాంకనం చేయగా నిరక్షరాస్యులైన వారంతా అక్షరాస్యులుగా మారారు.కాసిపేట మండలంలోని గ్రామ పంచాయతీల వారీగా అక్షరాస్యత కేంద్రాలను ఏర్పాటు చేసిన వంద రోజుల్లో వంద శాతం అక్షరాస్యత కార్యక్రమాన్ని చేపట్టడంతోపాటు కుట్టు శిక్షణ శిబిరాలు కూడా ఏర్పాటు చేశారు. రాత్రి బడుల్లో చదువు నేర్చుకున్న వయోజనులకు శనివారం ఒకేసారి ముత్యంపల్లి, ధర్మారావుపేట రైతు వేదికలతోపాటు గ్రామ పంచాయతీలవారీగా ఒకేసారి పరీక్షలకు ఏర్పాటు చేశారు.మొత్తానికే చదువు రాని వారికి చదువు నేర్పించి..వయస్సుతో తేడా లేకుండా వృద్ధుల నుంచి వయోజనులు అంతా ఉత్సాహంగా పరీక్షకు హాజరై తమ ప్రతిభ చూపారు. మొత్తానికే చదువు రాని వారికి చదువు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దారు. ఈ మేరకు ముందుగా అధికారులు ప్రశ్నా పత్రాలను విడుదల చేసి వయోజనులకు పరీక్ష నిర్వహించారు. చదువుతోనే జ్ఞానం పెరుగుతుందని, దీని ద్వారా ఏదైనా సాధించే అవకాశాలు ఉంటాయని అధికారులు అవగాహన కల్పించారు. దూర గ్రామాల వయోజనులకు ప్రత్యేక వాహనాలు కూడా ఏర్పాటు చేసి కేంద్రాలకు వచ్చే విధంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ చాతరాజుల దుర్గా ప్రసాద్, తహసీల్దార్ భోజన్న, ఆత్మ చైర్మన్ రౌత్ సత్తయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏవో చల్ల ప్రభాకర్, ఎంపీవో శేఖ్ సఫ్దర్ అలీ, డీఆర్పీ బండ శాంకరి, కొండ జనార్ధన్, అశోక్ రావు, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీ నారాయణ, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి, ప్రధాన కార్యదర్శి మైదం రమేశ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోలేటి స్వామి, మేరుగు శ్రీనివాస్, ఇంగు నారాయణ, ఆయా పంచాయతీల కార్యదర్శులు, పలు శాఖల అధికారులు, వయోజన విద్యా వాలంటీర్లు, వయోజనులు భారీగా పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : కాపు కృష్ణ



**రామవరం, జూన్ 28 :** జులై 9న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో ఏర్పాటు చేసిన కార్మిక యూనియన్ల జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సమ్మెతో కనువిప్పు కలగాలన్నారు. 44 కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.కా ర్పొరేట్ మార్చే కుట్రను అంతా ఖండించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసువచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులు సెంట్రల్ కమిటీ మెంబర్ ఈశ్వర్, ఫిట్ సెక్రెటరీ పిచ్చయ్య, జి.ఎస్ శ్రీనివాస్, ఆంజనేయులు, బ్రాంచ్ సెక్రటరీలు, చంద్రశేఖర్, తిరుపతి, అశోక్, పి పి రాజు, సాగర్, ఖాజా భక్ష, పూర్ణ, పాల్గొన్నారు.

# నర్సాపూర్ పట్టణంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం



**నర్సాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులతో నర్సాపూర్ పట్టణంలోని మెదక్ మార్గంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాదాయ భూములలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ సోలార్ ప్లాంట్ స్థాపనకై స్థల పరిశీలన చేయడానికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ హైదరాబాద్ కార్యాలయం నుండి చీఫ్ ఆడిటింగ్ ఆఫీసర్ కృష్ణారావు బృందం వచ్చిందిఈ సందర్భంగా స్థల పరిశీలనతోపాటు దగ్గరలో ఉన్న సబ్ స్టేషన్‌కు పవర్ సప్లై, స్థలంని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆడిటింగ్ ఆఫీసర్ కృష్ణారావు మాట్లాడుతూ.. నర్సాపూర్ మండలంలోని నాలుగు గ్రామ సంఘాల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నామన్నారు. మొదటిగా రెండు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఆడిటింగ్ ఆఫీసర్ కృష్ణారావుతోపాటు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, నాబార్డ్ నుండి ఏజీఎం రామారావు, నాబార్డ్ కన్సల్టెంట్ రామకృష్ణ, రెడ్ కో సంస్థ నుండి రవీందర్ చౌహాన్ డిస్ట్రిక్ట్ మేనేజర్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్, విద్యుత్ శాఖ ఏడీఈ రమణారెడ్డి, దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాస్, ఏపీఎం గౌరీ శంకర్, ఏపీఓ అంజిరెడ్డి, మండల సర్వేయర్ అభిలాష్, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుని ఢీ కొట్టిన బైక్ ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు



**జీడిమెట్ల, :** వేగంగా దూసుకొచ్చిన బైక్ యూటర్న్ తీసుకుంటున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. సంఘటన జరగగానే ప్రమాదం శబ్దాన్ని పసిగట్టిన జీడిమెట్ల పోలీసులు క్షణాల్లో స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని హుటాహుటిన క్షతగాత్రులను షాపూర్ నగర్ లోని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. జీడిమెట్ల పోలీసులు స్థానికుల కథనం ప్రకారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సమీపంలో శనివారం ఉదయం సుమారు 7:30 గంటల ప్రాంతంలో స్థానిక హెచ్ఎంటి యూటర్న్ వద్ద వాహనాన్ని నడుపుతున్న రైడర్ స్థానిక హెచ్ఎంటి యూటర్న్ వద్ద మలుపు తీసుకుంటున్న ఆర్టీసీ బస్సును వేగంగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ నడిపిస్తున్న శివకాంత్ మది అప్ప ( 19), భాను కిరణ్ నర్సింగ్ రావు (22) అను విద్యార్థులు తీవ్రగాయాల పాలయ్యారు. ప్రమాదం జరగగానే సమీపంలోనే ఉన్న జీడిమెట్ల పోలీసులు హుటాహుటిన క్షతగాత్రులు ఇద్దరినీ షాపు నగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. గాయపడిన ఇద్దరు విద్యార్థులు ఒకల హోమా విద్యార్థులుగా పోలీసులు గుర్తించారు.ప్రమాదం జరగగానే అంబులెన్స్ కోసం ఎదురు చూడకుండా జీడిమెట్ల పోలీస్ ఇన్ స్పెక్టర్ గడ్డం మల్లేష్, ఇతర పోలీసులు క్షతగాత్రులను హుటాహుటిన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించడంతో గాయపడిన వారికి తక్షణ వైద్యం లభించింది. ప్రమాదంలో గాయాలపాలైన ఇద్దరు విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించేటట్లు ఆసుపత్రి యాజమాన్యాన్ని పోలీసు ఇన్ స్పెక్టర్ గడ్డం మల్లేష్ కోరారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ద్విచక్రవాహనంతోపాటు రెండు హెల్మెట్లు తప్పనిసరి



ద్విచక్ర వాహన తయారీదారులకు కేంద్రం కీలక సూచన చేసింది. వాహనం కొనుగోలు సమయంలో రెండు హెల్మెట్ లను అందించడం తప్పనిసరి చేసింది. ఈ కొత్తనియమాన్ని అమల్లోకి తీసుకురావడానికి రోడ్డు, రవాణా మంత్రిత్వ శాఖ కేంద్ర మోటారు వాహనాల నిబంధనలు 1989కి ముఖ్య సవరణలను ప్రతిపాదిస్తూ ముసాయిదా విడుదల చేసింది. జూన్ 23, 2025న ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదా నోటిఫికేషన్ ప్రకారం.. కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చిన మూడో నెల నుంచి ద్విచక్ర వాహన తయారీదారులు, కొనుగోలు దారులకు రెండు హెల్మెట్‌లను అందించాలి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సూచించిన స్పెసిఫికేషన్లకు అనుగుణంగా తయారు చేసిన హెల్మెట్లనే కొనుగోలుదారులకు అందించాల్సి ఉంటుంది.ఆదేవిధంగా ఇంజన్ సామర్థ్యంతో సంబంధం లేకుండా వచ్చే ఏడాది జనవరి నుంచి తయారయ్యే అన్ని ద్విచక్ర వాహనాలకు యాంటీ–లాక్ బ్రేకింగ్ వ్యవస్థను తప్పనిసరి చేస్తూ కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రయాణికుడి భద్రత కోసం దీనిని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంది. ఆకస్మికంగా బ్రేక్ వేసినప్పుడు చక్రాలు లాక్ అవ్వకుండా నిరోధించడానికి, జారిపోయే, క్రాష్ అయ్యే ప్రమాదాన్ని తగ్గించడానికి యాంటీ–లాక్ బ్రేకింగ్ వ్యవస్థ దోహదపడుతుంది. అలాగే ద్విచక్ర వాహనం కొనుగోలు సమయంలో వాహన తయారీదారు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సూచించిన స్పెసిఫికేషన్లకు అనుగుణంగా రెండు రక్షణ శిరస్త్రాణాలను సరఫరా చేస్తారని కేంద్రం తన ఆదేశాల్లో పేర్కొంది.

## మా ఇంటి దేవుడు కేసీఆర్ సార్.. రేవంత్‌రెడ్డి సర్కార్‌లో కుల వృత్తులు కనుమరుగు



**రామాయంపేట, జూన్ 28 :** కేసీఆర్ ప్రభుత్వంలో అందుకున్న ఫలాలను ఇప్పటికి కొంతమంది లబ్దిదారులు మరువడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కులవృత్తులకు కేసీఆర్ సార్ పెద్ద పీట వేశారు. సాయం అందుకున్న వారిలో గొర్రెల కాపర్లు ముందు వరుసలో ఉంటారు. ఎందుకంటే గొర్రెల కాపర్లకు మన తెలంగాణలో ఉపాధిలేక దేశ విదేశాలకు వెళ్లి పనులు చేసుకునే వారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిననే కేసీఆర్ సార్ ముందుగా కులవృత్తులకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించారు. సమైక్య రాష్ట్రంలో ఉపాధిలేని వారంతా ఇతర దేశాలకు వలస వెళ్లి బతుకుతుండేవారు.ఇది గ్రహించిన బీఆర్ఎస్ సర్కార్ అప్పట్లోనే వలసలు పోకుండా కులవృత్తుల వారికి పలు పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రంలో ప్రతీ కులానికి ఉపాధి కల్పించారు. వివిధ కులాలకు చెందిన వలసలకు వెళ్లిన వారంతా తెలంగాణకు వచ్చి అప్పటి కేసీఆర్ ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారు. గతంలో కేసీఆర్ సార్ హయాంలో అందుకున్న గొర్ర కాపర్లు ఇప్పటికీ కేసీఆర్ సార్‌ను మరువకుండా గొర్రెలను కాస్తూ కేసీఆర్ సార్‌నే గుర్తు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ సర్కార్ మాయ మాటలు చెప్పి గద్దెనెక్కి నేడు కులవృత్తులు కనుమరుగు చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు..సాయం చేసిన కేసీఆర్ సార్‌ను మరచిపోం : గొర్రెల కాపరులు సంతోష్‌కుమార్, శ్రీశైలం, లింగం%మేము గత దశాబ్దం క్రితం వరకు ఉపాధిని వెతుక్కుంటు గల్ఫ్ దేశాలకు వెళ్లేవాళ్లం. అక్కడే కూలీ నాలీ చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకునే వాళ్లం. అప్పుడే తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం, సీఎంగా కేసీఆర్ ఉండడంతో తమకు ఉపాధి మార్గం దొరికింది. గొర్రెల కాపరులకు సబ్సీడీపై గొర్రెలు అందించడంతో మేము గల్ఫ్ దేశాల్లో ఉండలేక తెలంగాణ వచ్చినం.అప్పటికప్పుడే కేసీఆర్ సార్ యాదవులకు కొత్త పథకం పెట్టి గొర్రెలను అందించింది.ఇప్పుడు ఆ గొర్రెలతోనే తమ జీవితాలు సాగుతున్నాయి.ప్రస్తుతం ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో కులవృత్తులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. 2022 సంవత్సరం నుండి అప్పుడు 21 గొర్రెలు, ఒక్క పోట్టేలు ఉంటే ఇప్పుడవి మూడోవంతుకు పెరిగాయి. మాకు, మా కులానికి కేసీఆర్ సార్ ధర్మాత్ముడు.ఆయన దయవల్ల గొర్రెలను కాపాడుకుంటూ ఎక్కడికి వలస వెల్లకుండా జీవాలను సాకుతున్నం. మాకు అప్పుడు ఇప్పుడు ఎప్పటికి కూడా కేసీఆర్ సారే కులదైవం.. దేవుడు.

## అన్నపూర్ణ పేరు మార్పు.. కాంగ్రెస్ సర్కార్‌పై ఎమ్మెల్యే తలసాని ఫైర్



**హైదరాబాద్ :** అన్నపూర్ణ క్యాంటీన్‌ల పేరు మార్పుపై సనత్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే తలసాని ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు.ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు ఎంతో మంది వస్తుంటారు. అలాంటి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని అన్నపూర్ణ క్యాంటీన్‌ల పథకం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రారంభించాం. అన్నపూర్ణ పేరు మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. పేరు మార్చాలని ఉదేశ్యం ఉంటే జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకోవాలి అని తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చింది. 6 గ్యారెంటీలకు నచ్చిన పేరు పెట్టుకోండి.. మాకు అభ్యంతరం లేదు.. అన్నపూర్ణ పేరు మార్పు మంచి పద్దతి కాదు.. ఆరోగ్య శ్రీ తెచ్చిన రాజశేఖర్ రెడ్డి పేరే మేము కొనసాగించడం జరిగింది. అన్నపూర్ణ అనగానే అమ్మవారు గుర్తు వస్తారు. అన్నపూర్ణ పేరు మార్చాలని ప్రభుత్వానికి ఉద్దేశ్యం ఉంటే కౌన్సిల్ సమావేశంలో చర్చ పెట్టి, ఓటింగ్ పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఈరోజు పీజేఆర్ ఫ్లై ఓవర్ ఓపెన్ చేస్తున్నారు.. మరి అది కట్టింది ఎవరు..? తిమ్మిని బొమ్మను చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే.. పేరు మార్పు వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అని తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.

# లా స్టూడెంట్‌పై గ్యాంగ్‌రేప్
## కాలేజీ సెక్యూరిటీ గార్డు అరెస్ట్



**కోల్‌కతా** ఆర్జీకర్ హత్యాచార ఘటనను మరువక ముందే పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. పెండ్లికి నిరాకరించిందన్న అక్కసుతో కోల్‌కతా న్యాయ కళాశాలకు చెందిన 24 ఏండ్ల విద్యార్థినిపై అదే కళాశాల పూర్వ విద్యార్థి, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) విద్యార్థి విభాగం నాయకుడు మరో ఇద్దరు విద్యార్థులతో కలసి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో అరెస్ట్ జరిగింది.సౌత్ కోల్‌కతా లా కాలేజీ సెక్యూరిటీ గార్డు ను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అధికార టీఎంసీ విద్యార్థి విభాగం నాయకుడితోపాటు మరో ఇద్దరు విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జూన్ 15న సెక్యూరిటీ గార్డు గదిలో బాధితురాలిపై దాడి జరిగినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. కళాశాల ప్రధాన గేటుకు తాళం వేసిన తర్వాత సెక్యూరిటీ గార్డు గది బయటే ఉన్నట్లు బాధితురాలు తన ఫిర్యాదులో ఆరోపించింది. దీంతో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## శంషాబాద్‌లో ఓ ఇంట్లో గంజాయి మొక్కల కలకలం.. యజమాని అరెస్ట్



**శంషాబాద్ రూరల్, జూన్ 28 :** ఇంట్లో కూరగాయల మొక్కలతో పాటు గంజాయి మొక్కలను సాగు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 26వ తేదీన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊటుపల్లి గ్రామంలోని డైమండ్ ఎస్టేట్ కాలనీలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి కూరగాయల మొక్కలతోపాటు గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు సమాచారం తెలుసుకున్న ఎస్సై వెంటనే ఆ విషయాన్ని శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డికి సమాచారం అందించాడు. నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఊటుపల్లి గ్రామ పరిధిలోని డైమండ్ ఎస్టేట్ కాలనీకి చేరుకొని పరిశీలించగా ఇంటి పక్కన 45-50 సంవత్సరాల వయస్సు గల ఒక వ్యక్తి అక్రమంగా, రహస్యంగా గంజాయి మొక్కలను, కూరగాయల మొక్కలతో పాటు సాగు చేస్తున్నట్లు గుర్తించారు.ఇంట్లో ఉన్న వ్యక్తులు బయటకు రావాలని కోరగా తార్కేశ్వర్ సింగ్ (49) అనే వ్యక్తితో పాటు అతని భార్య బిమల్ సింగ్, కుమారుడు బంటీ సింగ్, కుమార్తె రూపాలి సింగ్‌లు వచ్చారు. ఆ ఇల్లు అతని భార్య బిమల్ సింగ్ పేరు మీద ఉంది. తారకేశ్వర్ సింగ్‌ను అరెస్టు చేసి పూర్తిస్థాయిలో విచారణ జరుపగా గత కొంతకాలం క్రితం బీహార్ రాష్ట్రం నుంచి శంషాబాద్‌కు వలస వచ్చిన అతని కుటుంబం శంషాబాద్ పట్టణంలోని కోమటి బస్తీలో నివాసం ఉన్నారు. వారి ఆధార్ వివరాలు సైతం ఇక్కడి నుంచే ఉన్నాయి. నిందితుడు బీహార్ రాష్ట్రం దర్భంగా జిల్లా, సిసో గ్రామానికి చెందినవాడిగా వెల్లడించాడు. కూలీ పని చేస్తు చాలా సంవత్సరాల నుండి ఖైనీ, గుట్కా, జర్దా తినడం అలవాటు ఉంది. ఏడాది క్రితం శంషాబాద్‌లోని మధురా నగర్‌లోని స్ట్రీట్ నంబర్ 5 వద్ద సాయిబాబా హోటల్ పేరుతో ఒక కర్రీ పాయింట్‌ను ప్రారంభించాడు. అక్కడ పని చేస్తూనే 8 నెలల క్రితం అతను తన కుటుంబ సభ్యులతో కలిసి కోటేశ్వర్‌రావు అనే వ్యక్తి నుండి ఇంటి నంబర్ 2-48/2, డైమండ్ ఎస్టేట్ కాలనీ, ఊట్‌పల్లి గ్రామంలో కొనుగోలు చేసి ఇక్కడికి వచ్చారు.నాలుగు నెలల క్రితం ఒక రోజు సాయంత్రం వేళల్లో అతను తన కర్రీ పాయింట్ నుండి ఇంటికి తిరిగి వస్తున్నప్పుడు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఊట్‌పల్లి ఓఆర్ఆర్ వంతెన కింద ఏదో నములుతున్నట్లు గమనించాడు. దాని కోసం వారిని మీరు తినేది తనకు ఇవ్వాలని అడిగాడు. ఆ ప్రకారం ఆ వ్యక్తులు అతనికి కొంత పరిమాణంలో ఇచ్చినప్పుడు అతను నమిలి అది ఖైనీ/గుట్కా/జర్దా యొక్క నిజమైన రుచి కాదని భావించాడు, కానీ అది సాధారణం కంటే కొంత ఎక్కువ శక్తివంతంగా/అధికంగా ఉన్నట్లు భావించాడు. ఆ తర్వాత అతను ఆ వ్యక్తులను అది ఎక్కడ లభిస్తుందో అడిగాడు. దానికి వారు రోజు ఇదే సమయంలో ఇక్కడికి రావాలని సూచించారు. రోజు అక్కడికి వెళ్లి గంజాయి సేవించేవాడు. బయటకు వెళ్లకుండా తన ఇంట్లోనే మొక్కలు పెంచుకోవాలని నిర్ణయించుకొని గంజాయి మొక్కలను పెంచుతూ వాటి ఆకులను తింటూ మత్తులోకి జారుకుంటున్నట్లు తెలిపారు. దీంతో అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వరంగల్ లో ఘోరం.. తల్లిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కొడుకు.



**వరంగల్** నవ మాసాలు మోసి కనిపెంచిన తల్లిపట్ల ఓ కొడుకు క్రూరంగా ప్రవర్తించాడు. ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆమె మంటలకు తాళలేక పరుగులు పెడుతుంటే అక్కడి నుంచి పారిపోయాడు. వరంగల్ జిల్లా సంగెం మండలం కుంటపల్లి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. ముత్తినేని వినోద (50), సతీశ్ ఇద్దరూ తల్లీ కొడుకులు. శనివారం ఉదయం సతీశ్ తన తల్లి వినోదపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు. మంటల్లో తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబసభ్యులు హుటాహుటిన ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.వినోదకు 85 శాతం కాలిన గాయాలయ్యాయని, ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన కొడుకే తనపై పెట్రోల్ పోసి నిప్పంటించాడని మెజిస్ట్రేట్‌కు ఇచ్చిన వాంగ్మూలంలో వినోద పేర్కొన్నారు. కాగా ఆస్తి తగాదాలే ఘటనకు కారణమని తెలుస్తోంది.

# వార్డుల్లో కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటన..
## మద్యం దుకాణాలకు జరిమానా విధించాలని ఆదేశం



**నర్సాపూర్ :** మద్యం దుకాణాల ముందు చెత్తను విచ్చలవిడిగా వేయడంతో ఆగ్రహించిన కలెక్టర్ మద్యం దుకాణదారులకు రూ.5000 చొప్పున జరిమానా విధించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. పారిశుధ్యం, ప్రజారోగ్యం, మున్సిపాలిటీ అభివృద్ధి ప్రధాన ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు.శనివారం ఉదయం 6 గంటలకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నర్సాపూర్ మున్సిపాలిటీలో వివిధ వార్డులలో సంబంధిత మున్సిపల్ సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. వార్డులలో సమస్యలు, ప్రజారోగ్య పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని వార్డుల్లో పర్యటిస్తూ శానిటేషన్ సిబ్బందికి, మున్సిపల్ అధికారులకు, పట్టణ ప్రజలకు పలు సూచనలు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతలో మున్సిపల్ సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని, ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకుండా ఇంటింటికి చెత్త బండి వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి అందించాలని, వివిధ షాపుల యజమానులు, మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న స్థలాల్లో చెత్త వేయరాదని తప్పనిసరిగా మున్సిపల్ సిబ్బందికే అందించాలన్నారు.ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా నర్సాపూర్ మున్సిపాలిటీ తీర్చిదిద్దే విధంగా ప్రజలు, అధికారులు భాగస్వాములై ప్లాస్టిక్ నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ అనేది వైన్ షాపులు నుండే ప్రారంభం కావాలన్నారు వార్డులలో ఉన్న సమస్యలను చేపట్టవలసిన కార్యచరణ పై ప్రతిపాదన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తద్వారా నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు పోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి : డాక్టర్ సురేశ్



**కారేపల్లి, జూన్ 28 :** వసతి గృహాల్లో నివసిస్తున్న విద్యార్థులు ప్రతి ఒక్కరూ విధిగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఖమ్మం జిల్లా సింగరేణి మండలం వైద్యాధికారి భూక్య సురేశ్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సురేశ్ విద్యార్థులకు హ్యాండ్ వాష్, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటుగా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం వల్ల ఎలాంటి వ్యాధులు దరిచేరవన్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల సమీప ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉండడం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది రోగాల బారిన పడే ప్రమాదం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తాము నివసించే గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని జి.ఝాన్సీ సౌజన్య, స్థానిక ఏఎన్ఎం ఎ.చందన, సులోచన, సరస్వతి, ఉపాధ్యాయులు స్వాతి, విజయ, మమత, ఆశా కార్యకర్తలుదేవకరణ,కళ్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కనగల్, తిప్పర్తిలో ఇంటర్మీడియెట్ కాలేజీలు ప్రారంభం

**రామగిరి, జూన్ 28 :** పదో తరగతి పూర్తైతే చాలు పట్టణాలు, నగరాలకు గ్రామాల్లోని విద్యార్థులు పయనం కావాల్సిందే. అపుడే ఇంటర్, ఇతర ఉన్నత విద్య అందేది. కానీ ఆ పరిస్థితి ఇప్పుడు లేదు. స్థానికంగానే ఇంటర్మీడియేట్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. నల్లగొండ జిల్లాలో తిప్పర్తి, కనగల్ మండలాల్లో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు తల్లిదండ్రులు అడ్మిషన్లు తీసుకుంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు ఉపకార వేతనం సహితం అందనుంది.కనగల్‌లో.కనగల్ మండల ఎక్స్‌రోడ్డు వద్ద ఉన్న పోలీస్ క్వార్టర్స్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణికి బాధ్యతలు అప్పగించారు. ఈ కళాశాలలో ఎంపీసీ తెలుగు మీడియంలో 1, ఇంగ్లీష్ మీడియంలో స్థానికంగానే ఇంటర్మీడియేట్ కోర్సులు అందుబాటులోకి19, బీపీసీ తెలుగు మీడియంలో 1, ఇంగ్లీష్ మీడియంలో 17, సీఈసీ తెలుగు మీడియంలో 2, ఇంగ్లీష్ మీడియంలో 15, హెచ్ఈసీ తెలుగు మీడియంలో 4, ఇంగ్లీష్ మీడియంలో 6 చొప్పున చేరారు. ప్రస్తుతం 65 మంది విద్యార్థులు ఆయా కోర్సుల్లో అడ్మిషన్స్ తీసుకున్నట్లు ప్రిన్సిపాల్ సుధారాణి తెలిపారు.


# మంత్రి వివేక్ వెంకటస్వామి వంద పడకల దవాఖానను
## వెంటనే పూర్తి చేయాలి : డాక్టర్ రాజా రమేష్



**చెన్నూర్, జూన్ 28 :** చెన్నూరు పట్టణంలో నిలిచిపోయిన 100 పడకల దవాఖాన నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకుడు డాక్టర్ రాజా రమేష్ డిమాండ్ చేశారు. చెన్నూరు పట్టణంలో నిలిచిపోయిన 100 పడకల దవాఖాన నిర్మాణ పనులను శనివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఎమ్మెల్యేగా ప్రజల సమస్యల పట్ల అవగాహన ఉన్న నాయకునిగా నియోజకవర్గంలోని పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో అప్పటి సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో చెన్నూర్ పట్టణంలో వంద పడకల దవాఖానను మంజూరు మంజూరు చేయించారని అన్నారు. అలాగే పట్టణంలోని 30 పడగల దవాఖానను మాతా శిశు కేంద్రంగా అప్‌గ్రేడ్ చేసి నూతన భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. ఇలా బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు సాగాయని తెలిపారు.అయితే ఎప్పుడైతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందో ఈ 18 నెలల కాలంలో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయని డాక్టర్ రాజా రమేష్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన 100 పడకల దవాఖాన నిర్మాణం పనులే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎంతో శరవేగంగా సాగిన వంద పడకల దవాఖాన నిర్మాణ పనులు కాంగ్రెస్ పాలలో నిలిచిపోయాయని ఆయన ఆరోపించారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి తన కొడుకు వంశీకృష్ణకు ఎంపీ టికెట్ తెప్పించుకోవడంపై ఉన్న శ్రద్ధ, తనకు మంత్రి పదవి తెప్పించుకునేందుకు ఉన్నంత శ్రద్ధ నియోజకవర్గ ప్రజలపై లేదని అన్నారు.మంత్రి వివేక్‌కు ప్రజలపై ఏమైనా శ్రద్ధ ఉంటే వంద పడకల దవాఖాన నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మోతే తిరుపతి, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజ్, మాజీ సర్పంచ్ సాధన బోయిన కృష్ణ, మాజీ కౌన్సిలర్లు రేవల్లి మహేష్, జగన్నాధుల శ్రీను, మాజీ రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రత్న సమ్మిరెడ్డి, బి బి ఆర్ ఎస్ నాయకులు రామ్ లాల్ గెల్డా, అయితే సురేష్ రెడ్డి, మేడ సురేష్ రెడ్డి, నిన్నల భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రా చీఫ్‌గా పరాగ్ జైన్ నియామకం


## జులై 1న బాధ్యతలు



**పంజాబ్** రిసెర్చ్ అండ్ ఎనాలసిస్ వింగ్'చీఫ్‌గా పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమితులయ్యారు. ప్రస్తుత చీఫ్ రవి సిన్హా పదవీకాలం ఈనెల 30తో ముగియనుండటంతో.. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తదుపరి రా చీఫ్‌గా పరాగ్ జైన్‌ను నియమిస్తూ నియామకాల క్యాబినెట్ కమిటీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జులై 1న పరాగ్ జైన్ రా చీఫ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. రెండేళ్లపాటు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు.పరాగ్ జైన్.. 1989 బ్యాచ్ పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్‌లో హెడ్‌గా పనిచేస్తున్న ఆయన్ని.. రవి సిన్హా స్థానంలో రా చీఫ్‌గా మోదీ ప్రభుత్వం నియమించింది. పాకిస్థాన్‌పై ఇటీవలే భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పరాగ్ జైన్ కీలక పాత్ర పోషించారు. ఇంటెలిజెన్స్ విభాగానికి సంబంధించిన కీలక సమాచారాన్ని అందించడంలో కృషి చేశారు. అదేవిధంగా జమ్ము కశ్మీర్‌లోని ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్‌లో సైతం పరాగ్ తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించారు.

# షేక్‌పేట్ గురుకుల హాస్టల్‌లో ఇంటర్

## ఫస్టియర్ విద్యార్థి ఆత్మహత్య




**మెహిదిపట్నం జూన్ 28:** నాన్న హాస్టల్‌లో ఉండటం నాకు ఇష్టం లేదు.. వచ్చి ఇంటికి తీసుకొని పో.. అని ఓ కొడుకు కోరగా.. రేపు వస్తా బిడ్డ అంటూ ఒకరోజు ఆలస్యం చేసిన తండ్రి.. ఉన్న ఒక్క కొడుకుని పోగొట్టుకున్నాడు . ఈ హృదయ విదారక సంఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జహీరాబాద్‌కు చెందిన మహిపాల్‌కు ప్రభాస్ (17) ఒకే ఒక్క కుమారుడు. అతడు గోల్కొండ సమీపంలోని అల్కాపూర్ రోడ్డులో ఉన్న షేక్‌పేట్ గురుకుల హాస్టల్ పాఠశాలలో ఉంటూ ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ చదువుతున్నాడు. మూడు రోజులుగా తనకు ఇక్కడ ఉండడం ఇష్టం లేదని, వచ్చి తీసుకెళ్లాలని తండ్రికి ఫోన్ చేసి కోరుతున్నాడు.శుక్రవారం తండ్రి మహిపాల్ రావాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల రాలేకపోయాడు. దీంతో మనస్థాపానికి గురైన ప్రభాస్ శనివారం ఉదయం తన హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న గోల్కొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మూడు నెలల నుంచి జీతాల్లేవ్..

## మున్సిపల్ సిబ్బంది అవస్థలు



**కీసర, జూన్ 28 :** మూడు నెలల నుంచి మున్సిపాలిటీ సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. గత మూడు నెలల నుంచి దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కీసర వార్డు కార్యాలయంలో పనిచేసే మున్సిపాలిటీ సిబ్బందికి ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోవడంతో తాము ఏ విధంగా జీవించాలని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.నడుం వంచి ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి రోజు పనులు చేస్తున్నామని, ప్రభుత్వానికి తమ జీతాల గురించి పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకునే నాధుడే దిక్కులేకుండా పోయాడన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.తాము ఏండ్ల నుంచి పనిచేస్తున్నా పర్మినెంట్ చేయడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తమకు పెండింగ్ ఉన్న 3 నెలల జీతాలను వెంటనే ఇవ్వాలని మున్సిపాలిటీ సిబ్బంది కోరుతున్నారు.

# రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలను

## కట్టడి చేయాలి: యాద క్రాంతి



**ఉస్మానియా యూనివర్సిటీ:** రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలను కట్టడి చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు, సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి యాద క్రాంతి (డిమాండ్ చేశారు. నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల పేరుతో జలగల్లా పట్టిపీడిస్తున్నారని ఆరోపించారు. దీనిని నియంత్రించాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా తాము సందర్శించిన వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కూడా లేవని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు.ప్రభుత్వం ఏర్పడి దాదాపు 18 నెలలు గడుస్తున్నా నేటికీ విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడమే దీనికి నిదర్శనం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత వల్ల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాంల పేరుతో అందిన కాడికి దండుకుంటున్నాయని వాపోయారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పేరుకుపోవడంతో యాజమాన్యాలు కళాశాలలను నడపలేని స్థితికి దిగజారాయని గుర్తు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలు నడుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యాశాఖకు మంత్రిని నియమించడంతోపాటు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల ఫీజుల దోపిడీని నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మిగిలిన విద్యార్థి సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# హిందీకి మేం వ్యతిరేకం కాదు.. కానీ ప్రైమరీ స్కూల్ స్థాయిలో వద్దు : శరద్‌పవార్



**మహారాష్ట్ర** ప్రజలు హిందీ భాషకు వ్యతిరేకం కాదని, అయితే 1 నుంచి 4 తరగతుల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా హిందీ నేర్చుకోవాలని నిబంధన విధించడం మాత్రం తగదని ఎన్సీపీఅధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు. 5వ తరగతి నుంచి హిందీ నేర్చుకోవడం విద్యార్థులకే మంచిదన్నారు.భాషా వివాదాలపై శుక్రవారం పవార్ స్పందిస్తూ.. దేశంలో 55 శాతం మంది మాట్లాడే హిందీని అలక్ష్యం చేయలేమన్నారు. మరాఠా, ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో 1 నుంచి 5వ తరగతి వరకు హిందీని మూడోభాషగా బోధించాలని గత వారం మహారాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులతో వివాదం మొదలైంది.మహారాష్ట్ర విద్యార్థులపై హిందీని రుద్దే ప్రయత్నాన్ని తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామని, జూలై 5, 7 తేదీల్లో విడివిడిగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని శివసేన (ఉద్ధవ్), మహారాష్ట్ర నవ నిర్మాణసేన పార్టీలు గురువారం ప్రకటించాయి. మరాఠీ మూలాలు రూపుమాపడానికి రాష్ట్ర ప్రభుత్వం భాషాపరమైన ఎమర్జెన్సీని విధిస్తోందని విమర్శలు చేశాయి.

# నా కుమార్తెలా ఇంకెంతమంది ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలికావాలి

**– కోల్‌కతా ఘటనపై ఆర్జీకార్ బాధితురాలి తండ్రి**





**కోల్‌కతా** ఆర్జీకర్ హత్యాచార ఘటనను మరవక ముందే పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. పెండ్లికి నిరాకరించిందన్న అక్కసుతో కోల్‌కతా న్యాయ కళాశాలకు చెందిన 24 ఏండ్ల విద్యార్థిని)పై అదే కళాశాల పూర్వ విద్యార్థి, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) విద్యార్థి విభాగం నాయకుడు మరో ఇద్దరు విద్యార్థులతో కలసి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సంచలనం రేపుతోంది.మరోవైపు అత్యాచారం ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ దారుణాన్ని ఆర్జీ కార్ హత్యాచార బాధితురాలి తండ్రితీవ్రంగా ఖండించారు. 'పశ్చి మ బెంగాల్‌లో మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదు. నా కుమార్తెలా ఇంకెంతమంది ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలికావాలి..?' అంటూ ప్రశ్నించారు. తన కుమార్తె విషయంలో వేలాది మంది రోడ్లపైకి వచ్చి పోరాడినా, పరిస్థితుల్లో మార్పు రాకపోవడంపై ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం ఉదాసీనత వల్లే రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు.

# నా కుమారుడి వీర్యాన్ని నాశనం చేయెుద్దు.. బాంబే హైకోర్టులో మహిళ పిటిషన్



**మహారాష్ట్ర** చనిపోయిన తన కుమారుడి వీర్యాన్ని నాశనం చేయవద్దని, తమకు అప్పగించాలని మహారాష్ట్ర రాజధాని ముంబై కి చెందిన ఓ తల్లి బాంబే హైకోర్టు ను ఆశ్రయించింది. పెళ్లి కాకుండానే తన కుమారుడు క్యాన్సర్‌తో మృతిచెందాడని, కుటుంబ వారసత్వాన్ని నిలుపుకునేందుకు అతడి వీర్యాన్ని తమకు అప్పగించేలా ఆదేశాలు జారీచేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు.తమను సంప్రదించకుండానే తన కుమారుడు మరణానంతరం తన వీర్యాన్ని నాశనం చేయమని సంతాన సాఫల్య కేంద్రం (ఐవీఎఫ్) లోని సమ్మతి పత్రాలపై సంతకం చేశారని ఆమె కోర్టుకు చెప్పారు. దీనిపై తాజాగా విచారణ జరిపిన జస్టిస్ మనీష్ పటేల్ ఏకసభ్య ధర్మాసనం తుది తీర్పు వెలువరించే వరకు వీర్యాన్ని కాపాడాలని సంతాన సాఫల్య కేంద్రానికి ఆదేశాలు జారీచేసింది. తదుపరి విచారణను జూలై 30వ తేదీకి వాయిదా వేసింది.తమ ఏకైక కుమారుడు ప్రాణాంతక క్యాన్సర్ బారిన పడటంతో వంశాభివృద్ధి కోసం అతడి వీర్యాన్ని ఐవీఎఫ్ సెంటర్‌లో భద్రపర్చారు. అయితే తన మరణానంతరం తన వీర్యాన్ని నాశనం చేయవచ్చునని ఐవీఎఫ్ కేంద్రానికి ఇచ్చిన సమ్మతి పత్రంలో అతడు సంతకం చేశాడు. ఈ క్రమంలో కుమారుడి అతడి వీర్యాన్ని గుజరాత్‌లోని ఐవీఎఫ్ సెంటర్‌కు తరలించాలని తల్లి ముంబైలోని సంతాన సాఫల్య కేంద్రాన్ని కోరింది.దాంతో ఆమె కుమారుడు తన వీర్యాన్ని మరణాననంతరం నాశనం చేయవచ్చని సమ్మతి పత్రంపై సంతకం చేసిన విషయాన్ని వారు తెలిపారు. దాంతో ఆమె బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

# యాంకర్ సూసైడ్ కేసులో ట్విస్ట్.. కళ్ళని దానం చేసిన స్వేచ్ఛ



ప్రముఖ టీవీ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య అందరు ఉలిక్కిపడేలా చేసింది. ఎంతో చలాకీగా ఉండే స్వేచ్ఛ ఇలా ఆకస్మిక మరణం చెందుతుందని ఎవరు ఊహించలేదు. స్వేచ్ఛ ఆత్మహత్య అనంతరం పూర్ణ చంద్ర నాయక్ అనే వ్యక్తి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు వార్తలు వస్తున్నాయి. స్వేచ్ఛకి గతంలోనే వివాహం కాగా, ఆమె తన భర్త నుండి విడిపోయి పూర్ణ చంద్రతో ఉంటున్నట్లు సమాచారం. అయితే స్వేచ్ఛ, పూర్ణ చంద్రనాయక్ మధ్య కొన్నాళ్లుగా విబేధాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఆయనతో కలిసి ఉండలేనని స్వేచ్ఛ ఇటీవలే తన తల్లిదండ్రులకు తెలిపినట్లు వార్తలు వస్తున్నాయి.పెళ్లి చేసుకుంటానని స్వేచ్ఛకు మాట ఇచ్చిన పూర్ణ చంద్ర కాలయాపన చేస్తున్న నేపథ్యంలో ఇద్దరి మధ్య గొడవ జరిగి , ఈ విషయంలోనే స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్వేచ్ఛ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.స్వేచ్ఛ మృతిపై తండ్రి శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన కూతురు చావుకు పూర్ణచందర్ అనే వ్యక్తి కారణమంటూ కామెంట్ చేశారు. మూడు సంవత్సరాల నుంచి తన కూతురు వెంట పూర్ణచందర్ పడ్డాడని.. అతడి వేధింపుల వల్లనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని చెప్పుకొచ్చాడు.నా కూతురు పెళ్లికి అంగీకరించిన కూడా ఇద్దరి మధ్య చాలా సార్లు గొడవ జరిగింది. ఇటీవల గొడవలు పీక్స్‌కి చేరడంతో పూర్ణచందర్‌తో కలిసి ఉండను అని పూర్ణ తేల్చి చెప్పింది. జూన్ 26న ఇద్దరికీ గొడవ జరిగితే నన్ను ఇంటికి రమ్మని పిలిచింది. అప్పుడు నేను వెళ్లగా .. పూర్ణచందర్‌తో నేను రిలేషన్ లో ఉండలేను అని చెప్పుకొచ్చింది . పూర్ణచందర్ వేధింపుల వల్ల నా కూతురు తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకుంది అంటూ తండ్రి శంకర్ తీవ్ర ఆవేదన చెందారు. ఇక గాంధీ ఆసుపత్రిలో స్వేచ్ఛ పోస్ట్ మార్టం పూర్తి కాగా, స్వేచ్ఛ కుటుంబ సభ్యులు.. ఆమె కళ్లను దానం చేశారు.ప్రముఖ టీవీ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య అందరు ఉలిక్కిపడేలా చేసింది. ఎంతో చలాకీగా ఉండే స్వేచ్ఛ ఇలా ఆకస్మిక మరణం చెందుతుందని ఎవరు ఊహించలేదు. స్వేచ్ఛ ఆత్మహత్య అనంతరం పూర్ణ చంద్ర నాయక్ అనే వ్యక్తి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు వార్తలు వస్తున్నాయి. స్వేచ్ఛకి గతంలోనే వివాహం కాగా, ఆమె తన భర్త నుండి విడిపోయి పూర్ణ చంద్రతో ఉంటున్నట్లు సమాచారం. అయితే స్వేచ్ఛ, పూర్ణ చంద్రనాయక్ మధ్య కొన్నాళ్లుగా విబేధాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఆయనతో కలిసి ఉండలేనని స్వేచ్ఛ ఇటీవలే తన తల్లిదండ్రులకు తెలిపినట్లు వార్తలు వస్తున్నాయి.పెళ్లి చేసుకుంటానని స్వేచ్ఛకు మాట ఇచ్చిన పూర్ణ చంద్ర కాలయాపన చేస్తున్న నేపథ్యంలో ఇద్దరి మధ్య గొడవ జరిగి , ఈ విషయంలోనే స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్వేచ్ఛ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.స్వేచ్ఛ మృతిపై తండ్రి శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన కూతురు చావుకు పూర్ణచందర్ అనే వ్యక్తి కారణమంటూ కామెంట్ చేశారు. మూడు సంవత్సరాల నుంచి తన కూతురు వెంట పూర్ణచందర్ పడ్డాడని.. అతడి వేధింపుల వల్లనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని చెప్పుకొచ్చాడు. నా కూతురు పెళ్లికి అంగీకరించిన కూడా ఇద్దరి మధ్య చాలా సార్లు గొడవ జరిగింది. ఇటీవల గొడవలు పీక్స్‌కి చేరడంతో పూర్ణచందర్‌తో కలిసి ఉండను అని పూర్ణ తేల్చి చెప్పింది. జూన్ 26న ఇద్దరికీ గొడవ జరిగితే నన్ను ఇంటికి రమ్మని పిలిచింది. అప్పుడు నేను వెళ్లగా .. పూర్ణచందర్‌తో నేను రిలేషన్ లో ఉండలేను అని చెప్పుకొచ్చింది . పూర్ణచందర్ వేధింపుల వల్ల నా కూతురు తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకుంది అంటూ తండ్రి శంకర్ తీవ్ర ఆవేదన చెందారు. ఇక గాంధీ ఆసుపత్రిలో స్వేచ్ఛ పోస్ట్ మార్టం పూర్తి కాగా, స్వేచ్ఛ కుటుంబ సభ్యులు.. ఆమె కళ్లను దానం చేశారు.

# భారత్ దాడిలో దెబ్బతిన్న టెర్రరిస్ట్ లాంచ్‌ప్యాడ్స్‌ను తిరిగి పునర్నిర్మిస్తోన్న పాక్.



**కశ్మీర్** సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ కు భారత్ 'ఆపరేషన్ సిందూర్' ద్వారా గట్టి గుణపాఠం చెప్పిన విషయం తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భీకర దాడులు చేసింది. భారత్ చేపట్టిన ఈ దాడుల్లో ఉగ్రస్థావరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అయితే, భారత్ చేతి లో చావుదెబ్బ తిన్నప్పటికీ పాక్ తీరులో మాత్రం మార్పు రావడం లేదు. ఆపరేషన్ సిందూర్ లో దెబ్బతిన్న టెర్రరిస్ట్ లాంచ్‌ప్యాడ్స్‌ను పాక్ మళ్లీ తిరిగి పునర్నిర్మిస్తోంది.భారత్ జరిపిన ఖచ్చితమైన సైనిక దాడుల సమయంలో ధ్వంసమైన ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లు, శిక్షణా శిబిరాలను పాకిస్థాన్ పునర్నిర్మించడం ప్రారంబి ,ంచిందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. పాకిస్థాన్ సైన్యం, ఆ దేశ గూఢ చార సంస్థ ఐఎస్ఐ కలిసి ఉగ్రవాద ట్రైనింగ్ క్యాంపులను, పీఓకేలో ఉగ్రవాదుల కోసం మౌలిక సదుపాయాలను నిర్మిస్తు న్నట్టు సమాచారం. నియంత్రణ రేఖ వెంబడి ఉన్న దట్టమైన అడవుల్లో భారత రాడార్, ఉపగ్రహాలు గుర్తించలేని విధంగా హైటెక్ మినీఉగ్ర శిబిరాలను పాక్ నిర్మిస్తున్నట్లు నిఘా సంస్థలు సూచిస్తున్నాయి.లుని, పుట్వాల్, తైపు పోస్ట్, జమిలా పోస్ట్, ఉమ్రాన్వాలి, చాప్రార్, ఫార్వర్డ్ కహుటా, చోటా చక్, జంగ్లోరా వంటి ప్రాంతాల్లో శిబిరాలను పునర్నిర్మిస్తున్నట్లు తెలిసింది. కొత్తగా నిర్మిస్తున్న ఈ శిబిరాల్లో థర్మల్ ఇమేజర్లు, ఫోలేజ్-పెనె్ర టేటింగ్ రాడార్, ఉపగ్రహ నిఘాను ఎదుర్కోవడానికి రూపొందించిన అధునాతన సాంకేతికతలు అమర్చినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. పాక్ సైన్యం, ఐఎస్ఐ కూడా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 13 లాంచ్ ప్యాడ్‌లను తిరిగి అభివృద్ధి చేస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం. కెల్, షార్ది, దుధ్నియల్, అత్ముకం, జురా, లీపా వ్యాలీ, పచిబన్ చమన్, తాండ్‌పాని, నయాలి, జన్కోట్, చకోటి, నికైల్, ఫార్వర్డ్ కహుటా వంటి ప్రాంతాల్లో వీటిని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిసింది.వీటితోపాటు జమ్ము సెక్టార్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న నాలుగు లాంచ్‌ప్యాడ్‌లను ఐఎస్ఐ తిరిగి అభివృద్ధి చేస్తున్నట్లు సమాచారం. వీటిలో మస్రూర్ బడా భాయ్, చాప్రార్, లూని, షకర్‌గఢ్‌లోని డ్రోన్ సెంటర్లు ఉన్నాయి. భారత్ దెబ్బకు తీవ్రంగా నష్టపోయిన పాక్ ఒకే ప్రదేశంలో ఉగ్రవాదులు ఉండకుండా.. పెద్ద శిబిరాలను చిన్నవిగా విభజించినట్లు తెలుస్తోంది. ఇలా చేయడం వల్ల ఏదైనా దాడి జరిగినా నష్టాన్ని నివారించొచ్చని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతి మినీ క్యాంప్‌కు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రత్యేకంగా శిక్షణ పొందినపాక్‌ఆర్మీసిబ్బంది వీటిని పర్యవేక్షించనున్నట్లు సమాచారం.

# కారులో రూ.౯ లక్షలకుపైగా డబ్బుతో పోలీస్ అధికారి.. పట్టుకున్న ఏసీబీ



**జైపూర్:** ఒక పోలీస్ అధికారి లంచంగా తీసుకున్న రూ.9 లక్షలకుపైగా డబ్బుతో కారులో వెళ్తున్నాడు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కు ఈ సమాచారం తెలిసింది. దీంతో ఏసీబీ అధికారులు మార్గమధ్యలో ఆ పోలీస్ అధికారి కారు ఆపి తనిఖీ చేశారు. అందులో ఉన్న రూ.9.35 లక్షల డబ్బును స్వాధీనం చేసుకున్నారు. ఆ పోలీస్ అధికారి ఇంట్లో సోదాలు చేయగా రూ.30 లక్షల నగదు లభించింది. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఈ సంఘటన జరిగింది. అదనపు పోలీస్ సూపరింటెండెంట్ (ఏఎస్పీ) జగారామ్ మీనా శుక్రవారం సాయంత్రం ఝులావర్ నుంచి జైపూర్‌కు కారులో వస్తున్నారు.కాగా, పోలీస్ అధికారి ఆ పోలీస్ అధికారి ఇంట్లో సోదాలు చేయగా రూ.30 లక్షల నగదు లభించింది.మీనా కారులో భారీగా డబ్బు ఉన్నట్లు ఏసీబీ ఇంటెలిజెన్స్ వింగ్‌కు సమాచారం అందింది. దీంతో శివదాస్‌పురా టోల్ పోస్ట్ వద్ద ఆయన కారును ఏసీబీ అధికారులు ఆపి తనిఖీ చేశారు. అందులో ఉన్న రూ.9.35 లక్షల డబ్బును స్వాధీనం చేసుకున్నారు.మరోవైపు ఏఎస్పీ మీనా ఆ డబ్బు గురించి సరైన సమాధానం చెప్పలేదు. ఈ నేపథ్యంలో జగత్‌పురాలోని కేసర్ నగర్‌లో ఉన్న మీనా ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. ఆ ఇంట్లో రూ.30 లక్షల నగదుతో పాటు, బంగారం, ఆస్తుల పత్రాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆ పోలీస్ అధికారి అక్రమ సంపాదనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ డైరెక్టర్ జనరల్ (డీజీ) డాక్టర్ రవి ప్రకాష్ మెహర్డా తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బనకచర్ల...మరో కాళేశ్వరం..!

బనకచర్లపై ఇరు రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేస్తానని కేంద్రమంత్రి పాటిల్ ప్రకటించిన నేపథ్యంలో ముందుగా ఇరు రాష్ట్రాలు కూర్చుని ఈ సమస్యపై చర్చించాలి. అలాగే కేంద్రం కూడా వివరాలు తెప్పించుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. కెసిఆర్ కాళేశ్వరం చేపడతామని అన్నప్పుడు కేంద్రం ప్రేక్షక పాత్ర వహించింది. ఇవాళ లక్షకోట్లకు పైగా దుబారా అయ్యాయి. కాళేశ్వరం ఎటిఎంగా మారిందన్న మోడీ, అమిత్ షాలు ఏనాడూ నిలదీసి అడగలేదు. నిజాయితీగా ప్రశ్నించలేదు. విచారణకు ఆదేశించలేదు. ఇప్పుడు బనకచర్ల విషయంలో అలాంటి పొరపాట్లుజరక్కూడదు. ఎందుకంటే సాధ్యాసాధ్యాలపై కేంద్రం అధ్యయనం చేయించాలి. ఆర్థిక వనరులపై చర్చించాలి. బనకచర్ల ప్రాజెక్టు ఎత్తిపోతల ప్రాజెక్టు. కింది నుండి పైకి నీటిని ఎత్తిపోయడానికి 4,125 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఇందుకు ప్రతి సంవత్సరం భారీగా ఖర్చు చేయాలి. నిపుణుల అంచనా ప్రకారం కొత్తగా సాగులోకి వచ్చే మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రూ.50 వేలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చును ఎవరు భరించాలన్నది చెప్పాలి. ఎందుకంటే కాళేశ్వరంలో ఇదే జరిగింది. కాళేశ్వరం కొనసాగించాలంటే విద్యుత్ వినియోగం తడిసి మోపెడు అవుతుంది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. దీనిని కాదని బనకచర్ల అంటూ చంద్రబాబు పలవరించడం, కేంద్రం తలూపడం సరికాదు. ఇకపోతే బిఆర్ఎస్ గత తప్పిదాలను పక్కన పెట్టి బనకచర్లపై ఏదో కొంపలు అంటుకున్నట్లుగా గగ్గోలు పెడుతోంది. ప్రాజెక్టులన్నీ దెబ్బతిన్నా యని, వాటికి ప్రమాదం పొంచివుందని అంటోంది. పదేళ్లపాటు లేని ప్రమాదం ఏడాదిన్నరలో ఎలా వచ్చిందో హరీష్ రావు, కెటిఆర్‌లు చెప్పాలి. గగ్గోలు పెడితే అబద్దాలు నిజాలై పోవు. కాళేశ్వంరపై ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడలో భాగంగా బిఆర్ఎస్ హంగామా చేస్తోంది. ఎందుకంటే ఓ పద్దతి ప్రకారం ప్రాజెక్టులు, బనకచర్ల, స్కూళ్లు, హాస్టళ్లు తదితర సమస్యలపై ప్రస్తావిస్తూ తెలంగాణ ఆగమై పోయిందన్న రీతిలో మాట్లాడుతు న్నారు. బిఆర్ఎస్ నేతలు చేసే ఆరోపణలు నిజమైతే అందుకు వారే బాధ్యత వహించాలి.ఎందుకంటే పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది వారే కనుక వారే సమాధానం చెప్పాలి.ఇకపోతే బనకచర్లపై ఎపిలో మాట్లాడి సాధ్యాసాధ్యాలు చర్చించాలి. ఎపి సిఎం చంద్రబాబు కూడా పోలవరం పూర్తి కాకుండానే ఇప్పుడు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు. అసలు లోటు బడ్జెట్‌లో ఉన్న సమయంలో దీనికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పడం లేదు. ఇది సాధ్యమా అన్నది చర్చించడం లేదు. విభజిత ఆంధ్రప్రదేశ్ తర్వాత పోలవరం ఆంధ్రకు వరం అంటూ హంగామా చేసిన నేతలే నేడు బనకచర్ల గురించి హడావుడి చేయడం వెనుక అనుమానాలు ఉన్నాయి.ఈ ప్రాజెక్టు కూడా కారట్రాక్టర్ల, రాజకీయ నాయకుల ఆదాయం సమకూర్చేదిగా మారకూడదన్నదే సకలజనుల అభిప్రాయం. గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించి తద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం చెబుతుంది. గోదావరి నుండి ప్రతి సంవత్సరం సుమారుగా రెండువేల టిఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుంది. ఈ నీటిలో పదో వంతు కనీసం 200 టిఎంసిల నీటిని వెనుకబడిన జిల్లాలకు మళ్లిస్తే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెరుగుతుందంటూ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం రూ.80,112 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసి, జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ, జలశక్తి శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి 48 వేల ఎకరాల భూమిని సేకరించడం, సుమారు 27 కిలో మీటర్ల సొరంగం తవ్వడం, రూ.80 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టడం సాధ్యమయ్యే పనేనా అన్న అనుమానాలు వస్తున్నాయి. కాళేశ్వరం తరహాలో కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకే అన్న అనుమానాలు వస్తున్నాయి. అందుకే కేంద్ర అధికారులు ఆదిలోనే అడ్డువేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తోపాటు ఇతర హామీలు అమలు చేయడానికి ఖజానా ఖాళీ అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రూ.80 వేల కోట్ల భారీ ఖర్చుతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాననడం అనుమానాలకు తావిస్తోంది. ఇది సాధ్యమేనా అని అనేకమంది ఇప్పటికే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అఖిలపక్ష సమావేశం వేసి, నీటిపారుదలరంగ నిపుణుల అభిప్రాయాలను, సూచనలను తీసుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యత. ఆ తరవాతే దీనిపై ముందుకు సాగాలి. దీనికన్నా ముందు పోలవరం సజావుగా పూర్తి



కావాలి. పోలవరం బాధితులు ఇప్పటికే రోడ్డున పడ్డారు. వారిని ఆదుకునే ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. భూములు, ఇళ్లు కోల్పోయిన గిగిరిజనులు గౌరవంగా బతికేలా చేయాలి. అమరావతికి భూములు ఇచ్చిన రైతులు కూడా దర్జాగా బతకగలగాలి. ఇవన్నీ చేయకుండా, నిపుణలుతో చర్చించకుండా ముందుకు సాగాలనుకోవడం చంద్రబాబుకు తగనిపని. ఈ ప్రాజెక్టు గేమ్ చేంజర్, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు, హైబ్రిడ్ యాన్యూటీ (హమ్) స్కీమ్ అని చెబుతున్నారు. ప్రాజెక్టులు కట్టి, నీటిపారుదల అభివృద్ధి చేస్తే ఎవరికి అభ్యంతరం వుండదు. కానీ గత ఐదేళ్ల చంద్రబాబు ప్రభుత్వ హయాలో అలా జరగలేదు. ఉమ్మడి ఎపిలో కూడా చంద్రబాబు అనేక ప్రాజెక్టులు చేపట్టినా పూర్తిచేయలేక పోయారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అవేవీ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడలే దు. కానీ కాంట్రాక్టర్లకు, అధికార పార్టీల నాయకులకు ప్రధాన ఆదాయ వనరులుగా మారాయి. అందుకు పోలవరమే సాక్ష్యం. విభజన తరవాత ఐదేళ్లు పాలించిన చంద్రబాబు అమరావతిని, పోలవరాన్ని పూర్తి చేయలేక పోయారు. తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ కూడా ఈ రెంటినీ పక్కన పెట్టి ఎపిని అప్పులకుప్పగా తయారు చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుండి నిధులను రాబట్టకుండా ఈ ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారన్న దానికి సమాధానం లేదు. కానీ ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య మాత్రం నిత్యం రచ్చ చేసుకునేలా చేస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఇప్పటికే పెట్టిన ఖర్చుకు ఫలితం దక్కు తుంది. వాటిని వదిలేసి భారీ ఖర్చులతో కొత్త ప్రాజెక్టులు ప్రకటి స్తున్నారు. ఇదంతా డబ్బులు దండుకోవడానికే అని వేరుగా చెప్ప నక్కర లేదు. కేంద్రం కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. విద్యుత్ ప్రైవేటీకరణ వల్ల నడ్డివిరిగి పోతున్న రాష్ట్ర ప్రజలు, సాగునీటికి భారీగా చార్జీలు చెల్లించి వ్యవసాయం చేయడం అసా ధ్యం. కార్పొరేట్ అనుకూల విధానాలు మోడీ మన్ననలు పొందు తాయేమోకానీ ప్రజల వ్యతిరేకతను మాత్రం పెంచడం ఖాయం. అందువల్ల మాటలతో కాకుండా చేతలతో పనులు చూపాలి. సత్వరం పోలవరం పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకోవాలి. అలా చేయకుండా బనకచర్ల జపం చేయడం సరికాదు.

# అటు రణదాహం.. ఇటు నోబెల్ మోహం



నోబెల్ శాంతి బహుమతిని ఎలాగైనా పొందాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉవ్విళ్లూరుతున్నారు. పదవిలోకి రాక ముందు ఎన్నికల ప్రచారంలో తాను అధికారంలోకి వచ్చిన 24 గంటల్లోనే ఉక్రెయిన్ రష్యా మధ్య యుద్ధాన్ని ఆపుతానని హామీ ఇచ్చినా ఆయన అధికార పగ్గాలు పట్టిన తరువాత ఏమీ చేయలేకపోయారు. పైగా కొన్ని దేశాల వైపు మద్దతుగా నిలిచి యుద్ధాలను మరింత ప్రేరేపించడమే కాదు ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగడం వివాదాలకు దారి తీస్తోంది. దీనికి ఉదాహరణ ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధమే. నోబెల్ బహుమతికి అర్హతలను పరిశీలిస్తే దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నాలు చేయడం, సాయుధ దళాలను తక్కువగా వినియోగించడం, శాంతి కోసం అంకిత భావంతో కృషి చేయడం తదితర లక్షాలను సాధించిన వారికే నోబెల్ శాంతి బహుమతి పొందడానికి అర్హత ఉంటుందని నోబెల్ బహుమతి సంస్థాపకులు ఆల్ఫ్రెడ్ నోబెల్ తన వీలునామాలో స్పష్టం చేశారు. దీన్ని బట్టి ట్రంప్‌కు ఆ అర్హత ఉందా అన్నది ప్రశ్నార్థకం.డొనాల్డ్ ట్రంప్ శాంతి కాముకుడు కాదు. పదవిలో లేనప్పుడు ఆయన యుద్ధాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తానే అధ్యక్షుడిగా ఉంటే ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమయ్యేది కాదని బీరాలు పలికారు. అమెరికా శాశ్వత యుద్ధాలకు అమెరికాలోని ప్రపంచవాదుల వైఖరిని ట్రంప్ సిద్ధాంతం తప్పుపట్టింది. అమెరికా ఇరాన్ చర్చల్లో ఉంటుండగా ట్రంప్ నిఘా వ్యవస్థ, శ్వేతభవనం అత్యంత సన్నిహితుడు ఇజ్రాయెల్ నాయకత్వం కలిసి జూన్ 13న ఇరాన్‌పై దాడులను ప్రారంభించాయి. మొట్టమొదట ట్రంప్, సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియో వీరిద్దరూ ఈ యుద్ధంలో అమెరికా జోక్యం చేసుకోదని ప్రకటించారు. పశ్చిమాసియాలో అమెరికా సైనికులపై కానీ, అమెరికా స్థావరాలపై కానీ లక్షంగా చేసుకుని దాడులు చేయకూడదని ఇరాన్‌ను హెచ్చరించారు. ఆ ప్రకారం ఇరాన్ ఏమీ చేయలేదు. కానీ టెహ్రాన్ టార్గెట్ నేరుగా ఇజ్రాయెల్ పైనే. ఇరాన్ క్షిపణుల పైన ఇజ్రాయెల్ దాడులు చేయడం, అమెరికా బి 2 బాంబర్లు బంకర్లను ధ్వంసం చేసే బాంబులను ఫర్డోపై ప్రయోగించడం, అమెరికా సబ్‌మెరైన్లు నతాంజ్, ఇస్ఫహన్ న్యూక్లియర్ ప్లాంట్లపై దాడులు చేయడం ఇవన్నీ జరిగాయి.ఇదంతా నిస్సందేహంగా ట్రంప్ ప్రారంభించిన యుద్ధమే. అమెరికాలో, పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పుతానన్న హామీతో ట్రంప్ అధికారంలోకి వచ్చారు. కానీ ఆరు నెలల్లోనే యుద్ధోన్మాదిగా మారారు. ప్రపంచవాద దురాక్రమణ దారుడుగా పెరిగారు. యుద్ధాల విషయానికి వస్తే అమెరికా తాను చేసిన ఘోరమైన పొరపాట్లు ఏమిటో అంతగా తెలుసుకోవడం లేదు. 2001లో అల్‌ఖైదా ఉగ్రవాదిని అంతం చేస్తామని చెప్పి అఫ్గానిస్థాన్‌పై దండెత్తింది. తాలిబన్‌ను ఓడించి, ఆ దేశాన్ని 'ప్రజాస్వామ్యం' చేసింది. కానీ ఇరవై ఏళ్ల తరువాత మళ్లీ తాలిబన్‌కే అఫ్గానిస్థాన్‌ను అప్పగించింది. 2003 లో బాగ్దాద్‌లో నరమేథాన్ని కోరుకునే ఆయుధాలు ఉన్నాయన్న సాకుతో ఇరాక్‌పై దాడులు చేసి సర్వం నాశనం చేసింది. లిబియా ప్రభుత్వం నుంచి లిబియన్లను రక్షిస్తున్నామని అబద్ధం చెప్పి 2011లో లిబియాపై దండెత్తింది. ఇక ఇరాన్ విషయంలో అమెరికా నిఘా సంస్థలు మార్చిలో ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమం చేపట్టడం లేదని నిర్ధారించాయి. గతంలో అణుకార్యక్రమంపై అమెరికా తదితర పాశ్చాత్య దేశాలతో ఒప్పందంలో సంతకం చేసినప్పుడు అణుకార్యక్రమాలపై ఇరాన్‌లో పరిశీలించడానికి ఇరాన్ ఒప్పుకుంది. కానీ ఆ ఒప్పందాన్ని ట్రంప్ రద్దు చేసేశారు.ఇరాన్ మళ్లీ అమెరికాతో చర్చలకు సమాయత్తమైంది. కానీ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ సమయంలో దౌత్యాన్ని చెడగొట్టాడు. పశ్చిమాసియా సుస్థిరతపై, ప్రపంచ దేశాల మనుగడపై ఈ యుద్ధం తీవ్ర పరిణామాలు చూపిస్తోంది. ఉత్తర కొరియా తన అణ్వాయుధాలను ఏనాటికీ వదులుకోదు. ఇరాన్ పాలక వర్గం ఈ సంక్షోభంలో నిలబడగలిగితే అణు కార్యక్రమాన్ని మళ్లీ చేపడుతుంది. నెతన్యాహు అదుపు లేని సైనికవాదం తన స్వదేశంలో అధికారంపై పట్టు నిలుపుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఓ భాగం. ఇది పశ్చిమాసియా ప్రాంతాన్ని తీవ్ర భద్రతా అగాధంలో పడేసింది. ఇజ్రాయెల్ యుద్ధాన్ని అమెరిక యుద్ధంగా ట్రంప్ మార్చేసి ఘోర విపత్తుగా అధ్వాన పరిస్థితిలోకి నెట్టేశారు. అయినా శాంతి దూతగా నోబెల్ బహుమతిని పొందాలని ఆకాంక్షించడం రొయ్యల మొలతాడు కట్టుకున్న పిల్లి రుద్రాక్షమాలలు ధరించిన సామెత గుర్తుకు వస్తుంది. అమెరికా పాలక వర్గం తాజాగా ఆయన పేరును నోబెల్ బహుమతికి ప్రతిపాదించింది. అమెరికా ప్రతినిధుల సభ సభ్యుడు బడ్డీకార్టర్ ఈ బహుమతికి ట్రంప్ పేరును ప్రతిపాదిస్తూ నార్వేలోని నోబెల్ కమిటీకి లేఖను రాశారు. ఉక్రెయిన్‌కు చెందిన చట్టసభ సభ్యుడు ఒలెక్సాండర్ మెరెఝూకో కూడా ట్రంప్ పేరును నోబెల్‌కు ప్రతిపాదించారు.కానీ రష్యా ఉక్రెయిన్ మధ్య ఇంకా దాడులు కొనసాగుతుండడంతో యుద్ధం ఆపడంలో ట్రంప్ విఫలమయ్యారని ఆ నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. గతంలోనూ 2018, 2020, 2021లోనూ ట్రంప్ పేరును కొంతమంది నోబెల్ శాంతి బహు మతికి ప్రతిపా దించారు. కానీ ఫలించలేదు.

# మత సామరస్యానికి ప్రతీక మొహర్రం



'ఆ దినం మొహర్రం అనే ఆరంభమయినది. ఆ తొమ్మిదో దినం ఆ షహరుకు. కంచిక గరుడ సేవ ముఖ్యమైనట్టుగా ఆ మొహర్రం ప్రబలమైన యుత్సవం. ఆ యుత్సవ కాలంలో పరమాత్ముని చైతన్యం ఆ షహరులో నెక్కువగా ప్రకాశించుటచేత అనేక వేల మంది ఇతర మతస్థులు నుండే వారు కూడా షహరుకు వచ్చి ఆ తొమ్మిదో దినం మొదలు ఆఖరు వరకు నుంచున్నారు" అని బ్రిటిష్ పాలనలో చెన్నైలో సుప్రీం కోర్టులో పని చేస్తున్న ఉన్నతోద్యోగి ఏనుగుల వీరస్వామయ్య తన యాత్రా విశేషాలను పొందుపరిచిన పుస్తకంలో పేర్కొన్నారు. 1829 సంవత్సరంలో పల్లకిలో కాశీ యాత్ర చేస్తూ, రాసుకున్న ఏనుగుల వీరస్వామయ్య చరిత్ర నుంచి తీసుకున్న వాక్యాలివి. ఈ పుస్తకం 1838లో మొదటిసారిగా అచ్చయింది. ఆయన చెన్నై నగరం నుంచి బయలుదేరి రాయలసీమ, తెలంగాణ మీదుగా ఉత్తర భారతదేశం వెళ్లారు. ఇది చాలా ముఖ్యమైన పుస్తకం ఆనాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.ముస్లింల మొదటి నెల మొహర్రం. ఆ నెల మొదటి రోజు నుంచి పదవ తేదీ వరకు ముస్లింలలో ఒక వర్గమైన షియాలు సంతాప దినాలను పాటిస్తున్నారు. ఆ సందర్భంగానే అంటే 1830, 27 జూన్‌న వీరస్వామయ్య హైదరాబాద్ చేరుకున్నారు. ఆ రోజు తొమ్మిదో రోజు. అంటే మొహర్రం సంతాప దినాల చివరి రోజులు పదవ రోజుతో ఆ సంతాప దినాలు ముగుస్తాయి. ఆయన పేర్కొన్నట్టుగా హైదరాబాద్ చుట్టు పక్కల నుంచి వేలాది మంది వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్టు, అందులో హిందువులు, ఇతర ప్రజలు కూడా పెద్ద ఎత్తున ఉన్నట్టు వీరస్వామయ్య గారు రాశారు. ఇప్పటికి ఈ సందర్భానికి 195 సంవత్సరాలు. మొహర్రం అనే ఒక మతపరమైన కార్యక్రమం తెలంగాణలో ఆనాటి హైదరాబాద్ సంస్థానంలో ఒక పండుగ. అది పీర్ల పండుగ పేరుతో ఇప్పటికీ తెలంగాణ పల్లెల్లో పెద్ద ఎత్తున జరుపుకుంటున్నారు. కేవలం తెలంగాణలోనే కాదు, దేశంలోని అనేక ప్రాంతాల్లో ఉత్తరప్రదేశ్, బీహార్, ఢిల్లీ, తమిళనాడు, కేరళ, కర్నాటక, మహారాష్ట్ర ఒకటేమిటి అన్ని రాష్ట్రాల్లో మొహర్రం పేరుతో పీర్ల పండుగ జరుపుకోవడం విశేషం.ఇది కల్పిత గాథ ఆధారంగా జరుగుతున్న పండుగ కాదు. క్రీ.శ. 680 సంవత్సరంలో ఇప్పటి ఇరాక్‌లోని కర్బలా మైదానంలో జరిగిన యుద్ధంలో ఇస్లాం వ్యవస్థాపకులు, ప్రవక్త మహమ్మద్ మనవడు హుస్సేన్ ఇబ్‌నే అలీ ప్రాణాలు కోల్పోయారు. ఆయనతోపాటు మరి కొంత మంది యోధులు ఈ యుద్ధంలో మరణించారు. అప్పటి నుంచి వారి సంస్మరణ కోసం షియా తెగ ముస్లింలు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ముస్లింలలో మహమ్మద్ ప్రవక్త తర్వాత ఎవరు నాయకులు అనే విషయం మీద జరిగిన యుద్ధం ఇది. మహమ్మద్ ప్రవక్త అనంతరం ఆయన అల్లుడు అలీ అనితాలిబ్ నాయకుడుగా ఉండాలని ఒక వర్గం, కాదిని మరొక వర్గం ఘర్షణకు దిగారు. యుద్ధాలు జరిగాయి. అల్లుడు పక్షాన ఉన్న వారు షియాలుగా, వాళ్లకు వ్యతిరేకులుగా ఉన్న వారిని సున్నీలుగా గుర్తించారు. ఇది సున్నీ, షియాలకు మధ్య జరిగిన యుద్ధమైనందున సున్నీలు చాలా మంది దీనిని పాటించరు. అక్కడక్కడ కొద్ది మంది సున్నీలు పాల్గొంటారు. కాని అంత భక్తిశ్రద్ధలు ఉండవు.అయితే ఈ మొహర్రం తెలంగాణలో కుతుబ్ షాహిల కాలం నుంచి జరుపుకుంటున్నట్టు చరిత్రకారులు చెబుతున్నారు. 1971లో సెన్సస్ ఆఫ్ ఇండియా 'మొహర్రం ఇన్ హైదరాబాద్ సిటి' అనే పేరుతో ఒక 'మోనోగ్రాఫ్'ను తయారు చేసింది. ఇందులో మొహర్రం హైదరాబాద్ సంస్థానంలో ఎప్పటి నుంచి ప్రారంభమైందనే విషయాన్ని ప్రస్తావించారు. కుతుబ్ షాహిల కాలం నుంచి ఇక్కడ పీర్ల పండుగ ప్రారంభమైనట్టు చరిత్రకారులు చెబుతున్నారు.

# బోర్డు లోని గృహ నిర్మాణ సంస్థ ఆఫీస్

## ప్రజలకు అందుబాటులో లేని హౌసింగ్ అధికారులు



**రామాపురం** :మండలంలో గృహ నిర్మాణ సంస్థ ఆఫీస్ ఎక్కడ ఉందని ఆందోళన మండల ప్రజలు ఆఫీస్ అందుబాటులో లేకుండా ఊరు బయట రాచపల్లిలో ఒక ఇంటిలో బోర్డు లేకుండా ఎటువంటి పత్రిక ప్రకటన లాంటిది లేదు ప్రజలు ఎవరైనా వచ్చి అడిగితే ఏఈ కేఎన్ఎం ప్రసాద్ మాట్లాడే తీరు బాగాలేదని ఆయన ఎప్పుడు మత్తులో ఉంటాడు మాట్లాడాలంటే మాకు చాలా భయంగా ఉంటుంది ఏదో ఒకటి దుర్భాష ఆడతారని భయపడు తున్న ప్రజలు ఉదయం నుంచి సాయంత్రం వరకు మత్తులో ఉంటారని స్థానిక నాయకులు ప్రజలు తెలియజేశారు.ఎక్కడ పోయాడో అని అడిగితే నాకు తెలియదు ఎక అధికారులు ప్రశ్నించగా మత్తులో ఉన్న ఏఈ ప్రసాద్ దుర్భాషలు మడుతు పై స్థాయి అధికారి కూడా విలువ లేకుండా ప్రయత్నించాడు. అవకతవకలు వస్తే అవి ప్రశ్నిస్తే నేను చెప్పింది రాసుకోండి అని ద్రుభాషలు పడుతూ పై స్థాయి అధికారులకు విలువడవకుండా పోవడం మండలంలో చర్చనీ యకంగా మాట్లాడుకోవడం చాలా విడ్డూరంగా ఉందని ప్రజలు తెలియజేశారు. దీనికి వెంటనే పై స్థాయి అధికారులు విచారణ చేపట్టి విధులు నుంచి తొలగించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారుద

# కార్యకర్తలు ,నాయకులకు వైఎస్ఆర్ సిపి ఎల్లవేళలా తోడుంటుంది

### ఎంపిపి సుదర్శన్ రెడ్డిని మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి తో కలసి పరామర్శించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి** : కార్యకర్తలు ,నాయకులకు వైఎస్ఆర్ సిపి ఎల్లవేళలా తోడుంటుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బెయిల్ పై విడుదల అయిన లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిని లక్కిరెడ్డిపల్లెలోని ఆయన నివాసంలో మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి తో కలసి శ్రీకాంత్ రెడ్డి పరామర్శిం చారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న ఏ కష్ట నష్టాలలోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారికి ఎల్లవేళలా తోడుంటుందన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కారమే లక్ష్యంగా ,ఒక కుటుంభంలాగా ఒకరికొకరం తోడుగా నిలుద్దామన్నారు.ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి గడికోట ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# వాల్మికులను ఎస్టీ ల జాబితాలో చేర్చాలి బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర చర్ల హరి డిమాండ్



**అనంతపురం** :దక్షిణ భారత వాల్మీకి ట్రస్ట్ చైర్మన్ బెంగళూరులో నివాసం ఉన్న వాల్మీకి రంగనాయకులు సత్ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి ఎస్టీ పునరుద్ధరణ అంశం కోసం మా ఇంటికి వచ్చి మా ఆతిథ్యం స్వీకరించి వాల్మీకి క్యాలెండర్,పోస్టర్,పాంప్లెట్స్ స్టిక్కర్స్, పాకెట్ టాగ్స్ ప్రప్రథమంగా మాతో ఆవిష్కరించినందుకు సత్కరించి ధన్యవాదాలు తెలియ జేస్తూవాల్మీకి జాతి బిడ్డలుగా ఎవరు ఏ మంచి కార్యక్రమం చేసినా ఎల్లప్పుడూ తోడుగా ఉంటా మని తెలియజేస్తున్నామన్నారు మన వాల్మీకులందరి ఆశా శ్వాస ధ్యేయం బిడ్డల భవిష్యత్తు అయిన వాల్మీకి ఎస్టీ పునరుద్ధరణ అంశం కోసం రాష్ట్రంలో ఉన్న వాల్మీకులందరూ ఐక్యంగా పోరాటాలకు సన్నద్ధం కావాలని తెలియజేస్తున్నాం జై వాల్మీకి.జై జై వాల్మీకి అంటూ నినాదాలు చేశారు

# చదువు చెప్పిన గురువు పదవీ విరమణ కార్యక్రమానికి హాజరైన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**అనంతపురం** :తనకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువు విజయ భాస్కర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలక మండలిసభ్యులు ఎం.ఎస్.రాజు పాల్గొన్నారు. అనంతపురంలోని రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్ లో పదవీ విరమణ కార్యక్రమం శనివారం ఉదయం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు హాజరై తమ గురువు విజయ్ భాస్కర్ రెడ్డికి పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు తమకు విద్య బుద్ధులు నేర్పినగురువు విజయభాస్కర్ రెడ్డినిఅభినందించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన కాలంలో గురువు తో ఉన్న జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. పదవీ విరమణ అనంతరం తమ జీవితాన్ని ప్రశాంతంగా, హాయిగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

# హైకోర్టు జడ్జి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు జిల్లా ఎస్పీ



**కర్నూలు జిల్లా**
కర్నూల్ నగరంలోని ప్రభుత్వ అతిథిగృహం లో హైకోర్టు జడ్జి మరియు కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.ఎస్. భానుమతి గారిని కర్నూల్ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు

# గణాంకశాస్త్ర పితామహుడు - ఆచార్య ప్రశాంత చంద్ర మహలనోబిస్

### (29 జూన్ "జాతీయ గణాంకశాస్త్ర దినోత్సవం" సందర్భంగా)

భారతీయ ప్రఖ్యాత గణాంకశాస్త్ర పరిశోధకులు, నిపుణులు అయిన ఆచార్య ప్రశాంత చంద్ర మహలనోబిస్ జన్మదినం 29 జూన్ సందర్భంగా ప్రతి ఏట భారత దేశవ్యాప్తంగా "జాతీయ గణాంకశాస్త్ర దినోత్సవం (నేషనల్ స్టాటిస్టిక్స్ డే)" నిర్వహించడం 2007 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రభుత్వ పాలసీల రూపకల్పన, ప్రణాళికలు వేయడం, అభివృద్ధికి ఊతం ఇవ్వడంలో గణాంకశాస్త్ర ప్రయోజనాలను రుజువు చేసిన మహా ఘనుడిగా ఆచార్య ప్రశాంత చంద్ర మహలనోబిస్‌కు ప్రత్యేక పేరు ఉంది. 29 జూన్ 1893న కొల్‌కతాలో జన్మించిన ప్రశాంత చంద్ర మహలనోబిస్ గణాంకశాస్త్ర పరిశోధకుడిగా ప్రపంచ ఖ్యాతిని గడించాడు. భారత ప్రభుత్వం చేపట్టిన పంచవర్ష ప్రణాళికల రూపకల్పనతో పాటు దాని అమలులో గణాంకాల ప్రాధాన్యాన్ని రుజువు చేస్తూ ఆచార్య ప్రశాంత చంద్ర మహలనోబిస్ చేసిన సేవలకు జవహర్‌లాల్ నెహ్రూ సహితం మంత్రముగ్ధుడు కావడం ఆశ్చర్యకరం.

**జాతీయ గణాంకశాస్త్ర దినోత్సవం-2025:**

2025 జాతీయ గణాంకశాస్త్ర దినోత్సవం ఇతివృత్తంగా "నిర్ణయాలు చేయడంలో గణాంకాల ఉపయోగం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం వల్ల ప్రభుత్వ పాలన, పాలసీలు చేయడం, అభివృద్ధికి తోడవడం జరుగుతోంది. ఆచార్య ప్రశాంత చంద్ర మహలనోబిస్ చొరవతో 1931లో "ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్‌ను స్థాపించడంతో పాటు తర్వాత నేషనల్ సాంపుల్ సర్వే సంస్థను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. జాతీయ గణాంకశాస్త్ర దినోత్సవం వేదికగా సెమినార్లు, కార్యశాలలు, చర్చలు, ఉపన్యాసాలు, క్విజ్‌లు, వ్యాస రచన పోటీలను నిర్వహిస్తూ యువతను, గణాంకశాస్త్ర ప్రొఫెషనల్స్‌ను గణాంకశాస్త్రం వైపు ఆకర్షించడం జరుగుతుంది. నేడు గణాంకశాస్త్రాన్ని ఉపయోగిస్తూ వ్యవసాయం, వైద్య ఆరోగ్యం, విద్య, పర్యావరణం, ఆర్థిక రంగాల్లో ప్రగతి నమోదు చేసుకోవడం పరిపాటి అయ్యింది. భారత ఆధునిక గణాంకశాస్త్రానికి పునాదులు వేసిన ఆచార్య ప్రశాంత చంద్ర మహలనోబిస్ సేవలను గుర్తు చేసుకోవడం మన కనీస కర్తవ్యం. నేటి డిజిటల్ యుగంలో గణాంకాల ప్రయోజనం వెలకట్టలేనిది. దేశ సామాజిక ఆర్థిక ప్రగతిలో గణాంకశాస్త్ర పాత్రను గమనిస్తూ "డాటాను ఒక కొత్త తైలం (డాటా ఈజ్ ఏ న్యూ ఆయిల్)"గా భావిస్తూ, పారదర్శక సమ్మిళిత అభివృద్ధికి బాటలు వేయాలి. దేశ సుస్థిరాభివృద్ధిలో గణాంకశాస్త్ర అనువర్తనాలను ప్రయోగించాలి.

డా: మధుసూదన్ రెడ్డి బుర్ర

# వేయి మాటలకు తత్సమానం ఒక ఫోటో మాత్రమే

### (29 జూన్ "జాతీయ కెమెరా దినోత్సవం" సందర్భంగా)

ఫోటోలు తీసే సాధనాన్ని కెమెరా అన్నాం. నేడు మన స్మార్ట్‌ఫోన్‌లో కూడా కెమెరాను దాగి ఉంది. మన డ్రాయింగ్ రూమ్‌ల్లో గోడలకు వేడాడే మన చిన్ననాటి ఫోటోలు, ముఖ్య సంఘటనలను వ్యక్తం చేస్తున్న చిత్రాలు మనల్ని దశాబ్దాల వెనక్కి తీసుకు వెళతాయి, మన తీపి గుర్తులను ఆల్బమ్‌లో దాస్తూ మనకు గత స్మృతులను గుర్తు చేస్తాయి. 'ఫోటోగ్రఫీ' అనగా 'వెలుతురుతో రాయడం' అని అర్థం. అలాగే 'కెమెరా అబ్స్కూరా' అనగా 'చీకటి గది' అని అర్థం. ఒక్క ఫోటో తిరుగులేని సాక్షిగా నిలబడుతుంది. ఒక్క ఫోటో గత చరిత్రను కళ్లకు కడుతుంది. ఫోటోలు తీయకుండా ఏ శుభకార్యం జరగదంటే అతిశయోక్తి కాదు. నేడు మన అరచేతిలోని స్మార్ట్‌ఫోన్ కెమెరా అనుక్షణం మన నిత్య నేస్తమై, సెల్ఫీలు తీసుకునే అలవాటును చేస్తున్నది.

**కెమెరా ఆవిర్భావ చరిత్ర:**

1825లో హెలియోగ్రాఫ్ రూపంలో 'జోసెఫ్ నైసీ' చొరవతో ఫోటోగ్రఫీ, కెమెరా చరిత్ర ప్రారంభం అయ్యింది. 1839లో 'లూయిస్ జాకీస్ దగ్యూరె' కృషితో వెలిసిపోని తొలి ఫోటోను తీయడం జరగడంతో ఆయన్ని 'ఫోటోగ్రఫీ పితామహుడు'గా పిలవడం జరుగుతున్నది. ఫోటోగ్రఫీ రంగంలో స్థిరమైన ఫోటోఫిలిమ్ రూపకర్తగా 'జార్జ్ ఈస్ట్‌మన్' పరిశోధనల ఫలితంగా 1888లో ప్రథమ 'కొడాక్' కెమెరా ఆవిర్భవించింది. 1936లో జపాన్‌లో 'కానన్' కెమెరా తయారు చేయబడింది. 1989లో తొలి 'డిజిటల్ కెమెరా'ను 'ఫ్యూజీ' కంపెనీ వాణిజ్యపరంగా తయారు చేసి మార్కెటింగ్ చేయడం జరిగింది. 2010లో 'డిజిటల్ వీడియో కెమెరా' అందుబాటులోకి వచ్చింది. ఫోటోల ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రపంచ పౌరసమాజం ప్రతి ఏట 29 జూన్‌న "జాతీయ కెమెరా దినోత్సవం (నేషనల్ కెమెరా డే)" పాటించుట ఆనవాయితీగా మారింది.

**కెమెరా మనుగడ ప్రశ్నార్థకం:**

వేడుకల్లో సంతోష క్షణాలను బంధించడం, ప్రకృతి అందాలను దోచేసి దాచుకోవడం, నేర ఘటనలకు సాక్ష్యంగా నిలవడం, మన పూర్వీకుల ముఖాలను మనకు చూపించడం, చారిత్రాత్మక ఘటనలు ఫోటోల రూపం నిక్షిప్తం కావడం, ప్రధాన సన్నివేశాలను భావితరాలకా అందించడం లాంటి అనేక బహుళ ప్రయోజనాలను కెమెరా తీసిన ఫోటోలు కలిగి ఉంటాయి. నేడు స్మార్ట్‌ఫోన్ రాకతో కెమెరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది, ఫోటోగ్రఫీ చంటోడికి కూడా అర్థం అవుతున్నది. ఒక ఛాయా చిత్రం వేల భావాలను ప్రతిబింబిస్తుంది. కెమెరాతో ఫోటోలు తీయడం అనేది ఒక అద్భుత కళ. అలాంటి కళాకారులు తీసిన ఫోటోలకు వేల లక్షల రూపాయలు కూడా వెచ్చించి తీసుకోవడం జరుగుతుంది.నేడు డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్‌తో ఫోటోలు తీయడం, వాటికి అదనపు రంగులు అద్దడం, క్షణాల్లో సామాజిన మాద్యమ వేదికగా వేల మందికి పంపించడా సర్వసాధారణం అవుతున్నది. జాతీయ కెమెరా దినోత్సవం వేదికగా ఫోటోగ్రఫీ పోటీపడలేదు నిర్వహణ, కెమెరా ప్రాధాన్యాన్ని వివరించడం, కెమెరా రూపకర్తల్లా స్మరించు కోవడం, కెమెరా తీసే మెలకువలు తెలుసుకోవడం, కెమెరా/ఫోటో వెనుక దాగిన చరిత్రను నెమరువేసుకోవడం లాంటి కార్యక్రమాలను చేయవచ్చు. 2017 నాటికే దాదాపు 1.2 ట్రిలియన్ల డిజిటల్ ఫోటోలు అందుబాటులో ఉండవచ్చని అంచనా. ఉత్సవాలు, పండుగలు, శుభకార్యాలు, పర్యాటక సమయాలు, ముఖ్య ఘటనలు లాంటివి జరిగినపుడు ఫోటోలు తీసుకోవడం నిత్యకృత్యం అయ్యింది. అలాంటి కెమెరాలను వాడుకుంటూ, ప్రయోజనాలను పొందుతూ, మానవాళి ప్రగతికి బాటలు వేస్తూ ముందుకు సాగుదాం. మనదైన కెమెరాకు తగు మర్యాదను ఇద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ప్రతి ఇంటిపై సోలార్ తో.. విద్యుత్ బిల్లును ఆదా చేసుకోండి ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం** :పీఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండిరాప్తాడు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు పథకం పై విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే ఆదేశం ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లులను తగ్గించుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజలకు సూచించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై ఆమె విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంపై గృహ వినియోగదారులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సోలార్ ప్యానెళ్లను అమర్చుకోవడానికి అనువైన పైకప్పు ఉన్న ఇళ్లను గుర్తించాలన్నారు. గృహాలతో పాటు ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కళాశాలలు తదితర వాటిపై సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేసుకుంటే కలిగే ప్రయోజనాల గురించి వివరించాలన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించుకునేందుకు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాయితీని పొంది ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవచ్చునన్నారు. కనీసం పది చదరపు మీటర్లు లేదా వంద చదరపు అడుగుల స్థలంలో ఒక కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. నెలకు 120 యూనిట్ల విద్యుత్తును వినియోగిస్తే రూ.1000కి పైగా బిల్లు వస్తోందని. అయితే సోలార్ రూఫ్‌టాప్‌తో రూ.338కి ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. పీఎం సూర్యఘర్ యోజన కింద 2 కిలోవాట్ సామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60 శాతం, 2 నుంచి 3 కిలోవాట్ సామర్థ్యం సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40 శాతం సబ్సిడీని, 3 కిలోవాట్ వరకూ .78 వేల వరకూ కేంద్రప్రభుత్వం రాయితీగా అందిస్తుందన్నారు. ఈ పద్ధతిలో ఇంటి పైకప్పు నుంచే విద్యుదుత్పత్తి చేసుకోవచ్చని ఇంటి అవసరాలు తీరిన తర్వాత మిగిలిన విద్యుత్తుతో అదనపు ఆదాయం పొందే అవకాశం లేకపోలేదన్నారు దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, త్వరలోనే నియోజకవర్గంలో మండలాల వారిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే సునీత తెలియజేసారు.







# జాకీ స్థానంలో రేమండ్ సంస్థ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం** :330కోట్ల పెట్టుబడులతో.3వేల మందికి ఉపాధే లక్ష్యంఇచ్చిన మాట ప్రకారం గార్మెంట్స్ సంస్థను తీసుకొచ్చాంరాప్తాడును పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం.ఎమ్మెల్యే సునీత రాప్తాడు నియోజకవర్గానికి ప్రఖ్యాత గార్మెంట్స్ పరిశ్రమ రేమండ్ సంస్థ రాబోతోంది. గతంలో జాకీ పరిశ్రమ వచ్చిన ప్రాంతంలోనే ఈ పరిశ్రమ రానుందని అనంతపురం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో రాప్తాడు సమీపంలో జాకీ పరిశ్రమ స్థాపనకు ఆ సంస్థ ముందు కొచ్చిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించిన పనులు కూడా జరుగుతున్న సమయంలో అధికారం మారడంతో ఆ పనులు అక్కడితో ఆగిపోయాయన్నారు. తమకు కమీషన్లు ఇవ్వాలంటూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అతని సోదరులు జాకీ సంస్థను బెదిరించడంతో వారు హైదరాబాద్ కు వెళ్లి యూనిట్ ను ఏర్పాటు చేశారన్నారు. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో మేము మరో గార్మెంట్స్ సంస్థను తీసుకొస్తామంటూ ఐదేళ్ల పాటు కాలం గడిపారన్నారు. కానీ తాము ఎన్నికల ముందు చెప్పినట్టుగా జాకీ పరిశ్రమను తిరిగి రప్పించడం లేదా అదే స్థానంలో ఆ స్థాయికి తగ్గ పరిశ్రమను తీసుకొస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ప్రఖ్యాత రేమండ్ సంస్థ తమ యూనిట్ ను జాకీ స్థానంలో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. రాప్తాడు దగ్గర 26.87 ఎకరాలను ఎకరా రూ. 20 లక్షల చొప్పున కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం స్థిర మూలధన పెట్టుబడి (ఎఫ్సీఐ) కింద రూ.330 కోట్లను పరిగణనలోకి తీసుకుని.. దానిపైప్రోత్సాహకాలు చెల్లించేందుకు అనుమతించిందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 3వేల మందికి పరోక్షంగా మరికొన్ని వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. రేమండ్ సంస్థ రాప్తాడుకు వచ్చేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. దీంతో పాటు ఇటీవల దాదూలూరు వద్ద ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించామని. ఇక్కడికి కూడా అనేక కంపెనీలను ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. అలాగే చెన్నేకొత్తపల్లి ప్రాంతంలో కూడా 4వేల ఎకరాలు ఉందని ఇక్కడ రైతులను ఒ?ప్పించి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. ఓవైపు హంద్రీనీవా ద్వారా నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడంతో పాటు ఇంకో వైపు పారిశ్రామికీకరణ దిశగా అడుగులు వేస్తున్న ట్టు చెప్పారు. త్వరలోనే పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం చెబుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న నాలుగేళ్లలో ఇవన్నీ పూర్తి చేసే విధంగా పని చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు




# నడింపల్లి గ్రామంలో త్రాగునీటి సమస్య పరిశీలించిన ఎంపీడీవో మమతా దేవి



**అనంతపురం** :నడింపల్లి గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యపై ఎంపీడీవో మమత దేవి డిప్యూటీ ఎంపీడీవో శైలజ రాణి జనార్ధన్ తో కలిసి నడింపల్లి గ్రామానికి వెళ్లి గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు అదే విధంగా గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులు పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు కీర్తన గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రధాన రోడ్డు కి అడ్డంగా స్కూల్ బస్ పార్కింగ్..



**ఉరవకొండ** ఉరవకొండ లో వాటర్ ఆఫీస్ దగ్గర వివేకానంద స్కూల్ ఉంది ఈ వివేకానంద స్కూల్ ఉరవకొండ పట్టణ ప్రజలందరికీ తెలిసిన విషయమే .ఉరవకొండ వివేకానంద స్కూల్ బస్సులు వాటర్ ఆఫీస్ పక్కన ప్రధాన రోడ్డు కి అడ్డంగా పార్కింగ్ నిర్వహిస్తారు ఆ బస్సులు పార్కింగ్ ఉన్నందువలన ఉరవకొండ పట్టణ ప్రజలు ఇబ్బంది గురవుతున్నారు అలాగే వివేకానంద స్కూల్ వెనుక భాగంలో బస్సులు పార్కింగ్ నిలబట్టడం వలన స్కూల్ వెనుక భాగంలో ప్రజలు మూత్ర విసర్జన చేస్తున్నారు దీనివల్ల మలేరియా రోగాలు వస్తున్నాయి కావున వివేకానంద స్కూల్ యజమానంపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఉరవకొండ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి టీజీ భరత్



**కర్నూలు జిల్లా** జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి గారి అధ్యక్షతన వ్యవసాయం – అను బంధ శాఖలు, వైద్యం ఆరోగ్యం, పారిశుద్ధ్యం, విద్య తదితర అంశాల పై నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్, కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఎమ్మెల్సీ మధుసూదన్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి,జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు

# నూతన దంపతులకు అంబేద్కర్ చిత్రపటము అందజేత



**ఎమ్మిగనూరు** ఆంధ్ర ప్రదేశ్ కర్నూలు జిల్లా నందవరం మండలం హాలహర్వి గ్రామ పాస్టర్ జాన్ మోజెస్ గారి కుమార్తె ప్రేమ జ్యోతి వెడ్స్ అబ్రాహాము ల రిసెప్షన్ ఎమ్మిగనూరు టౌన్ ఉప్పరి కళ్యాణ మండపం నందు,జై భీమ్ ఎమ్మార్పీ ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించి అంబేద్కర్ చిత్రపటము అందజేసి,ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూజై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం స్థాపించినప్పటి నుంచి నేటివరకు 2361 అంబేద్కర్ చిత్రపటాలు అందజేసి రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తం గా కులమతాలకు అతీతంగా దేవుళ్ళ ఫోటోలతో సమానంగా ప్రతి ఇంటికి అంబేద్కర్ చిత్రపటాలు అందజేస్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి జాన్ మోజెస్, జై భీమ్ ఎంఆర్పిఎస్ జిల్లా కన్వీనర్,హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ సొసైటీ అధ్యక్షులు, టీడీపీ సోషల్ మీడియా ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు గందాలం మణికుమార్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ హాలహర్వి గ్రామ నాయకులు ఆనంద్ బాబు,శాంతి రాజు,పాస్టర్ గోనెగండ్ల ప్రసన్నకుమార్ కల్లుకుంటసుభాష్ తదితరులు పాల్గొన్నారు

## మహా న్యూస్ చానల్ కార్యాలయం పై దాడిని ఖండించిన రాష్ట్ర టిడిపి నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న



**అనంతపురం :** హైదరాబాదు లోని మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాల యంపై జరిగిన దాడిని రాష్ట్ర టిడిపి నాయకు లు వడ్డే సిమెంట్ పోలన్న తీవ్రంగా ఖండిం చారు.ప్రజా స్వామ్యంలో పత్రికలకు మీడియాకు ప్రత్యేక స్థానం ఉందని ఏదైనా వ్యతిరేక వార్తలు మీడియాలో వచ్చే కథనాలపై అభ్యంతరాలు ఉంటే వాటిని సంబంధిత వ్యక్తులు మీడియా ద్వారా ఖండించాలన్నారు లేదా న్యాయస్థానం ద్వారా చట్ట ప్రకారం లీగల్ గా ప్రొసీడ్ కావచ్చ ని ఇలా దాడులకు పాల్పడడం సమంజసం కాదని తెలిపారు.ఈదాడిని ప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా ఖండించాలని అందుకు కారకు లైన వారిపై ప్రభుత్వం చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర టిడిపి నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న మీడియా ద్వారా కోరారు.


# సిపిఐ మండల సమితి 9వ బహిరంగ సభను జయప్రదం చేయండి సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్ రఫీ



**అనంతపురం :** తాడపత్రి నియోజకవర్గం లోనియాడికి మండల కేంద్రంలో ఆదివారం సిపిఐ మండ ల సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని యాడికి మండల సిపిఐ కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. ఉదయము 9:30 భారీ ర్యాలీలో సిపిఐ నాయకులు సిపిఐ కార్యకర్తలు చేనేత కార్మికులు, వ్యవసాయ కూలీలు. కార్మికులు. సిపిఐ అభిమానులు.రైతులు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయ ప్రదం చేయాలన్నారు.ఈ సందర్భంగా జుటూర్ మహమ్మ ద్ రఫీ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రధాన కూడలి లోని గాంధీ విగ్రహం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి వెంగమ నాయుడు కాలనీలో బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు బహిరంగ సభకు ముఖ్య అతిథులు గా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి. తాడిపత్రి ఇంచార్జ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి. జిల్లా ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఇమామ్, సిపిఐ సీనియర్ నాయకులు ,వేములపాడు మాజీ సర్పంచ్ వీకే ప్రదీప్ రెడ్డి. సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ తాడిపత్రి నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ హాజరవుతారని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ తెలిపారు

# నేడు సిపిఐ మండల సమితి 9వ భారీ ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ**



**యాడికి :** యాడికి మండల కేంద్రంలో ఆదివారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని యాడికి మండల సిపిఐ కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. ఉదయము 9:30 భారీ ర్యాలీ లో సిపిఐ నాయకులు సిపిఐ కార్యకర్తలు చేనేత కార్మికులు, వ్యవసాయ కూలీలు. కార్మికులు. సిపిఐ అభిమానులు.రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా జుటూర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రధాన కూడలి లోని గాంధీ విగ్రహం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి వెంగమ నాయుడు కాలనీలో బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు బహిరంగ సభకు ముఖ్య అతిథులు గా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్. . వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి. తాడిపత్రి ఇంచార్జ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి. జిల్లా ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఇమామ్, సిపిఐ సీనియర్ నాయకులు ,వేములపాడు మాజీ సర్పంచ్ వీకే ప్రదీప్ రెడ్డి. సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ తాడిపత్రి నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ హాజరవుతారని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ తెలిపారు

# జూలై 9వ తేదీ దేశవ్యాప్తంగా సార్వత్రిక కార్మిక సమ్మె జయప్రదం చేయాలని కార్మిక సంఘాల పిలుపు

**ఆదోని :** ఆదోనిలో ఈరోజు మున్సిపల్ కార్యాల యం దగ్గర సిఐటియు కార్యదర్శి పీఎస్ గోపాల్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కే అజయ్ బాబు, పట్టణ అధ్యక్షులు భీమేష్, ఓబి నాగరాజు, సిఐటి యు తిప్పన్న. నాయకులు కృష్ణమూర్తి తిప్పన్నా ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జి ఎంకప్ప నాయకులు నారాయణకలిసి ఉమ్మడి సమావేశము జరిగింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమ్మెను జయప్రదం కోసం కార్మిక వర్గం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ క్రింది కార్య క్రమాలు 30వ తేదీ ప్రభుత్వ కార్యాలయాలకు సమ్మె నోటీసులు ఇవ్వడం.జూలై మూడవ తేదీ రౌండ్ టేబుల్ సమావేశం ఉంటుం ది.స్కూటర్ ర్యాలీ 7తేదీ జరపాలని దేశవ్యాప్త సమ్మె సందర్భంగా 9వ తేదీ నిరసన ర్యాలీ మంగళ ఆంజనేయస్వామి గుడి నుంచి ఉంటుంది.కావున పై కార్యక్రమాలు జయప్రదం కోసము కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులం దరూ రాష్ట్ర ప్రభుత్వం పని గంటల పెంపుకు వ్యతిరేకంగా పోరా డాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని తదితరుల డిమాండ్లపై దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం కృషి చేయవలసిందిగా పిలుపునిచ్చారు



# సునీల్ రావు రాజకీయ జీవితమే వెన్నుపోట్లమయం..

**ఎంఐఎంను విమర్శించినంత మాత్రాన బిజెపి నిన్ను మేయర్ చేయదు**
**కేవలం ఎంఐఎంను విమర్శించడం కోసం మౌత్ టాకర్ గా బిజెపి నిన్ను వాడుకుంటుంది**
**అభివృద్ధి కోసం పరితపించే ఎంఐఎంకు ఎక్కడి నుంచైనా పోటీచేసి గెలిచే సత్తా ఉంది**
**గంగుల అవిశ్వాసం పెట్టిస్తాడనే భయంతో ఎంఐఎం ముందు మోకరిల్లిన మాట మరిచావా**
**ఎంఐఎం పార్టీ చరిత్రను తెలుసుకోకుండా ఏదిపడితే అది మాట్లాడితే ఖబడ్దార్**
**ఎంఐఎం నగర సీనియర్ నేత అన్నేమల్ల సురేష్ హెచ్చరిక**



**కరీంనగర్, జూన్ 28:**-మాజీ మేయర్ సునీల్ రావు రాజకీయ జీవితం వెన్నుపోట్ల మయమని, ఎంఐఎం పార్టీని విమర్శించినంత మాత్రాన బిజెపి సునీల్ రావును మేయర్ చేయదని, ఎందుకంటే ఇతడి ఘనచరిత్ర యావత్తు రాజకీయ పార్టీల అగ్రనాయకులకు పూర్తిస్థాయిలో తెలుసని, కేవలం ఎంఐఎంను విమర్శించడానికి మాత్రమే బిజెపి ఆయనను వాడుకుంటుందని ఎంఐఎం నగర సీనియర్ నాయకుడు అన్నేమల్ల సురేష్ ఆరోపించారు. శనివారం ఎంఐఎం పార్టీ జిల్లా కార్యాలయంలో సురేష్ మాట్లాడారు. మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ల డీ లిమిటేషన్ ప్రక్రియలో ఎంఐఎం అభ్యంతరాలను తెలిపింది తప్ప ఎక్కడ తమ పార్టీకి అనుకూలంగా డివిజన్లు డిలీమిటేషన్ కాలేదన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు బిజెపి సునీల్ రావుతో కుట్రలు చేయిస్తున్నదని విమర్శించారు. ఎంఐఎం ను విమర్శిస్తే బిజెపి సునీల్ రావును మేయర్ చేయదని ఎందుకంటే ఇతడి చరిత్ర బండి సంజయ్ కి మొత్తం తెలుసన్నారు. దేశంలో ముస్లింలే లేకుంటే బిజెపికి దేశంలో స్థానం లేదన్నారు. నరేంద్ర మోడీ నుంచి మొదలుకొని బండి సంజయ్ వరకు ఇస్లాంను, ముస్లింల ను, ఎంఐఎంను విమర్శించడమే పనిగా పెట్టుకుని హిందూ, ముస్లింల మధ్య వైశమ్యాలను పెంచి, ఓట్లను దండుకోవడమే వీరి పనిగా మారిందన్నారు. దమ్ముంటే బిజెపి అభివృద్ధి ఎజెండాగా ప్రజల ముందుకు రావాలి తప్ప, కేవలం ఎంఐఎం పార్టీని విమర్శించడమే పనిగా, ప్రశాంతంగా ఉన్న కరీంనగర్లో ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తుందని దుయ్యబట్టారు. కరీంనగర్ ప్రజలు సౌమ్యులని బిజెపి నాయకుల జూటా మాటలను నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. అధికారమే పరమావధిగా చరిత్ర తెలుసుకోకుండా పుస్తకాలు చదవకుండా సునీల్ రావు ఎమ్ఐఎంలో విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్లో ఎమ్మెస్సార్ ను మొదలుకొని బిఆర్ఎస్ లో వినోద్ కుమార్ గంగుల కమలాకర్ లను వెన్నుపోటు పొడిచి, ఇప్పుడు బండి సంజయ్ ను సైతతం సునీల్ రావు చీట్ చేస్తున్నారని, ఇతడు బిజెపిలోకి వెళ్లడంతో చాలామంది ఆపార్టీ ఉన్న సీనియర్ నాయకులు నిరాశ నిస్పృహలకు లోనై ఆగ్రహం వెళ్లగక్కిన సంగతి యావన్మందికి తెలుసన్నారు. సునీల్ రావు మేయర్గా పనిచేసిన కాలంలో నాడు మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ అవిశ్వాసం పెట్టిస్తాడని భయంతో ఎంఐఎం ముందు మోకరిల్లిన మాట మర్చిపోకూడదన్నారు. ఎంఐఎం మద్దతు పొంది తీరా ఇప్పుడు విమర్శలు చేయడం అంటే కన్నతల్లి రొమ్ము గుద్దినట్లేనని అభివర్ణించారు. మేయర్ పర్సనల్ ట్యాక్స్ పేరిట కలెక్షన్ బాయ్స్ లను పెట్టుకుని ఏ అపార్ట్మెంట్లలో ఎన్ని ఒత్తుకున్నావో, ఏడాక్టర్ల దగ్గర ఎన్ని వసూళ్లు చేశావో నిరూపించాలా అని ప్రశ్నించారు. నీ రాజకీయ స్వార్థనికి నిత్యం పదవుల కోసం ప్రాకులాడే నువ్వు మొన్న కాంగ్రెస్, నిన్న బీఆర్ఎస్, నేడు బిజెపిలో చేరి ఎంఐఎంను విమర్శిస్తే నీకు పుట్ట గతులు ఉండవన్నారు.

# ఆల్ ఇండియా జూనియర్ చెస్ పోటీల పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

**కరీంనగర్ :** వేదికగా జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జూలై 12, 13 తేదీల్లో జరుగనున్న 3వ ఆల్ ఇండియా జూనియర్ చెస్ పోటీలకు సంబంధించిన పోస్టర్ ను శనివారం రోజున జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు చిన్నారుల మేదస్సు కు పదను పెట్టే క్రీడ చదరంగం అని అన్నారు. చెస్ క్రీడల్లో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. కరీంనగర్ లో జరగనున్న ఆల్ ఇండియా పోటీలను అట్టహాసంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.మూడవ సారి ఆల్ ఇండియా చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ కు జీనియస్ చెస్ అకాడమీ కోచ్, డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ వివరించారు. పోటీలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, జిల్లా క్రీడా శాఖ అధికారి





శ్రీనివాస్ గౌడ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్



రెడ్డి,రాజిరెడ్డి కాళీ చరణ్,భరద్వాజ్,సాగర్, పాల్గొన్నారు.

# కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం లో పాయి కారి ఒప్పందాలు...

**బిజెపిని అడ్డుకోవడానికి ఆ మూడు పార్టీలు ఒకటయ్యాయి...**
**మున్సిపల్ కార్పొరేషన్ ముసాయిదా, హద్దుల మార్పులు చేర్పులు వారికి అనుకూలంగా మార్చుకున్నారు..**
**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు....**



**కరీంనగర్ :** జరగబోయే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ , ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని, లోపాయి కారి ఒప్పందాలతో వ్యవహారాలు చేస్తున్నారని , నగర ప్రజానీకమంతా ఈ విషయంలో ఆలోచించాలని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. శనివారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ లో బిజెపి కున్న విశేష ప్రజాదరణ నేడు కాంగ్రెస్, బి ఆర్ ఎస్ , ఎంఐఎంలకు మింగుడు పడడం లేదన్నారు. అందుకే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని డివిజన్ల ముసాయిదా, హద్దులలో మార్పులు చేర్పులు ఆయా పార్టీలకు అనుకూలంగా చేపట్టారని ఆయన ఆరోపించారు. బిజెపిని అడ్డుకోవడానికి ఆ మూడు పార్టీలు అనేక కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నాయని ఆయన ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ లకు బిజెపిని ఎదుర్కొనే దమ్ము లేక ఎంఐఎంతో జతకట్టి ,కరీంనగర్ మేయర్ పీఠాన్ని ఎంఐఎంకు కట్టబెట్టాలనే పెద్ద కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రధానంగా గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో 70 నుంచి 80% ఓట్లు బిజెపికి రావడం హిందూ సమాజమంతా ఏకతాటిపై నిలబడాన్ని ప్రత్యక్ష పార్టీలు తట్టుకోలేకపోతున్నాయనన్నారు.ప్రధానంగా కరీంనగర్ మున్సిపల్ ముసాయిదా మార్పుల చేర్పులతో ఎంఐఎం కొన్ని స్థానాలు టిఆర్ఎస్ కాంగ్రెస్ కొన్ని స్థానాలు గెలిచి ఎంఐఎం నాయకుడికి మేయర్ కూర్చుని అప్పగించాలనే పెద్ద కుట్ర కు తెర లేపాయన్నారు. మెజారిటీ ప్రజలున్న హిందువులంతా ఈ విషయంలో సీరియస్గా ఆలోచించాలన్నారు.అధర్మంతో అక్రమాలతో.. చాట్ మటుగా జట్టు కట్టి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఎలాగైనా కైవసం చేసుకోవాలని ఆ మూడు పార్టీలు ప్రయత్నిస్తు న్నాయన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కి నగరంలో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఆ మూడు పార్టీలు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయనన్నారు.నగర హిందూ ప్రజలంతా ఒక్కసారి ఆలోచించాలని, కరీంనగర్ భవిష్యత్తుప్రగతి కచ్చితంగా ప్రజల నిర్ణయంతోనే ఆధారపడిముడిపడి ఉంటుందని తెలిపారు. ఆ మూడు పార్టీల కుట్రలను గమనించాలని, ధర్మ మార్గంలో నడిచే బిజెపికి అండగా నిలవాలని కోరారు.మున్సిపల్ కార్పొ రేషన్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలే అవకాశం ఉందని,రాష్ట్ర ప్రభుత్వం చేయించు కున్న సర్వేలో టిఆర్ఎస్కు, కాంగ్రెస్కు సీట్లు రావడం లేదని, బిజెపికే ఎక్కువ స్థానాలు వస్తాయని వాళ్లకు నివేదిక అందిందన్నారు. అందుకనే రాత్రికి రాత్రి ఎంఐఎం పెద్దలు కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకున్నారనీ,ఎందుకు బిఆర్ ఎస్ నాయ కులు కూడా సంపూర్ణ సహకారాన్ని రాత్రికి రాత్రి అందించారనీ తెలిపారు. ఎంఐఎం కుట్రలకు,బీఆర్ఎస్ కుతంత్రాలకు..కాంగ్రెస్ క్రూర నిర్ణయాలకు ప్రజలు తగిన బుద్ధి,గుణపాఠంచెప్పాలని పేర్కొన్నా రు. కరీంనగర్ బల్దియా ఆ మూడు పార్టీల కబంధ హస్తాల్లో చిక్కకుండా రక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## సైంటిస్ట్ రాధాకృష్ణ శర్మ జ్ఞాపకార్థం చామలేడు పాఠశాలలో బ్యాగులు,పెన్నులు పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు శివాజీ శర్మ





**గుర్రంపోడు:జూన్ 28,** :నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం చామలేడు ప్రభుత్వ పాఠశాలలో తన అన్న సైంటిస్ట్ అన్నెపర్తి రాధా కృష్ణ జ్ఞాపకార్థం కాంగ్రెస్ పార్టీ మం డల నాయకులు శివాజీ శర్మ శనివారం విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మండల విద్యాధికారి నోముల యాదగిరి,ఎస్సై పసు పులేటి మధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మారం జగదీష్ రెడ్డి , లక్ష్మి, పద్మ ,చైర్మన్ నవ్య, మాజీ చైర్మన్ దోటీ శంకర్, పెద్ద మల్లయ్య, మణి సూధన్, దోటి గణేష్, రామచంద్రం, బొడ్డుపల్లి వేణు, మామిడి పెద్దులు, కట్ట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లింగగిరి గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్ రావు సంతాప సభ ఏర్పాటు

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**చెన్నారావుపేట: 28 జూన్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, లింగగిరి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత దొడ్డ మోహన్ రావు మృతి పట్ల శనివారం వారి స్వగ్రామంలో సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: నర్సంపేట ప్రాంత ప్రజలు గర్వపడేలా గొప్ప దాతగా, పారిశ్రామికవేత్తగా ఎదిగిన దొడ్డ మోహన్ రావు జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని, తను పుట్టి పెరిగిన గ్రామా, ప్రాంతా ప్రజల ఆకాంక్షమేరకు ఎన్నో సేవా, అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించారని, ఆధ్యాత్మిక, భక్తీ భావాన్ని కలిగించే గొప్ప ఆలయాలను శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం, శ్రీ రామ లింగేశ్వర ఆలయలను నిర్మించి శాశ్వతంగా ఈ ప్రాంత ప్రజల మదిలో స్థిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.నియోజకవర్గ ప్రజల వైద్య సేవలకోసం నిర్మించిన మెడికల్ కళాశాలకు 20 ఎకరాల స్థలాన్ని దాతగా అందించినట్లు తెలిపారు.ఎందరో పేద విద్యార్థుల చదువులకోసం ఆర్థిక సహాయం అందించారని, కరోనాతో చనిపోయిన పేద కుటుంబలను ఆదుకున్నారని గుర్తు చేశారు.దాతగా మోహన్ రావు ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండలం నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డ మోహన్ రావు జ్ఞాపకార్థంగా మొక్కను నాటిన మాజీ ఎమ్మెల్యే

**గ్రీన్ ఇండియా ఛాలెంజ్**
**వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో**



**చెన్నారావుపేట: 28 జూన్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, లింగగిరి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత దొడ్డ మోహన్ రావు సంతాప సభను శనివారం వారి స్వగ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం మోహన్ రావు జ్ఞాపకార్థంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గ్రామంలోని లింగయ్య ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో మర్రి మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి బాల్నే వెంకన్న, మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్, స్థానిక లింగగిరి ఎంపీటీసీ రాజన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు శ్రీనివాస్, మండల సోషల్ మీడియా బోడ మురళి నాయక్, మండల నాయకులు కొండవీటి ప్రదీప్ కుమార్, అనుముల కుమార్ స్వామి, కుండే మల్లయ్య, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ రవి, దాసరి రాము, సదబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడి చేస్తే సహించేది లేదు

**మీడియా మీద గుండాయిజం ఏమిటి**
**మీడియా రంగ స్వేచ్ఛను హరించిన గత పాలకులు**
**నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం**



**షాద్ నగర్ జూన్28:**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ విషయంలో వార్తలు ప్రచురిస్తున్నారని అక్కసుతోనే బిఆర్ఎస్ శ్రేణులు మహా న్యూస్ కార్యాలయంపై దాడి చేసి విధ్వంసం సృష్టించడాన్ని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం, ప్రింట్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు కొనియాల భాస్కర్, కార్యదర్శి దన్నారం రమేష్ లు తీవ్రంగా ఖండించారు. ప్రచురించే వార్త కథనాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ప్రజాస్వామ్యంలో స్పందించి తీరు ఇది కాదని, తమపై వచ్చిన ఆరోపణలను మీడియా ముఖంగా ఖండించడం లేదంటే న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి ఉంటుంది.. కానీ మందబలం, డబ్బు బలం ను పోగేసుకొని ఫోర్త్ ఏస్టేట్ పై దాడికి పాల్పడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి మీడియా స్వేచ్ఛను పూర్తిగా భరించి వేశారని, ఇప్పుడు ఉన్న వార్తలను ప్రచురిస్తుంటే గుండాయిజం చేయడమే కాకుండా దాడులు చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఏ రాజకీయ పార్టీ అయినా, ఎవరైనా సరే మీడియా మీద దాడి చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అని భావిస్తున్నామని తెలిపారు. మహా న్యూస్ పై దాడికి పాల్పడ్డ నిందితులపై కఠిన చర్యలు తీసుకొని భారతదేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఎంతైనా ఉందని పేర్కొన్నారు. మరో మారు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మహా న్యూస్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

**న్యూస్ ఛానల్ ఆఫీసులపై దాడి పత్రికా స్వేచ్ఛను హరించడమే**
**ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియాకు మీరు ఇచ్చే విలువ ఇదేనా**
**ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి మీడియానే కదా**
**మహా న్యూస్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్న**
**టియూడబ్ల్యూజే ఐజేయు మఫిషియల్ కమిటీ రాష్ట్ర కన్వీనర్**
**గుడిపల్లి శ్రీనివాస్ ఏ పేపర్ శ్రీను**



**షాద్ నగర్ జూన్28:**ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పనిచేసే మీడియా కార్యాలయాలపై అమానుషంగా దాడి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని, మహా న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టి యు డబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మఫిషియల్ కమిటీ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ తెలిపారు. మహా న్యూస్ కార్యాలయం పై జరిగిన దాడి సందర్భంగా గుడిపల్లి శ్రీనివాస్ ఇంకా మాట్లాడుతూ కష్టనష్టాలకోర్చి, వ్యయ ప్రయాసల కోర్చి, నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా చేస్తూ, ప్రజా సంక్షేమాలను గాలికి వదిలి దుష్ట రాజకీయాలు చేసే రాజకీయ నాయకుల బండారాలు బయట పెడుతూ, తమ జీవితం గురించి ఆలోచించకుండా ఎదుటివారి జీవితాలు బాగుండాలనే తపనతో 24 గంటలు పనిచేసే మీడియాపై గుండాల్లాగా దాడి చేయడం చాలా హేయమైన పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు. మీడియాపై దాడి చేయడం చాలా హేయమైన చర్య అంటూ, ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛను హరించడమే, ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేసే వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని, లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. మహా న్యూస్ పై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే ప్రభుత్వం వారిని వదల వద్దని, వారిని పటు ట్టకుని కఠినంగా శిక్షించాల్సిందేనని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మీడియాపై గౌరవం ఉన్నవారు, ప్రజాస్వామ్యవాదులు, ప్రభుత్వ పెద్దలు తక్షణమే స్పందించి, పోలీసు అధికారులు కూడా తక్షణమే స్పందించి దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మఫిషియల్ కమిటీ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ కోరుతున్నారు.

## మరిపెడ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వీడాలి గంగుల వెంకటేష్ డిమాండ్ చేశారు



**మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపురం లో వీధి దీపాలు గత మూడు నెలల నుంచి మరిపెడ మున్సిపాలిటీ అధికారులకు పలుమార్లు వీధి దీపాలు వెలగడం లేదని ఎన్నిసార్లు చెప్పిన పెడచెవిన పెడుతున్న మున్సిపాలిటీ అధికారులపై తక్షణమే జిల్లా ఉన్నత అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి మున్సిపాలిటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని గంగుల వెంకటేష్ డిమాండ్ చేశారు లేనియెడల కాలనీవాసులతో మున్సిపాల్టీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు డిమాండ్ చేశారు గంగుల వెంకటేష్ మాట్లాడుతూ రాత్రి పూట ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది.రాత్రి వేళన పాములు, తేళ్లు లాంటి విష పురుగులు బయటికి వస్తున్నాయి. రాత్రి సమయంలో వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే వీధి ప్రజలు జంకుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మున్సిపాలిటీ కమిషనర్ వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గంగుల వెంకటేష్ కాలనీవాసులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జినక సువర్ణ, గంగుల లక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం పథకాలను వినియోగించుకోవాలి : పద్మారావు

**వేడంగిలో విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేసిన పద్మారావు**



**పోడూరు మే- 28 :**కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు వినియోగించు కోవాలని బిజెపి పాలకొల్లు నియోజకవర్గ కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు అన్నారు. పోడూరు మండలంలోని వేడంగి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం పిఎంసీ సభ్యులు,కూటమి నాయకులు, గ్రామ ప్రముఖులతో కలసి యూనిఫామ్ ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాలకొల్లు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు మాట్లాడుతూ విద్యార్థులు కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలన్నింటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పాఠశాలకు బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యాభివృద్ధి కి తమ వంతు కృషి చెయ్యాలన్నారు. పాఠశాల లో విద్యార్థులచేరిక పట్ల ఎంతో శ్రద్ధ వహిస్తూ పాఠశాల స్థాయిని పెంచటానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు పెద్దిరాజును ఆయన అభినందించారు. టీడీపీ నాయకులు కొట్టి రామం మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల అభ్యున్నతికి విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకువస్తూ విద్యా వ్యవస్థ ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు కొండేటి ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ యడ్ల ప్రసాద్ టిడిపి, జనసేన నాయకులు కొల్లు వెంకట్రావు దుప్పనపూడి సూర్య చంద్రరావు చెల్లబోయిన వెంకటేశ్వరరావు పోడూరి అనిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి పెద్దిరాజు పేరెంట్స్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుడికి వెళ్లొచ్చేటప్పుడు చేయకూడని 3 తప్పులు దోషాలు అధికం



గుడికి వెళ్లొచ్చినప్పుడు మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ఆధ్యాత్మిక తన్మయత్వంలో మునిగి పోతాం. ఓ పాజిటివ్ ఎనర్జీ ఆవరిస్తుంది. గుడిలో అర్చకులు చదివే వేదమంత్రోచ్ఛారణలు, ఘంటానాదం.. ఆనందాన్ని ఇస్తుంది. భగవంతుడికి ఇష్టమైన నైవేద్యాలు సమర్పించడం, హారతిని కళ్లకు అద్దుకోవడం వంటివి భక్తిశ్రద్ధలతో చేస్తుంటాం.దేవాలయం నుండి తిరిగి వచ్చేటప్పుడు చేయకూడని 3 పొరపాట్లు తిరిగి వస్తున్నప్పుడు మనకు తెలియకుండానే కొన్ని పొరపాట్లు చేస్తుంటాం. వీటి వల్ల దోషం వాటిల్లే అవకాశం ఉంది. ఆ పొరపాట్లు ఏమిటో తెలుసుకుని వాటిని నివారించాలి. 1. తిరిగి వస్తుంటే గంట కొట్టకూడదు సాధారణంగా మనం గుడికి వెళ్ళినప్పుడు లోపలికి వెళ్లే ముందు గంట కొడతాం. కాని తిరిగి వస్తున్నప్పుడు కూడా చాలామంది గుడి గంటను కొడుతుంటారు. అలా చేయడం సరైనది కాదు. గుడిలోకి ప్రవేశించేటప్పుడు గంట కొడితే మన జీవితంలోకి సానుకూల శక్తి వస్తుందని, ప్రతికూల శక్తి నశిస్తుందని నమ్ముతారు. తిరిగి వస్తున్నప్పుడు గంట కొడితే, ఆ సానుకూల శక్తి అక్కడే ఉండిపోతుంది. కాబట్టి, ఈ పొరపాటు చేయకూడదు. 2. గుడి నుండి ఖాళీ చేతులతో రాకూడదుగుడికి వెళ్లేటప్పుడు పూలు, పండ్లు, అగరబత్తులు, నైవేద్యాలను వెంట తీసుకు వెళ్తాం. వాటిని దేవుడికి సమర్పిస్తాం. అయితే గుడి నుండి తిరిగి వచ్చేటప్పుడు ఖాళీ చేతులతో రాకూడదు. కనీసం కొన్ని పువ్వులు లేదా ప్రసాదం తీసుకుని రావాలి. శివుడికి నీళ్లు సమర్పిస్తే అందులోంచి కొద్దిగా ఇంటికి తీసుకురండి. గుడి నుండి ఖాళీ చేతులతో రావడం శుభప్రదంగా భావించరు. 3. వెంటనే కాళ్ళు కడుక్కోకూడదుచాలామంది గుడి నుండి రాగానే కాళ్లు, చేతులు కడుక్కుంటారు. మీరు కూడా ఇలా చేస్తుంటే కాస్త జాగ్రత్తగా ఉండండి. అలా చేయడం మంచిది కాదు. కాళ్లు గనుక మురికిగా ఉంటే వాటిని గుడ్డతో తుడుచుకోవచ్చు. అంతేగానీ నీటితో కడగకూడదు. కాసేపు ఆగిన తర్వాత శుభ్రం చేసుకోవచ్చు. గుడి నుండి వచ్చిన వెంటనే కాళ్లు చేతులు కడుక్కోకపోతే గుడిలోని సానుకూల శక్తి కొంతసేపు మీలో ఉంటుంది. దీనివల్ల మీరు సానుకూలంగా ఉంటారు. ఇంటి వాతావరణం కూడా బాగుంటుంది. వీటిని నివారించుకోవడం వల్ల దేవాలయానికి వెళ్ళినప్పుడు భక్తి శ్రద్ధలతో దేవుడిని పొందవచ్చు.

## జులైలో ఈ రాశులకు ధనలక్ష్మీ కటాక్ష ప్రాప్తిరస్తు



గ్రహాలు నిర్దిష్ట సమయంలో ఒక రాశి నుంచి మరో రాశికి సంచారం చేస్తుంటాయి. ఇలా సంచారం చేసే క్రమంలో మంచి ఫలితాలతోపాటు చెడు ఫలితాలను కూడా వారి కర్మల ప్రకారం ప్రసాదిస్తుంటాయి. అందుకే అన్నీ మంచి పనులే చేయాలి. పుణ్యకార్యాలు చేయాలి. కర్మల ప్రకారం ఫలితాలనిచ్చే శనిదేవుడు, దేవతల గురువైన బృహస్పతి కలుస్తున్నారు. దీనివల్ల సరికొత్తగా సంయోగం ఏర్పడి కొన్ని రాశులవారికి అద్భుతమైన ప్రయోజనాలను తెస్తోంది. ఆయా రాశుల వివరాలను తెలుసుకుందాం.వృషభ రాశిజీవిత భాగస్వామితో అనుబంధం బలపడుతుంది. ఇద్దరూ అన్యోన్యంగా ఉంటారు. జీవిత భాగస్వామి సలహా సంప్రదింపులతో చేసే పనులవల్ల ఆర్థికంగా మంచి లాభాలు కలుగుతాయి. సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. ఆర్థికంగా మంచి స్థాయికి చేరుకుంటారు. ఉద్యోగంతోపాటు పెట్టుబడులద్వారా మంచి లాభాలను అందుకోనున్నారు.కొత్తగా ఇల్లు కొనాలనుకుంటున్నవారికి వారి కల నెరవేరుతుంది. భూమికి సంబంధించి అద్భుత యోగం ఈ రాశివారికి ఉంది. బ్యాంకులో డబ్బులు పెరుగుతాయి. కెరీర్ పరంగా కొత్త స్థాయికి చేరుకుంటారు. ఇప్పటివరకు అనుభవించిన కష్టాల నుంచి బయటపడతారు.ఆర్థికంగా వీరి పరిస్థితి బలంగా మారుతుంది. గతంలో కంటే ఇప్పుడు సంతోషంగా ఉంటారు. కెరీర్ లో మంచి వృద్ధి సాధిస్తారు. దీనికి కారకుడు గురువు. కొత్తగా ఉద్యోగం మారాలనుకుంటున్నవారికి ఇది మంచి సమయం. మంచి అవకాశాలు తులపు తడతాయి. వీటిని సద్వినియోగం చేసుకుంటే మంచి భవిష్యత్తు సొంతమవుతుంది.ధనుస్సు రాశిఆర్థికంగా గతంలో కంటే ఇప్పుడు బాగా మెరుగవుతారు. శారీరకంగా, మానసికంగా మంచి ఆరోగ్యంతో ఉంటారు. దాంపత్య జీవితం అన్యోన్యంగా సాగుతుంది. వివాహం కానివారికి వివాహం కుదురుతుంది. పిల్లలవల్ల సంతోషం కలుగుతుంది. కెరీర్ పరంగా మంచి స్థాయికి చేరుకుంటారు.

## శుక్రుడి దయతో నక్కతోక తొక్కే లక్కీ ఫెలోస్ వీరే

సంపదలకు, విలాసాలకు అధిపతి అయిన శుక్రుడు తన సంచార సమయంలో కొన్ని రాశులవారికి శుభ ఫలితాలను ఇస్తాడు. వేద జ్యోతిష్య శాస్త్రంలో శుక్రుడు నవగ్రహాలలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకొని ద్వాదశ రాశుల వారి జీవితాలలో తన ప్రభావాన్ని చూపిస్తున్నాడు.శుక్ర సంచారం.. మాలవ్య రాజయోగంఅటువంటి శుక్రుడు జూన్ 29వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల 15 నిమిషాలకు వృషభ రాశిలోకి సంచారం చేస్తున్నాడు. వృషభ రాశిలో శుక్ర సంచారంతో మాలవ్య రాజయోగం ఏర్పడుతుంది. దీంతో కొన్ని రాశుల వారు అదృష్టాన్ని చూడబోతున్నారు. శుక్ర సంచారం కారణంగా నక్కతోక తొక్కే ఆ రాశుల గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం.శుక్ర సంచారం కారణంగా ఏర్పడే మాలవ్య మహా పురుష రాజయోగం మిధునరాశి జాతకులను కోటీశ్వరులుగా మారుస్తుంది. మిధునరాశి జాతకులు ఉద్యోగాలు చేసేవారు ఈ సమయంలో పురోగతి సాధిస్తారు. వర్తక వ్యాపారాలు చేసే వారికి లాభాలు వస్తాయి. మిధున రాశి వారి వైవాహిక జీవితం బాగుంటుంది. కుటుంబంలో శుభకార్యాలు నిర్వహిస్తారు. జీవిత భాగస్వామి నుంచి మిధునరాశి వారికి మద్దతు లభిస్తుంది. భూములు, ఆస్తులు, వాహనాలు కొనుగోలు చేయడానికి ఇది శుభ సమయం.సింహరాశిశుక్ర సంచారం కారణంగా ఏర్పడే మాలవ్య మహాపురుష రాజయోగం తో సింహరాశి జాతకులకు కలిసి వస్తుంది. సింహరాశి జాతకులు ఈ సమయంలో చేసే ప్రతి పని వీరికి అదృష్టాన్ని తెచ్చిపెడుతుంది. పోటీ పరీక్షల కోసం కష్టపడే విద్యార్థులు ఆర్థిక పురోగతి పొందుతారు.



## ఈ రాశులకు తిరుగులేని రాజయోగం

28 జూన్ 2025, మీకు ఎలాంటి ఫలితాలను ఇవ్వబోతోంది? మీ జీవితంలో ఆనందం, విజయం, ప్రేమ, లేదా కొన్ని సవాళ్లు ఎదురుకానున్నాయా? మీ భవిష్యత్తును ప్రభావితం చేసే గ్రహాల కదలికలు మీ రాశిపై ఎలాంటి ప్రభావం చూపుతాయో ఇక్కడ తెలుసుకోండి.ప్రతి రాశికి సంబంధించిన పూర్తి వివరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు , ఎదురయ్యే శుభ, అశుభ ఫలితాలు క్రింద ఇవ్వబడ్డాయి.ఈ రోజు మీకు అనుకూలంగా ఉంటుంది. మీరు చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆర్థికంగా లాభపడతారు. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు. ఆరోగ్యం బాగుంటుంది. కొత్త పెట్టుబడులకు ఇది మంచి సమయం.(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు)ఈ రోజు మీకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. కొన్ని పనులలో ఆటంకాలు ఎదురైనా, వాటిని అధిగమిస్తారు. ఆర్థికంగా కొద్దిపాటి ఒత్తిడి ఉండవచ్చు. తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి. (మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)ఈ రోజు మీకు అద్భుతంగా ఉంటుంది. వృత్తిలో పురోగతి ఉంటుంది. కొత్త అవకాశాలు వస్తాయి. ఆర్థికంగా స్థిరపడతారు. ప్రేమ సంబంధాలకు మంచి రోజు. కుటుంబంలో శుభకార్యాలు జరిగే అవకాశం ఉంది.ఈ రోజు మీరు కొన్ని సవాళ్లను ఎదుర్కొంటారు. అనవసర ఖర్చులు పెరగవచ్చు. ఆరోగ్య సమస్యలు కొద్దిగా ఇబ్బంది పెట్టవచ్చు. తొందరపడి ఎవరినీ నమ్మకండి. ఆధ్యాత్మిక చింతన మీకు ప్రశాంతతను ఇస్తుంది.ఈ రోజు మీకు సానుకూలంగా ఉంటుంది. పనులలో విజయం సాధిస్తారు. ఆర్థికంగా లాభపడతారు. సామాజిక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటారు. గౌరవం పెరుగుతుంది. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది.ఈ రోజు మీకు సాధారణంగా ఉంటుంది. ఉద్యోగంలో కొద్దిపాటి మార్పులు ఉండవచ్చు. ఆర్థికంగా స్థిరత్వం ఉంటుంది. కుటుంబ సభ్యులతో చిన్నపాటి గొడవలు రావచ్చు. ఓర్పుతో వ్యవహరించండి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి.ఈ రోజు మీకు అదృష్టం కలిసి వస్తుంది. కొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి ఇది మంచి సమయం. ఆర్థికంగా పురోగతి సాధిస్తారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## గుడ్‌న్యూస్.. వ్యవసాయ కూలీల ఖాతాల్లోకి రూ.6,000



**హైదరాబాద్: జూలై 28,**
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పెండింగ్ నిధుల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పేందుకు సిద్ధ మైంది. జులై మొదటి వారంలో పెండింగ్ నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం.రైతులకు పెట్టుబడి సాయం అందించిన ప్రభుత్వం.. ఇప్పుడు భూమి లేని వ్యవసాయ కూలీలకు ఆర్థిక సాయం చేసే అంశంపై ఫోకస్ పెట్టింది. ఈ పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏటా రెండు విడతల్లో రూ.12 వేలను ప్రభుత్వం అందిస్తోంది. ఇప్పటికే మొదటి విడతలో 83,887 మందికి రూ.6 వేల చొప్పున జమ చేసింది. మిగిలిన 4,45,304 మందికి రూ.261 కోట్లు విడుదల చేయనుంది.దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ఉండి, కనీసం 20 పని దినాలు పూర్తి చేసిన వారు ఈ పథకానికి అర్హులు. రాష్ట్ర వ్యాప్తంగా 5,19,191 మంది ఈ పథకానికి అర్హులని ప్రభుత్వం ఇప్పటికే తేల్చింది. ఇక ఇటీవల రైతు భరోసా చెల్లింపులను ప్రభుత్వం 9 రోజుల్లోనే పూర్తి చేసింది. ఈ క్రమంలో ఆత్మీయభరోసా పెండింగ్ నిధులు విడుదల చేయాలనే ప్రతిపాదన వచ్చి ంది. పంచాయతీ ఎన్నికలకు కసరత్తు జరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా చెల్లిస్తే బాగుంటుందని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం.

## తెలంగాణ రాష్ట్రంలోజులై ఒకటి నుంచి నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్




**హైదరాబాద్ : జూలై 28,**
తప్పిపోయిన పిల్లలు, అనాథలు, అక్రమ రవాణా చేయబడుతున్న పిల్లలను గుర్తించి పునరావాసం కల్పించడమే లక్ష్యంగా ఆపరేషన్ ముస్కాన్ అమలు చేస్తా రు.రాష్ట్ర వ్యాప్తంగా 706 పోలీస్ సిబ్బంది, 121 సబ్ డివిజనల్ పోలీస్ బృందాలు ఏర్పాటయ్యాయి.ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్ ను అడిషనల్ డీజీపీ చారు సిన్హా రిలీజ్ చేసినార

## జగన్‌పై కేసు మానవ తప్పిదం వల్లే ప్రమాదం




**ఆంధ్రప్రదేశ్ : జూన్ 28,**
దళితుడు చీలి సింగయ్యను బలి తీసుకున్న జగన్ ఏపీ40 డీహెచ్ 2349 వాహనాన్ని రవాణా శాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు. పోలీసుల వినతి మేరకు ఎంవీఐ గంగాధరప్రసాద్ సిబ్బం దితో వచ్చి వాహనాన్ని నడిపి తనిఖీ చేశారు. బ్రేకులు పని చేస్తున్నాయని, కండిషన్ బాగానే ఉందని తేల్చారు. వాహనం ఫిట్నెస్ బాగానే ఉందని, మానవ తప్పిదం వల్లే ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. ప్రమాదం జరిగాక కూడా దానిలో ప్రయాణించిన విషయాన్ని గుర్తు చేశారు.

## పాప పుట్టినరోజుకు మొక్కలు బహుకరించిన ప్రకృతి ప్రేమికుడు మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ కు 20 మొక్కలు బహుకరణ



**మేళ్లచెరువు :జూన్ 28,**
:సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో 10వ తరగతి చదువుతున్న దామెర్ల బిందు శ్రీ పుట్టినరోజు సందర్భంగా సామాజిక కార్యకర్త, ప్రకృతి ప్రేమి కుడు దామెర్ల అంజి స్థానిక మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ కు మొక్కలు బహుకరించి నాట డం జరిగింది. ఈ కార్యక్రమంలో మేళ్ల చెరువు స్టేషన్ ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ బిడ్డల పుట్టినరోజు వేడుకకు, పెళ్లిరోజు సందర్భముగా తలా ఒక మొక్క నాటాలని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఇదే విధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మొక్కలు నాటాలని దామెర్ల అంజికి సూచించారు. మొక్కలను బహుకరించిన ప్రకృతి ప్రేమికుడు దామెర్ల అంజికి అభినందనలు తెలియజేశారు. అనంతరం పోలీస్ సిబ్బందితో ఎస్సై పరమేష్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతి చెందిన స్వప్న కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

**ధర్నాకు దిగిన బిఆర్ఎస్ నాయకులు, గ్రామ యువకులు**
**తహసిల్దార్ హామీతో సర్దుబాటు జరిగిన ధర్నా**




**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : జూన్ 28,**
సిర్పూర్ నియోజకవర్గం లోని బెజ్జూర్ మండలం మర్థిడి గ్రామానికి చెందిన కుమ్మరి సప్న జూన్ 24వ తేదీన మంచిర్యాలలోని గురుకుల వసతిగృహం మూడవ అంతస్తు నుండి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో ఆమెను మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ 26వ తేదీన స్వప్న మరణించడం జరిగింది. అనంతరం మృతదేహాన్ని పోలీసు బందోబస్తుతో వారి స్వగ్రామమైన మర్తిడికి తరలించారు. స్వప్న మృతికి గల కారణాలు తెలియకపోవడంతో అనుమానాస్ప దంగా ఉందంటూ నియోజకవర్గం లోని బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ యువకులు మృతదేహం వద్ద చేరుకొని ధర్నాకు దిగారు. స్వప్న మృతికి కారణాలు తెలుపాలంటూ, అదేవిధంగా వారి కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, మూడు ఎకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. ధర్నా ఉధృతం అవడంతో అక్కడ ఉన్న పోలీస్ బలగాలు కలెక్టర్ తో మాట్లాడి బెజ్జూర్ మండలం కి చెందిన తాహసిల్దార్ రామ్మోహన్ ని రప్పించడం జరిగింది. అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు చర్చలు జరిపి కుటుంబంలో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇప్పిస్తామని, స్వప్న కుటుంబాన్ని ఆదుకుంటామని తెలపడంతో ధర్నా సర్దుమనిగింది.ఈ కార్యక్రమంలో కౌటాల సీఐ, సిర్పూర్, కౌటాల,బెజ్జూర్, దహేగాం ఎస్ఐలు, బి ఆర్ ఎస్ నాయకులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి గ్రామ కమిటీ ఎన్నిక

**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ**
**చింత వినయ్ బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు**



**గరిడేపల్లి : జూన్ 28, :** జులై 7,న ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31 సంవత్సరాలు నిండినందువలన గరిడేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నికకు ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ విచ్చేసి మాట్లాడారు సూర్యాపేట జిల్లాలోని గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను నిర్మించి గ్రామాలలో పెద్ద పండుగగా నిర్వహించాలని తెలిపారు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం ఫలితమే మాదిగ జాతికి గౌరవం తెచ్చిపెట్టడం భారతీయ దేశంలోని ఎక్కడలేని సంక్షేమ పథకాలు ప్రభుత్వాలతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రంలో అమలు పరిచేలా చేశారని తెలిపారు.ఈ సమావేశం కొత్తపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.గరిడేపల్లి గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడు పిట్ట వెంకటేష్ మాదిగ ఈ సమావేశంలో పాల్గొన్నవారు లక్షల వేల గొంతుల సూర్యాపేట జిల్లా ఇన్చార్జ్ కోట వీరస్వామి మాదిగ గరిడేపల్లి మండలం ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు కుర్రి వెంకన్న మాదిగ గరిడేపల్లి గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షునిగా పిట్ట వెంకటేష్ నరసయ్య మాదిగ ను ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా బొజ్జ వెంకటేష్ , ప్రధాన కార్యదర్శిగా పిట్ట నాగరాజ్‌మైసయ్య, సహా య కార్యదర్శి కొత్తపల్లి మైసయ్య , కోశాధికారి మచ్చ నరసింహ ( ఆదాం ), సోషల్ మీడియా ఆర్గనైజర్ గా పిట్ట రాజేష్, పిట్ట గురేష్ , కోఆర్డినేటర్ పిట్ట వీరేందర్ నాగరాజు, గౌరవ అధ్యక్షులుగా మచ్చ హుస్సేన్ గురవయ్య,,కొత్తపల్లి పెద్ద సైదులు,మచ్చ పాపులుసైదులు, నందిపాటి చిన లచ్చయ్య, మచ్చ మట్టయ్య, రెడపంగు సైదులు, మచ్చ గురవయ్య నాగయ్య,, పిట్ట నాగరాజ్‌సైదులు, గౌరవ సలహాదారులుగా బుడిగ వెంకన్న, రాయబారపు భార్గవ్, నకిరేకంటి రవి,మచ్చ గురేష్‌సైదులు, పిట్ట శ్రీనివాస్‌బక్కయ్య, పిట్ట రామకృష్ణ, మాచర్ల కనక య్య,మచ్చ నాగార్జున, మచ్చ సురేష్,నంద్రు రాజారత్నం, కమిటీ సభ్యులుగా ఆలంపల్లి శేఖర్ , కొత్తపల్లి పవన్, పిట్ట గోపి శ్రీను, మాతంగి ప్రదీప్,నందిపాటి వంశీ, మాచర్ల వీరస్వామి, పిట్ట అనిల్, మచ్చ వేణు, నెమలి శ్రీనాథ్, చందాల సైదులు లను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మేధావులు, యువకులు, మహిళలు,విద్యార్థులు మొదలైన వారు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతూ పట్టుబడ్డ ఎనిమిది మంది వ్యక్తులు



**హనుమకొండ: జూన్ 28,**
విశ్వసనీయ సమా చారంతో మచిలీ బజార్ ఏరియాలో ఒక ఇంటి ఆవరణలో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను పట్టుకున్నట్టు హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. వారి దగ్గర నుండి ఏడు సెల్ ఫోన్లు 13,020 రూపాయలను, ప్లే కార్డ్స్ ను స్వాధీన పరచు కోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ శివ కుమార్ మాట్లాడుతూ చాలామంది ప్రజలు ఇట్టి జూదానికి మద్యానికి బానిసై అప్పుల పాలై కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.వీరిని పట్టుకున్న ఎస్ఐ కిషోర్, సిబ్బందినిసీఐ అభినందించారు.

# అర్హులందరికీ రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అందించాలి

**రేషన్ డీలర్లు తక్కువ తూకంతో పంపిణీ చేస్తున్న పట్టించుకోని అధికారులు**
**నగర ప్రజల సీజనల్ సమస్యలను పరిష్కరించాలి**
**ఎం సి పి ఐ (యు)పార్టీ వర్ధన్నపేట సహాయ కార్యదర్శి ఉడుత గణేష్**



**వర్ధన్నపేట ప్రతినిధి : జూన్ 28,** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎం సి పి ఐ (యు) వర్ధన్నపేట సహాయ కార్యదర్శి ఉడుత గణేష్ డిమాండ్ చేశారు. ఎం సి పి ఐ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వర్ధన్నపేట తాహసిల్దార్ విజయ్ సాగర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి ఈ సందర్భంగా ఉడుత గణేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. పేదలు నివాస స్థలాల పట్టాలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ఫలితం శూన్యమన్నారు. అధికార పార్టీకి అన్ని పథకాలు వర్తిస్తున్నాయి అర్హులైన వారిని లెక్క చేయడం లేదు.రేషన్ షాపుల్లో బియ్యం లోకొలతలు తక్కువగా ప్రజలకు పంపిణీ చేస్తున్న పట్టించుకోని అధికారులు. రామవరం నీకి బస్సు సౌకర్యం లేదు. ఇట్టి విషయంలో గ్రీవెన్స్ లో చాలా ఫిర్యాదులు చేసిన పట్టించుకోని ప్రభుత్వం . వందలాదిమంది వృద్ధులు వికలాంగులు వితాంతువులు పెన్షన్లకు అర్హులై ఉన్న దరఖాస్తులు చేసుకున్న మంజూరీ చేయకపోవడం అన్యాయం అన్నారు. వర్షాకాల సీజన్ ప్రారంభం కావడంతో నగరంలో అనేక కాలనీలు సరైన డ్రైనేజీ లేక వరద నీటితో బురద పేరుకొని ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే లేదని పేదల కాలనీలో సరైన పారిశుద్ధ్యం లేక దోమలు ఈగలు క్రిమి కీటకాలతో అవస్థలు పడుతూ రోగాల బారిన పడుతున్న కనీసం వైద్య శిబిరాలు సైతం ఏర్పాటు చేయకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా పాలకులు వరంగల్ నగర ప్రజల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రజలందరికీ వర్తింప చేయాలని లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని గురికాక తప్పదని ప్రజలే బుద్ధి చెప్పే కాలం త్వరలో తీర్పునిస్తారు.
ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి కాజా మియా గణేష్ ఉడుత బిక్షపతి , సాంబరాజు , అశోక్ , రాజు ,శివ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోస్టల్ ఇన్సూరెన్స్ పదిలక్షల బీమా అవగాహన సదస్సు

**గ్రామ ప్రజలతో కుకుడ బ్రాంచ్ పోస్టుమాస్టర్ మౌలాలి**




**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా : జూన్ 28, :**
సిర్పూర్ నియోజకవర్గంలోని బెజ్జూరు మండలం కుకడ గ్రామ పరిధిలోని అంబగట్ట గ్రామంలో శనివారం రోజున పోస్టుమాస్టర్ మౌలాలి ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ గురించి అవగాహన సధస్సుని నిర్వహించారు. పోస్ట్ ఆఫీస్ అందిస్తున్న 10 లక్షల బీమా పథకం, సుకన్య సమృద్ధి యోజన పథకం, రిక్రూమెంట్ డిపాజిట్, మరియు ఇతర పథకాల గురించి వివరించడం జరిగింది. గ్రామంలోని ప్రజలు ప్రతి ఒక్కరు కూడా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. ప్రమాద బీమాలు అధిక లాభంతో వస్తున్నాయని, పిల్లల చదువుల కొరకు మరియు పెళ్లిళ్ల కొరకు చేయించుకునే ఇన్సూరెన్స్ పథకాలు చాలా ఉన్నాయని తెలియజేశారు. పోస్టల్ ఇన్సూరెన్స్ పథకాల గురించి ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంబగట్ట సెక్రటరీ తపన్ మండల్, వెలుగు సీసీలు తిరుపతి, కలంగిరి, కరోబార్ వీరయ్య, గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ పొందిన కమలాకర్ ను సన్మానించిన ప్రముఖులు



**ఆదిలాబాద్ : జూన్ 28,**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఇటీవలే గౌరవ డాక్టరేట్ పొందిన ఆర్టీఐ ఆక్టివిస్ట్ కొండగుర్ల కమలాకర్ ను శనివారం రోజున ప్రముఖ న్యాయవాది, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు సుభాష్ రాథోడ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానిం చారు. ఈ సందర్భంగా న్యాయవాది సుభాష్ మాట్లాడుతూ సామాజిక రంగంలో గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. సమాజానికి సేవ చేయడం ద్వారా గుర్తింపు దానంతట అదే వస్తుంది అనడానికి కమలాకర్ నిదర్శనం అని అన్నారు. నిరంతరం గ్రామస్థాయిలో సమాచార హక్కు చట్టంపై, మానవ హక్కులపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, చట్టాలపై మరియు సైబర్ మోసాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఆదర్శమని అన్నారు. సమాజం కొరకు కష్టపడే వ్యక్తికి సరియైన గుర్తింపు డాక్టరేట్ తో రావడం సంతోషకరమని అన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. సమిష్టి కృషితో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సహ చట్టం బలోపేతానికి కృషి చేద్దామని న్యాయవాది సుభాష్ రాథోడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ జేఈ జహూర్ ఖాన్, ఇంపాక్ట్ మోటివేషన్ ట్రైనర్ రాజన్న, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షురాలు రమ, సేవా ఫౌండేషన్ సభ్యులు తబ్రేజ్ ఖాన్, సభ్యులు శోభ, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి డిగ్రీ కాలేజీలో జాబ్ మేళాకు విశేష స్పందన

**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, జూన్ 28,**
ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి కాలేజి లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ముఖ్యఅతిథిగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువతలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ఎంతో విజయవంతంగా సాగింది. “రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతిఒక్క యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది.ఈ జాబ్ మేళాలో 12 ప్రముఖ ప్రైవేటు కంపెనీలు పాల్గొన్నాయి. సాంకేతిక రంగం, ఫార్మా, మెషీనింగ్, కస్టమర్ సపోర్ట్, ఫైనాన్స్, మాన్యుఫ్యా క్చరింగ్ తదితర విభాగాల్లో మొత్తం 415 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఇంటర్వ్యూలు స్థలంలోనే నిర్వహించబడి, పలువురు అభ్యర్థులు తక్షణమే ఎంపిక య్యారు.
మహిళా అభ్యర్థుల సంఖ్య గణనీయంగా ఉండడం విశేషం.




# గంభీర్ పదవి ప్రమాదంలో ఉంది.. ఇంగ్లండ్ సిరీస్ గెలవలేకపోతే



గతేడాది ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు కోచ్‌గా పని చేసి టైటిల్ గెలవడంలో గౌతమ్ గంభీర్ కీలక పాత్ర పోషించాడు. దీంతో బీసీసీఐ అతడిని టీమిండియాకు హెడ్ కోచ్‌గా నియమించింది. అతడు అడిగిన అన్నింటినీ సమకూర్చింది. అతడు అడిగిన సహాయక సిబ్బందిని ఇవ్వడంతో పాటు ఎన్నో సౌకర్యాలు అందించింది. అయితే గంభీర్ పర్యవేక్షణలో టీమిండియా ఘోర వైఫల్యాలు ఎదుర్కొంది. భారత జట్టు ఆడిన చివరి 9 టెస్ట్ మ్యాచ్‌ల్లో ఏకంగా ఏడింట్లో ఓడిపోయింది .ప్రస్తుతం జరుగుతున్న ఇంగ్లండ్ సిరీస్ తొలి టెస్ట్ మ్యాచ్‌లో గెలిచే స్థితి నుంచి ఓటమి పాలైంది. టీమిండియా ఓటమి నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై ఒత్తిడి పర్యవేక్షణలో టీమిండియా ఘోర వైఫల్యాలు తీవ్రమవుతోంది. మాజీ ఆటగాళ్లు అతడిపై విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా మరో మాజీ ఆటగాడు ఆకాష్ చోప్రా కూడా గంభీర్ పరిస్థితిపై వ్యాఖ్యానించాడు. 'మేనేజ్‌మెంట్, కోచ్ కోరుకున్నట్టే సెలక్టర్లు వ్యవహరించారు. వారు అడిగిన ఆటగాళ్లనే జట్టులోకి ఎంపిక చేశారు. ఇక ఇప్పుడు సిరీస్‌లో ఫలితాలు అనుకూలంగా రాకుంటే మాత్రం ఇబ్బందులు తప్పకపోవచ్చు' అని ఆకాష్ చోప్రా వ్యాఖ్యానించాడు.'గంభీర్ మీద చాలా ఒత్తిడి ఉంది. అతడి ఆధ్వర్యంలో టీమిండియా చాలా టెస్ట్ మ్యాచ్‌లు ఓడిపోయింది. ప్రస్తుత ఇంగ్లండ్ సిరీస్‌లో టీమిండియా రాణించలేకపోతే గంభీర్ ప్రధాన కోచ్ పదవిని సైతం కోల్పోయే ప్రమాదం ఉంది. మిగిలిన నాలుగు టెస్ట్ మ్యాచ్‌ల్లో జట్టు కూర్పు, వ్యూహాల గురించి గంభీర్ సమాలోచనలు చేసుకోవాలి' అని ఆకాష్ చోప్రా సూచించాడు.

# పంత్‌ను ఊరిస్తున్న రికార్డులు.. దిగ్గజాల సరసన చేరుతాడా






ఇంగ్లండ్ గడ్డపై సెంచరీల మోతతో రిషభ్ పంత్ పలు రికార్డులను బద్ధలు కొట్టాడు. లీడ్స్‌లోని హెడింగ్లే టెస్టు రెండు ఇన్నింగ్స్‌లో శతకాలు బాదిన రెండో వికెట్ కీపర్‌గా రికార్డు సృష్టించిన పంత్ మరిన్ని మైలురాళ్లకు చేరువలో ఉన్నాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో గనుక ఈ డాషింగ్ బ్యాటర్ మూడంకెల స్కోర్ కొడితే దిగ్గజాల సరసన నిలుస్తాడు. వెటరన్ ప్లేయర్ రాహుల్ ద్రవిడ్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారత క్రికెటర్‌గా పంత్ పేరు రికార్డు పుస్తకాల్లో చేరుతుంది. మొత్తంగా ఏడో ఆటగాడిగా గుర్తింపు సాధిస్తాడీ చిచ్చరపిడుగు .టెస్టు క్రికెట్‌లో సూపర్ స్టార్‌గా ఎదుగుతున్న రిషభ్ పంత్‌కు విదేశాల్లో ఘనమైన రికార్డు ఉంది. 2022 పర్యటనలో ఇంగ్లండ్‌పై వంద కొట్టిన పంత్ ఈసారి కూడా తాను ఎంత ప్రమాదకరమో ఆతిథ్య జట్టుకు తెలియజేశాడు. లీడ్స్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలతో కదం తొక్కాడీ వికెట్ కీపర్. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులోనూ అతడు వంద కొడితే.. రిషభ్ పంత్‌కు విదేశాల్లో ఘనమైన రికార్డు వరుసగా మూడు మ్యాచుల్లో సెంచరీ సాధించిన ఏడో క్రికెటర్‌గా చరిత్రకెక్కుతాడు.ద్రవిడ్ 2002లో. .ఇంగ్లండ్‌పై వరుసగా మూడు మ్యాచుల్లో సెంచరీలు కొట్టిన పర్యాటక జట్టు ఆటగాళ్ల జాబితాలో ప్రస్తుతం ఆరుగురు ఉన్నారు. బ్రాడ్‌మన్ ద్రవిడ్, బ్రియాన్ లారా, చార్లెస్ జార్జ్ మెకర్టే, వారెన్ బార్డ్‌స్లే, డారిల్ మిచెల్ ఇదివరకూ ఈ రికార్డు నెలకొల్పారు. ద్రవిడ్ 2002లో ఇంగ్లండ్‌పై మూడు మ్యాచుల్లో శతకాలతో రెచ్చిపోయాడు. యాషెస్ సిరీస్‌లో భాగంగా 2022లో మార్ష్ ఈ ఫీట్ సాధించాడు.లీడ్స్‌లో ఇంగ్లండ్ బౌలర్లను ఉతికేసిన పంత్ తొలి ఇన్నింగ్స్‌లో 134, రెండో ఇన్నింగ్స్‌లో 118 పరుగులతో జట్టును ఆదుకున్నాడు. అయితే.. టెయిలెండర్ల వైఫల్యంతో స్టోక్స్ సేనకు భారీ లక్ష్యాన్ని నిర్దేశించలేకపోయింది భారత్. ఆఖరి రోజు పేసర్లు విఫలం కాగా.. బెన్ డకెట్ సూపర్ సెంచరీకి జో రూట్ హాఫ్ సెంచరీ తోడవ్వగా 5 వికెట్ల తేడాతో గెలుపొందిన ఇంగ్లండ్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది

# గుజరాత్‌లోనూ టీ20 లీగ్.. త్వరలోనే వేలం, టీమ్ వివరాల వెల్లడి



ప్రపంచవ్యాప్తంగా ఏడాది పొడవునా టీ20 లీగ్స్ జరుగుతూనే ఉన్నాయి. ఐపీఎల్‌సూపర్ హిట్ కావడంతో పొట్టి క్రికెట్‌కు రోజురోజుకు ఆదరణ పెరుగుతుండడంతో పలు రాష్ట్రాల బోర్డులు కూడా టీ20 లీగ్స్ జరుపుతున్నాయి. ఇప్పటికే ఢిల్లీ, ముంబై, కర్నాటక, తమిళనాడు, బెంగాల్, ఆంధ్రప్రదేశ్ క్రికెట్ సంఘాలు ఈ లీగ్స్ నిర్వహిస్తున్నాయి. త్వరలోనే ఈ జాబితాలో గుజరాత్ క్రికెట్ సంఘంకూడా చేరనుంది.తమ రాష్ట్రంలోని యువతను వరల్డ్ క్లాస్ ప్లేయర్లుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉన్న జీసీఏ టీ20 లీగ్ ప్రారంభానికి సన్నాహకాలు చేస్తోంది. 'గుజరాత్‌లో టీ20 ఫ్రాంచైజీ లీగ్ ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. 2025-26 ఎడిషన్‌గా లీగ్‌ను ప్రారంభించాలనే ఆలోచనతో ఉన్నాం. అయితే.. ఎన్ని జట్లతో టోర్నీ నిర్వహించాలి? ఏయే వేదికలు అనువైనవి? వంటి విషయాలపై చర్చిస్తున్నాం. త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం' అని జీసీఏ సెక్రటరీ అనిల్ పటేల్ శుక్రవారం క్రిక్‌బజ్‌కు సమాచారమిచ్చాడు.ఐపీఎల్ ఆరంభంతో పొట్టి క్రికెట్ రాతే మారిపోయింది. 2008లో మొదలైన ఈటోర్నీ ఇప్పుడు ప్రపంచంలోనే నంబర్ 1 ఫ్రాంచైజీ లీగ్‌లో ఒకటి. దాంతో.. పలు రాష్ట్రాలు సొంతంగా ఫ్రాంచైజీ లీగ్స్ నిర్వహిస్తున్నాయి. తద్వారా యువ క్రికెటర్లకు ఐపీఎల్, టీమిండియాకు ఆడేందుకు మార్గం సుగమం చేస్తున్నాయి. ఈ మధ్యే విదర్భ కూడా పొట్టి లీగ్‌కు పచ్చజెండా ఊపేసింది. ఈ క్రమంలోనే క్రిక్‌బజ్‌కు గుజరాత్ క్రికెట్ సంఘం సైతం టీ20లీగ్‌తో స్థానికులను అలరించాలని భావిస్తోంది.

## సచిన్ బ్యాటింగ్ వీడియోలతో స్ఫూర్తి పొందాను..

# పునరాగమనంపై షఫాలీ





భారత మహిళల జట్టు ఓపెనర్ షఫాలీ వర్మ ఇంగ్లండ్ పర్యటతో పునరాగమనం చేస్తోంది. ఏడాది క్రితం ఫామ్ లేమితో జట్టులో చోటు కోల్పోయిన షఫాలీ.. దేశవాళీలో, మహిళల ప్రీమియర్ లీగ్ లో సత్తా చాటి మళ్లీ సెలెక్టర్ల దృష్టిలో పడింది. శనివారంతో ప్రారంభం కానున్న ఐదు టీ20ల సిరీస్ షఫాలీకి నిజంగా పరీక్షే. దాంతో.. ప్రశాంతంగా ఉంటూ తనదైన శైలిలో చెలరేగాలనే పట్టుదలతో ఉందీ ఓపెనర్. టీమ్‌కు దూరమైనప్పుడు ఎంతో బాధపడ్డానని, దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ బ్యాటింగ్ వీడియోలు చూసి స్ఫూర్తి పొందనని చెబుతోంది డాషింగ్ ఓపెనర్. ఏ'మొదట్లో నేను ప్రతి బంతికి ఫోర్, సిక్స్ కొట్టాలని అనుకునేదాన్ని. కానీ, అది చాలా తప్పని తెలుసుకున్నా. మంచి బంతులను వదిలేయాలని గ్రహించాను. టెస్టుల్లో సచిన్ టెండూల్కర్ బ్యాటింగ్ వీడియోలు చూసి చాలా స్ఫూర్తి పొందాను. మాస్టర్ బ్లాస్టర్ బ్యాటింగ్ చూస్తుంటే నాకు చిన్నప్పటి రోజులు గుర్తుకు వచ్చాయి. క్రికెట్ మ్యాచ్ ఉంటే నేను సచిన్ ఔటయ్యేంతవరకూ టీవీ ముందు నుంచి కదలకపోయేదాన్ని. సచిన్ ఆడిన ఒక్క మ్యాచ్ కూడా మిస్ కాకుండా చూశాను. ఈ క్రమంలోనే మంచి బంతుల్ని గౌరవించాలనే విషయం నాకు బోధపడింది' అని బీసీసీఐ వీడియోలో షఫాలీ వెల్లడించింది విధ్వసంక ఇన్నింగ్స్‌లతో అలరించే షఫాలీ వర్మ వన్డే, టీ20ల్లో టీమిండియా ఓపెనర్‌గా స్థిరపడిపోయింది.ప్రశాంతంగా ఉంటూ తనదైన శైలిలో చెలరేగాలనే పట్టుదలతో ఉందీ ఓపెనర్. టీమ్‌కు దూరమైనప్పుడు ఎంతో బాధపడ్డానని, దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ బ్యాటింగ్ వీడియోలు చూసి స్ఫూర్తి పొందనని చెబుతోంది డాషింగ్ ఓపెనర్. స్మృతి మందానతో కలిసి ఇన్నింగ్స్ ఆరంభిస్తూ.. తన మార్క్ షాట్లతో విరుచుకుపడుతూ జట్టుకు శుభారంభాలు ఇచ్చింది. అయితే.. నిరుడు పేలవ ఫామ్‌తో నిరాశపరిచింది. దాంతో, నవంబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌కు ముందే తనపై వేటు పడింది. టీమ్ నుంచి దూరమయ్యాక షఫాలీ తన పొరపాట్లను సరిదిద్దుకోవడం దృష్టి సారించింది.

# ప్రాక్టీస్.. ప్రాక్టీస్.. నెట్స్‌లో చెమటోడ్చిన టీమ్‌ఇండియా



బర్మింగ్‌హామ్: ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్ కోసం టీమ్‌ఇండియా జోరుగా ప్రాక్టీస్ చేస్తున్నది. వచ్చే నెల 2 నుంచి మొదలయ్యే రెండో టెస్టులో ఎలాగైనా ఇంగ్లండ్‌కు దీటైన పోటీనివ్వాలన్న పట్టుదలతో భారత్ అందుకు తగ్గట్లు సిద్ధమవుతున్నది. తొలి టెస్టును చేజేతులా వదిలిపెట్టుకుని సిరీస్‌లో 0-1తో వెనుకంజలో ఉన్న టీమ్‌ఇండియా సిరీస్‌లో ముందంజ వేయాలని చూస్తున్నది. రెండో టెస్టుకు వేదికైన బర్మింగ్‌హామ్‌లో శుక్రవారం క్రికెటర్లు నెట్ ప్రాక్టీస్‌లో బిజీగా గడిపారు. తొలి మ్యాచ్ ఓడిపోయిన ప్రభావం ఏమాత్రం కనిపించకుండా ఒకరికొకరు మద్దతు తెలుపుకుంటూ లోపాలపై దృష్టి సారించారు. నాయక ద్వయం శుభ్‌మన్‌గిల్, రిషబ్ పంత్‌కు త్రోడౌన్ స్పెషలిస్టులు బంతులు విసిరారు.తొలి టెస్టులో రెండు సెంచరీలతో మంచి ఫామ్ మీదున్న పంత్ అదే జోరు కొనసాగించాలని చూస్తున్నాడు. వైవిధ్యమైన షాట్లతో ప్రత్యర్థి బౌలర్లకు కొరకరాని కొయ్యగా మారిన పంత్ తనదైన రోజున ఎంతటి బౌలర్‌నైనా తుత్తునియలు చేయడంలో ముందుంటాడు. మరోవైపు తొలి టెస్టులో ఘోరంగా విఫలమైన నేపథ్యంలో లోయార్డర్‌లో వచ్చే సిరాజ్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు.స్టార్ బౌలర్ బుమ్రా ..సహచరులతో కనిపించినా బౌలింగ్ ప్రాక్టీస్ చేయలేదు. రెండో టెస్టులో అతను ఆడుతాడా లేదా అన్నదానిపై ఒకింత సందిగ్ధత కొనసాగుతున్నది. ఒకవేళ రెండో టెస్టుకు బుమ్రాకు విశ్రాంతినిస్తే అతని స్థానంలో అర్ష్‌దీప్‌సింగ్ అరంగేట్రం చేసే అవకాశముంది. ఈ క్రమంలో అర్ష్‌దీప్‌సింగ్, ఆకాశ్‌దీప్‌నకు కోచ్ గంభీర్ సూచనలు ఇస్తూ కనిపించాడు.


# మెరిసిన తెలంగాణ సెయిలర్లు

## లంకావీ ఇంటర్నేషనల్ రెగెట్టా టోర్నీ



హైదరాబాద్, ఆట ప్రతినిధి: మలేషియా వేదికగా జరిగిన ప్రతిష్ఠాత్మక లంకావీ యూత్ ఇంటర్నేషనల్ రెగెట్టా చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ సెయిలర్లు సత్తాచాటారు. అంతర్జాతీయ స్థాయి సెయిలర్లతో దీటుగా పోట పడుతూ,ప్రతికూల వాతావరణ పరిస్థితులను అధిగమిస్తూ మన సెయిలర్లు స్వర్ణం సహా రెండు రజత పతకాలతో మెరిశారు. 420 మిక్స్‌డ్ డబుల్స్ అండర్-19 విభాగంలో తెలంగాణకు చెందిన తనూజ కామేశ్వర్, శ్రవణ్ కత్రావత్ జోడీ పసిడి పతకాన్ని అందుకుంది. ఈ ద్వయం ఆరు రేసుల్లో మూడు సార్లు అగ్రస్థానంలో నిలిచి పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది.ఇదే విభాగంలో రాష్ట్ర యువ ద్వయం దీక్షిత కొమరవెల్లి, గణేశ్ పీర్లట్ల రజతం సొంతం చేసుకుంది. దీంతో ఒకే విభాగంలో రాష్ట్రానికి స్వర్ణం, రజతం దక్కింది. మరోవైపు అండర్-15 ఆప్టిమిస్టిక్ విభాగంలో లాహిరి కొమరవెల్లి అద్భుత ప్రదర్శనతో రజతం సొంతం చేసుకుంది. సిగ్నల్‌ను సరిగ్గా అర్థం చేసుకోవడంలో విఫలమైన లాహిరి తృటిలో స్వర్ణం చేజార్చుకుంది. మొత్త 81 మంది అంతర్జాతీయ సెయిలర్లు పోటీపడ్డ టోర్నీలో భారత సెయిలర్లు నంబర్‌వన్ ర్యాంక్‌లో నిలిచారు. ఈ టోర్నీలో భారత్ 9 పతకాలు ఖాతాలో వేసుకుంది. జూనియర్ అంతర్జాతీయ టోర్నీలో ఇన్ని పతకాలు గెలువడం ఇదే తొలిసారి కావడం విశేషం. హాంకాంగ్, చైనా, థాయ్‌లాండ్ లాంటి బలమైన దేశాలను వెనుకకు నెడుతూ మన సెయిలర్లు ఈ ఘనత సాధించారు. హుసేన్‌సాగర్‌లో చేసిన కఠోర సాధనే ఈ విజయానికి కారణమని స్వర్ణ విజేత తనూజ పేర్కొంది

# దిగొస్తున్న బంగారం ధర.. మరో రూ.930 తగ్గిన రేటు



న్యూఢిల్లీ,: గతకొద్ది రోజులుగా బంగారం, వెండి ధరలు క్రమేణా దిగొస్తున్నాయి. దేశ, విదేశీ మార్కెట్లలో మదుపరులు ఎదుర్కొన్న ప్రతికూల పరిస్థితులు ఒక్కొక్కటిగా సర్దుకుంటుండటం.. ఈ విలువైన మెటల్స్ మార్కెట్లను తిరోగమనం దిశగా నడిపిస్తున్నది. ఈ క్రమంలోనే శుక్రవారం తులం పసిడి ధర మరో రూ.930 క్షీణించింది. దీంతో న్యూఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల విలువ రూ.97,670కి పరిమితమైంది. ఈ మేరకు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. వరుసగా గత 6 రోజుల్లో ధర రూ.3,040 కోల్పోవడం గమనార్హం. కాగా, ఇరాన్-ఇజ్రాయెల్ దాడులు, ప్రతిదాడులతో దద్దరిల్లిన మిడిల్ ఈస్ట్ దేశాల్లో ఇప్పుడు కొంత ప్రశాంత వాతావరణం నెలకొనడం.. గోల్డ్, సిల్వర్ మార్కెట్ల పరుగులకు బ్రేక్ పడ్డట్టైందని మార్కెట్ వర్గాలు తాజా సరళిని విశ్లేషిస్తున్నాయి. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒప్పందం వార్తలూ మార్కెట్ సమీకరణాల్ని మార్చేశాయి. హైదరాబాద్‌లో..హైదరాబాద్‌లోనూ బంగారం ధరలు పడిపోతున్నాయి. తులం 24 క్యారెట్ రేటు రూ.930 తగ్గి శుక్రవారం రూ.98, 020గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాముల ధర రూ.850 పడిపోయి రూ.89,850 వద్ద స్థిరపడింది. గత 6 రోజుల్లో 24 క్యారెట్ ధర రూ.2,730, 22 క్యారెట్ రేటు రూ.2,500 తగ్గిందని మార్కెట్ లెక్కలు తేటతెల్లం చేస్తున్నాయి. అయితే భౌగోళిక, రాజకీయ అనిశ్చిత పరిస్థితుల నడుమ ఇన్నాళ్లూ మదుపరులు తమ పెట్టుబడు లను సురక్షిత పెట్టుబడి సాధనాలైన గోల్డ్, సిల్వర్ వైపునకు తీసుకెళ్లారని.. కానీ ఇప్పుడు ఉద్రిక్తకర పరిస్థితులు చక్కబడుతుండటంతో తిరిగి ఇన్వెస్ట్‌మెంట్లను స్టాక్ మార్కెట్ల దిశగా పంపిస్తున్నారని ట్రేడ్ ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. అందువల్లే ధరల్లో ఈ మార్పు అని పేర్కొంటున్నారు. కొనుగోలుదారులు సైతం ధరలు ఇంకా పడిపోతాయేమోనని ఎదురుచూస్తున్నారని, దాంతో అమ్మకాలు అంతంతమాత్రంగానే ఉన్నాయని జ్యుయెల్లర్స్ అంటున్నారు. ఇక ఆషాఢ మాసం సెంటిమెంట్ కూడా మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నట్టు పేర్కొంటున్నారు.వెండి ధరలూ.. బంగారంతోపాటు వెండి ధరలూ భారీగానే క్షీణిస్తున్నాయి. కిలో ధర శుక్రవారం ఢిల్లీలో రూ.100 తగ్గి రూ.1,03,000 వద్ద నిలిచింది. వరుసగా 5 రోజుల్లో రూ. 5,200 దిగజారింది. సాధారణ కస్టమర్లతోపాటు పారిశ్రామిక, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపో యిందని వర్తకులు చెప్తున్నారు. ఇక గ్లోబల్ మార్కెట్ విషయాని కొస్తే.. ఈ ఒక్కరోజే ఔన్స్ గోల్డ్ 43.45 డాలర్లు లేదా 1.31 శాతం క్షీణించి 3,284.40 డాలర్లకు దిగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వడ్డీరేట్లను తగ్గించాలని చెప్తున్నా.. ప్రస్తుత పరిస్థితులు అందుకు అనుకూలంగా లేవని, ఇంకొన్ని రోజులు వేచిచూసే ధోరణినే అవలంభిస్తామని ఫెడ్ రిజర్వ్ చైర్మన్ జెరోమీ పావెల్ స్పష్టం చేస్తున్నారు. దీంతో ఇప్పట్లో వడ్డీరేట్ల కోతలకు ఛాన్స్ లేదన్న వార్తలు వస్తున్నాయి. ఇవి కూడా మార్కెట్‌లో గోల్డ్ రేట్లకు కళ్లెం వేస్తున్నాయని అంటున్నారు.

# పోస్టాఫీసుల్లో డిజిటల్ చెల్లింపులు





న్యూఢిల్లీ, : దేశవ్యాప్తంగా ఉన్న పోస్టాఫీ‌స్‌ల్లోనూ డిజిటల్ చెల్లింపులు జరిపేందుకు వీలుపడన ున్నది. ఆగస్టు నుంచి ఈ నూతన సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృతనిశ్చయంతో ఉన్న పోస్టాఫీస్.. ఇందుకోసం ప్రత్యేక ఐటీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. పోస్టాఫీసు ఖాతాలు యుపీఐ వ్యవస్థతో అనుసంధానం చేయకపోవడంతో అవి డిజిటల్ చెల్లింపులను అంగీకరించలేకపోతున్నాయి. నూతన అప్లికేషన్‌తో కొత్త ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకొస్తుండటం ఇక నుంచి క్యూఆర్ కోడ్‌తో చెల్లింపులు జరపడానికి వీలు పడనున్నదని పోస్టాఫీస్ వర్గాలు వెల్లడించాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బీరు తాగుతూ కెమెరాకి చిక్కిన నాని హీరోయిన్.. ఆశ్చర్యపోతున్న ఫ్యాన్స్

శ్రద్ధా శ్రీనాథ్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అభినయంతో ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇటీవలే 'కలియుగం 2064' అనే సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌తో ప్రేక్షకులని అలరించిన ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం వెకేషన్‌లో ఉన్నట్టుగా తెలుస్తుంది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే శ్రద్ధా శ్రీనాథ్ తరచుగా తన వ్యక్తిగత విషయాలతో పాటు,సినిమా విశేషాలను సైతం అభిమానులతో పంచుకుంటూ అలరిస్తూ ఉంటుంది.ఈ మధ్య మాల్దీవ్స్ వెకేషన్‌ను ఎంజాయ్ చేసిన ఈ భామ బికినీలో దిగిన ఫొటోలను షేర్ చేసి కుర్రకారుకి కంటిపై కునుకు లేకుండా చేసింది. అంతేకాదు బికినీ షోతో అభిమానులకు గట్టిగానే గ్లామర్ ట్రీట్ అందించింది.. ఈ అమ్మడు షేర్ చేసిన ఓ ఫొటోలో బీర్ తాగుతున్నట్టు కనిపించింది. ఎంతో పద్ధతిగా కనిపించే శ్రద్ధా శ్రీనాథ్ ఇలా పబ్లిక్‌గా బీర్ తాగుతుందేంటని అందరు ఆశ్చర్యపోతున్నారు. ఏది ఏమైన ఈ భామ బీరు తాగుతున్న ఫొటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నారు. కొందరు శ్రద్ధా ఫొటోలపై దారుణమైన కామెంట్స్ చేస్తున్నారు.శ్రద్ధా శ్రీనాథ్ నాని నటించిన 'జెర్సీ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన విషయం తెలిసిందే. మలయాళంలో 2015లో



వచ్చిన 'కోహినూర్' చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ%ొ% ముంగారు మేల్ 2 , ఉర్వి , కాట్రు వెళియిద్రై, ఇవన్ తంతిరాన్ , విక్రమ్ వేద , రిచి , కృష్ణ అండ్ హిజ్ లీలా , డియర్ విక్రమ్ , విట్నెస్ , ఇరుగపాట్రు , మెకానిక్ రాకీ, డాకు మహారాజ్ వంటి పలు చిత్రాల్లో నటించి అలరించింది. ఇక 2016లో విడుదలైన కన్నడ చిత్రం యూ టర్న్ కు గాను ఫిలింఫేర్ అవార్డు కూడా దక్కించుకున్నారు. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో నటించే నటి శ్రద్ధా శ్రీనాథ్ ఇటీవల గ్లామర్ డోస్ బాగానే పెంచింది. కేక పెట్టించే అందాలతో కుర్రకారు మనసులు కొల్లగొట్టేస్తుంది. చిన్న హీరోలతో నటించిన ఈ ముద్దుగుమ్మ ఈసారి జాక్ పాట్ కోసం తహతహలాడుతోంది.

## కన్నప్ప చిత్రం కోసం అంత మంది రెమ్యునరేషన్ లేకుండా నటించారా

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాగా, ఈ సినిమా పాజిటివ్ టాక్ అందుకుంది. మహాభారత సీరియల్ ఫేమ్ డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను దాదాపు రూ.300 కోట్ల బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఇందులో సీనియర్ నటుడు మోహన్ బాబుతో పాటు ప్రభాస్, మోహన్ బాబు, మోహన్ లాల్, కాజల్, అక్షయ్ కుమార్, ఐశ్వర్య రాజేశ్, శరత్ కుమార్, బ్రహ్మానందం, మధుబాల, యోగిబాబు కీలక పాత్రలు పోషించారు. అలానే విష్ణు కూతుర్లు, కొడుకు అవ్రమ్ సైతం ఈ చిత్రంలో కనిపించి అలరించారు. సినిమా రిలీజ్ తర్వాత చాలా మంది సినీ ప్రియులు ప్రభాస్ ఎంట్రీ.. మోహన్ బాబు యాక్టింగ్.. మోహన్ లాల్, అక్షయ్ కుమార్ పర్ఫార్మెన్స్ గురించే ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు. క్లైమాక్స్ చివర్లో 20 నిమిషాలు విష్ణు నటన గూస్ బంప్స్ తెప్పించిందని కూడా చెబుతున్నారు.ఈ సినిమాలో విష్ణుపై ఉన్న సానుభూతి, కథపై ఉన్న నమ్మకం కారణంగా చాలా మంది రెమ్యూనరేషన్ తీసుకోకుండా నటించినట్టు వార్తలు వస్తున్నాయి. ఇది నిజమే అయితే, ఇండియన్ సినిమాలలో ఇదొక చాలా మంది రెమ్యూనరేషన్ తీసుకోకుండా అరుదైన సంఘటనగా చెప్పుకోవచ్చు. వందల కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ప్రాజెక్టులో స్టార్ నటులు వాలంటరీగా పనిచేయడమంటే, ఇది కథపై వారికి ఉన్న నమ్మకానికి, మంచు విష్ణుపై ఉన్న గౌరవానికి నిదర్శనంగా భావించవచ్చు.



ఈ చిత్రం, శైవ భక్తి పురాణాల్లో ప్రసిద్ధుడైన కన్నప్ప జీవిత ఆధారంగా రూపొందుతోంది. ప్రముఖ వీఎఫ్ఎక్స్ కంపెనీలు ఈ సినిమా కోసం పనిచేయడంతో , విజువల్‌గా ఇది గ్రాండ్‌గా కనిపిస్తుంది.'కన్నప్ప'లో భాగమైన స్టార్ నటులు చాలా మంది రెమ్యూనరేషన్ తీసుకోలేదన్న వార్తలు ఫిల్మ్ వర్గాల్లో హల్‌చల్. స్నేహ భావం, కథపై నమ్మకం, విష్ణుపై గౌరవం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం. ఎవరూ డబ్బుల కోసం కాదు%ొ% మనసుపెట్టి పని చేస్తున్నారు" అంటూ విష్ణు సినిమా రిలీజ్‌కి ముండద వెల్లడించారు. డార్లింగ్ ప్రభాస్ ఈ సినిమా కోసం ఒక్క రూపాయి రెమ్యునరేషన్ కూడా తీసుకోలేదట. మోహన్ లాల్ ఈ చిత్రానికి ఒక్క రోజు మాత్రమే కాల్షీట్స్ ఇచ్చారు. అందుకు ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదట. శివుడి పాత్రలో కనిపించిన అక్షయ్ కుమార్.. రూ.6 కోట్లు పారితోషికం తీసుకున్నట్టు తెలుస్తుండగా, కాజల్, శరత్ కుమార్, బ్రహ్మానందం వంటి స్టార్స్ అతిథి పాత్రలలో కనిపించినందుకు ఒక్కొక్కరు కోటి రెమ్యునరేషన్ తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కొందరు అసలు రెమ్యునరేషన్ తీసుకోపోగా, మరి కొందరు మాత్రం తక్కువ రెమ్యునరేషన్ తీసుకున్నారని అంటున్నారు.

# వర్జిన్ భార్య వివాదం.. ఎట్టకేలకు స్పందించిన ప్రియాంక

ఒకప్పుడు సోషల్ మీడియాలో ఈ వార్త నిజమో.. ఏ వార్త నిజం కాదో అనేది తెలిసేది కాదు. ఇప్పుడు %ూ×% వచ్చాక అసలు మనుషులు నిజమో కాదో తెలియకుండా పోయింది. ఇప్పుడున్న కాలంలో సెలబ్రిటీలు ఎంతో ఆచితూచి మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే ఏ చిన్న వాక్యం తప్పుగా మాట్లాడినా కూడా సోషల్ మీడియాలో వచ్చే ట్రోలింగ్ ను తట్టుకోవడం చాలా కష్టం. ఇక కొంతమంది అయితే సెలబ్రిటీలు ఏది చెప్పకపోయినా చెప్పినట్లు %ూ×% ద్వారా వారి ముఖాలను వాడేస్తున్నారు. తాజాగా గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంది.ప్రియాంక చోప్రా.. అమెరికా కోడలిగా మారాకా హాలీవుడ్ సినిమాలకే పరిమితమయ్యింది. ఆంగ్ల ఇంటర్వ్యూలలోనే మాట్లాడడం మొదలుపెట్టింది. అలా ఒక ఇంటర్వ్యూలో ప్రియాంక.. వర్జిన్ వైఫ్ గురించి మాట్లాడింది. 'కన్యగా ఉన్న భార్య కోసం వెతక్కండి. మంచి మర్యాద తెల్సిన భార్య కోసం వెతకండి. కన్యత్వం అనేది ఒక్క రాత్రిలో పోతుంది. మర్యాద జీవితాంతం ఉంటుంది' అని మాట్లాడింది. అయితే ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడమే కాకుండా ప్రియాంక పై ట్రోలింగ్ కూడా నడించింది. ఇంత పచ్చిగా మాట్లాడడానికి సిగ్గులేదా అని నెటిజన్స్ కామెంట్స్ పెట్టారు.అయితే ఈ వ్యాఖ్యలు ప్రియాంక అనలేదు. ఈ విషయాన్నీ



ఆమె స్వయంగా వెల్లడించింది. వర్జిన్ వైఫ్ వివాదంపై ప్రియాంక స్పందించింది. అసలు తానెప్పుడూ కూడా ఇలాంటి స్టేట్మెంట్ ఇవ్వలేదని తెలిపింది. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను నమ్మొద్దని చెప్పుకొచ్చింది. ' ఇది నేను కాదు, నా వాయిస్ కాదు. ఆన్‌లైన్ లో వస్తున్న ఈ వార్త నిజం కాదు. ఇలాంటి ఫేక్ కంటెంట్ ను సృష్టించి వైరల్ అవ్వడమే సులభమైన మార్గమని కొందరు భావిస్తున్నారు. ఈ వివాదం గురించి సోషల్ మీడియాలో వస్తున్న ఏ వార్త కూడా నిజం కాదు. అలాంటివేమీ నమ్మకండి. అలాంటి కంటెంట్ వస్తే ఒకసారి క్రాస్ చెక్ చేయడానికి ఒక నిమిషం కేటాయించండి. మీకు వచ్చే ప్రతి వార్తను నమ్మవద్దు. ఆన్‌లైన్‌లో సురక్షితంగా ఉండండి' అంటూ చెప్పుకొచ్చింది. దీంతో ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడినట్లే అని చెప్పొచ్చు. ఇకపోతే ప్రస్తుతం ప్రియాంక.. మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న %ూవీదీ%29 లో హీరోయిన్ గా నటిస్తోంది.

## శోభితతో వైవాహిక జీవితంపై తొలిసారి స్పందించిన నాగ చైతన్య

సమంతని ప్రేమించి పెళ్లి చేసుకున్న నాగ చైతన్య కొద్ది రోజులకి ఆమెకి విడాకులు ఇచ్చి తెలుగు అమ్మాయి శోభిత ధూళిపాళ్లని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గత ఏడాది పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్న ఈ జంట ఎంతో అన్యోన్యంగా జీవిస్తున్నారు. వృత్తిపరంగా ఎంత బిజీగా ఉన్నా, తమ వైవాహిక బంధాన్ని బలంగా ఉంచుకోవడానికి కొన్ని ప్రత్యేకమైన నియమాలను పాటిసు_న్నామని పేర్కొన్నారు నాగ చైతన్య. ఓ ప్రముఖ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, తన పర్సనల్ లైఫ్, వృత్తిపరమైన ఆసక్తుల గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు నాగ చైతన్య.వివాహం తర్వాత జీవితం ఎంతో ఆనందంగా సాగుతోంది. వృత్తిపరంగా మేమిద్దరం కూడా క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ, మా బంధాన్ని కాపాడుకోవడానికి కొన్ని నియమాలను పాటిస్తున్నాం అని చెప్పుకొచ్చారు చైతన్య. హైదరాబాదులో ఉన్నప్పుడు ఉదయం మరియు రాత్రి భోజనాన్ని కలిసి చేయాలని నిర్ణయించుకున్నామంటూ చైతన్య వివరించారు. పాటిస్తున్నాం అని చెప్పుకొచ్చారు చైతన్య. అలా చేయడం వలన మేమిద్దరం కలిసి ఎక్కువ సమయం గడిపేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. వారాంతాలలో మాత్రం తనకు ఇష్టమైనట్లుగా సమయం గడపడం, ఇంట్లో మూవీ నైట్ ప్లాన్ చేయడం, బయట షికార్లకు వెళ్లడం, లేదా ఇష్టమైన వంటకాలు ఆర్డర్ చేయడం , కలసి



వండడం వంటివి చేస్తానని చెప్పారు.తనకు రేసింగ్ అంటే ఇష్టమని, శోభితకు పుస్తకాలు చదవడం ఇష్టమని తెలిపారు. ఇటీవల నేను శోభితను రేస్‌ట్రాక్‌పై డ్రైవింగ్ నేర్పించాను. ఆమె ఎంతో ఆనందించిందని చెప్పాడు. అంతేకాకుండా తన నిజ జీవిత హీరోల గురించి కూడా చైతన్య వెల్లడించారు. పారిశ్రామికవేత్త రతన్ టాటా తనకు ఎంతో స్ఫూర్తి ఇచ్చిన వ్యక్తిగా, ఆయనను గౌరవిస్తాను అని తెలిపారు, ఎలాన్ మస్క్ జీవిత ప్రయాణం తనను ఆశ్చర్యపరిచేదని చెప్పారు. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ అంటే కూడా తనకు అభిమానం ఉంటుందని తెలియజేశాడు. అంతేకాకుండా తెలుగు సినిమా పరిశ్రమలో దర్శకుడు రాజమౌళిని ఎంతో అభిమానిస్తానని స్పష్టం చేశాడు చైతూ.

## దిల్ రాజు డ్రీమ్స్' వేడుకకు ముఖ్య అతిథిగా విజయ్‌దేవరకొండ


భారతీయ సినీ రంగంలో దిల్ రాజు పేరుకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన మొదటి సినిమా పేరును ఇంటిపేరుగా మార్చుకున్న ఈ నిర్మాత, టాలెంట్‌ను గుర్తించడంలో దిట్ట. ఎంతోమంది హీరోలు, నటీనటులు, దర్శకులు, టెక్నీషియన్లను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసిన దిల్ రాజు, ఇప్పుడు మరో ముందడుగు వేశారు. తెలుగు సినీ పరిశ్రమకు మరింత టాలెంట్‌ను అందించే ప్రయత్నంలో భాగంగా, ఆయన కొత్త ప్లాట్‌ఫామ్‌ను సిద్ధం చేశారు.కొత్త ప్రతిభను సినీ పరిశ్రమకు పరిచయం చేయాలనే లక్ష్యంతో దిల్ రాజు తాజాగా దిల్ రాజు డ్రీమ్స్ అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ను రూపొందించారు. తన కెరీర్ మొదలు నుంచి ఫ్రెష్ కంటెంట్, కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించిన దిల్ రాజు, ఇప్పుడు ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా యువ ప్రతిభావంతులకు అద్భుతమైన అవకాశాలు కల్పించనున్నారు. ఈరోజు సాయంత్రం నుంచి "దిల్ రాజు డ్రీమ్స్" ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులోకి రానుంది. అయితే ఈ వెబ్ సైట్ లాంఛ్ ఈవెంట్ నేడు హైదరాబాద్‌లో జరుగుతు ండగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా నటుడు



విజయ్ దేవరకొండ రాబోతున్నాడు. ఈ విషయాన్ని దిల్ రాజు బ్యానర్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.ఈ ప్లాట్‌ఫామ్‌లో భాగం కావాలనుకునేవారు లింక్‌పై క్లిక్ చేసి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపాడు. వివరాలు నమోదు చేసుకున్న తర్వాత, దిల్ రాజు డ్రీమ్స్ బృందం స్వయంగా వారిని సంప్రదిస్తుంది. సరైన ప్లాట్‌ఫామ్ దొరకక, సినీ పరిశ్రమలో పరిచయాలు లేక, ఎవరిని ఎలా సంప్రదించాలో తెలియక ఎంతోమంది టాలెంట్ ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారు. అలాంటివారందరికీఇది నిజంగా ఒక గోల్డెన్ ఛాన్స్.

# వానలో గొడుగులా.. ట్రెండింగ్‌లో జాన్వీకపూర్, సిద్దార్థ్ మల్హోత్రా ఫొటో


బాలీవుడ్‌లో సూపర్ క్రేజీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటారు సిద్దార్థ్ మల్హోత్రా, జాన్వీకపూర్. ఈ ఇద్దరు ప్రస్తుతం తుషార్ జలోట దర్శకత్వంలో తెరకెక్కుతున్న పరమ్ సుందరిలో నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ కొనసాగుతోంది. కాగా సెట్స్‌లో సిద్దార్థ్ మల్హోత్రా, జాన్వీకపూర్‌కు సంబంధించిన అరుదైన ఫొటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.ముంబైలోని మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ ఆఫీస్‌లోకి వెళ్తున్నపుడు జాన్వీకపూర్ తలపై సిద్దార్థ్ మల్హోత్రా రెండు చేతులు చాచాడు. సిద్దార్థ్ మల్హోత్రా వానలో గొడుగులా జాన్వీకపూర్‌ను తడవకుండా చూసుకున్నట్టుగా ఉన్న స్టిల్ ఇప్పుడు నెటిజన్ల మనసు దోచేస్తుంది. జాన్వీకపూర్ సంప్రదాయ చీరకట్టులో పరమ్ సుందరి షూటింగ్ లొకేషన్‌లో క్యూట్‌గా నవ్వుతున్న విజువల్స్ కుర్రకారు మనసు దోచేస్తున్నాయి.నార్తిండియన్ అబ్బాయి, సౌతిండియన్ అమ్మాయి చుట్టూ తిరిగే కల్చరల్ రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో పరమ్ సుందరి తెరకెక్కుతుంది. ఈ మూవీ జులై 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా



విడుదలైందిసిద్దార్థ్ మల్హోత్రా, కియారా అద్వానీ దంపతులు మరికొన్ని వారాల్లో తల్లిదండ్రులుగా ప్రమోషన్ అందుకునేందుకు రెడీ అవుతు న్నారు. కాగా దేవర సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన జాన్వీకపూర్ రాంచరణ్ నటిస్తోన్న పాన్ ఇండియా రూరల్ యాక్షన్ స్పోర్ట్స్ డ్రామా పెద్దిలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం 2026 మార్చి 27న విడుదల కానుంది.

## రూమర్స్ కు చెక్.. చెప్పిన టైమ్ కే వస్తున్న నాని

న్యాచురల్ స్టార్ నాని గత కొన్నేళ్లుగా మంచి మంచి కథలను ఎంచుకొని భారీ విజయాలను అందుకుంటున్నాడు. ఒకప్పుడు పక్కింటి కుర్రాడు అనిపించుకున్న నాని.. ఇప్పుడు ట్యాగ్ లైన్ ను చెరపడానికి చూస్తున్నాడు. ప్రస్తుతం మాస్ హీరో ట్యాగ్ లైన్ కోసం నాని తెగ తంటాలు పడుతున్నాడు. అందులో భాగంగానే సరిపోదా శనివారం, హిట్ 3 లాంటి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. హిట్ 3 (%ఎఔ% 3) లో నాని అలా బూతులు మాట్లాడడం, రక్తపాతం సృష్టించడం చూసి నాని ఫ్యామిలీ ఆడియెన్స్ షాక్ అయ్యారు. ఏంటి మన నానినే అని ఆశ్చర్యపోయారు.ఇక ఇప్పుడు హిట్ 3 కి మించిన కథతో రబోస్తున్నాడు నాని. అయన కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్స్ లో ఒకటి దసరా. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ



విజయాన్ని అందుకుంది. ఇక ఇప్పుడు ఈ కాంబోలో వస్తున్న మరో చిత్రం ది ప్యారడైజ్. ఇప్పటివరకు నాని చేసిన సినిమాలన్నీ ఒక ఎత్తు అయితే.. ది ప్యారడైజ్ మరో ఎత్తు అని చెప్పొచ్చు. మునుపెన్నడూ చూడని నానిని శ్రీకాంత్ ఓదెల ప్యారడైజ్ లో చూపించబోతున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన టైటిల్ టీజర్ ఏ రేంజ్ లో సెన్సేషన్ సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.ఇక ఆ టైటిల్ టీజర్ చూసిన ప్రేక్షకులు షాక్ అయ్యారు. ఇలాంటి సినిమా కోసమే కదా ఎదురుచూస్తుంది అనుకున్నారు. ఇక ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 26 న రిలీజ్ కు సిద్ధమవుతుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అయితే గత కొన్నిరోజులుగా ది ప్యారడైజ్ రిలీజ్ డేట్ మారిందని, షూటింగ్ కూడా వాయిదా పడిందని వార్తలు వచ్చాయి. హిట్ 3 వైలెన్స్ ఎక్కువ కావడంతో నానిపై నెగిటివిటి ఎక్కువ అయ్యింది. దానికి తోడు బడ్జెట్ కష్టాలు కూడా తోడయ్యాయని చెప్పుకొచ్చారు. అందుకే నాని కొద్దిగా గ్యాప్ తీసుకొని షూటింగ్ మొదలుపెడదామని శ్రీకాంత్ కు చెప్పడంతో ఆయన కూడా ఓకే అన్నట్లు కూడా

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861